27-3Pg1exHMNWJQE 1 VJA_27-3Pg1exHMNWJQE.qxd 27/Mar/26 12:03 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 55 పేజీలు: 12 వెల: 6.50

దేశంలో చమురు కొరత లేదు: కేంద్రం 9లో

ప్రయాణికుడి ఫిర్యాదుతో ఐఆర్‌సిటిసికి 10లక్షల జరిమానా

తెల్లవారకుండానే..

# తెల్లారిన బతుకులు



గురువారం తెల్లవారుజామున మార్కాపురం వద్ద న ప్రమాదానికి గురై దగ్ధమవుతున్న ప్రైవేట్ బస్సు, టిప్పర్

## మార్కాపురం వద్ద ఘోర ప్రమాదం
## టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

**మార్కాపురం, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** మార్కాపురం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గురువారం తెల్లవారుఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొని చెలరేగిన మంటల్లో 14మంది సజీవ దహనం కాగా, 27 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల నుండి వింజమూరుకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారంతెల్లవారుజామున 5.45గంటలకు మార్కాపురం సమీపంలోని పలకల క్వారీల >>2



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

## చిన్నారి సహా 14 మంది సజీవ దహనం

27 మందికి తీవ్ర గాయాలు

ఉపాధి కూలీలు శ్రీరామనవమి వేడుకలకు తెలంగాణ నుంచి స్వగ్రామాలకు వెళ్తుండగా దుర్ఘటన

ఘటన ప్రదేశానికి తక్షణమే వెళ్లి సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన మంత్రులు అనిత, రాంప్రసాద్ రెడ్డి

మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు పరిహారం ప్రకటించిన సిఎం చంద్రబాబు

# ఇక అమరావతికి చట్టబద్ధత!

రేపు ప్రత్యేక అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం

పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశం

96 సివిల్ జడ్జిల కోర్టులు ఏర్పాటు

గురురాఘవేంద్ర ప్రాజెక్టులో 7 లిఫ్ట్ పథకాలు

వివిధ సంస్థల భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం



గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు,డిసిఎం పవన్ కల్యాణ్,మంత్రులు అచ్చెన్న, నారాయణ, రవీంద్ర, లోకేష్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంపద సృష్టిస్తూ ఆదాయాన్ని వృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.?రాష్ట్ర ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోందని, కేంద్రం నుంచి వచ్చే సాయం అప్పులకు వడ్డీలు కట్టేందుకే సరిపోతోందని ఈ సందర్భంగా మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇంతటి క్లిష్టపరిస్థితుల్లోనూ మెరుగైన సంక్షేమం అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్ని ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధానిగా అమరావతి చట్టబద్దత సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారన్నారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు వాళ్ల వెళ్లే సమయంలో పూలు చల్లి వీడ్కోలు పలికారని గుర్తుచేశారు,సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. అమరావతికి చట్టబద్ధమైన హోదా కల్పించేందుకు ఉద్దేశించిన తీర్మానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని కోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్5ను సవరించి, కొత్త రాజధానిగా అమరావతిఖి పేరును అధికారికంగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28న జరగనున్న ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మంత్రివర్గం తీర్మానం చేసింది. ఏపీ పునర్విభజన చట్టం >>2



# ఇజ్రాయెల్ చేతిలో ఇరాన్ నేవీ చీఫ్ హతం

రష్యానుంచి వస్తున్న చమురు ట్యాంకర్‌పై క్షిపణి దాడి

అబుదాబిపై ఇరాన్ క్షిపణులతో దాడులు

ఇద్దరు భారతీయులు మృతి

ఖర్గ్ ద్వీపంలో మందుపాతరలు

అమర్చిన ఇరాన్

మళ్లీ ముదురుతున్న వార్

**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్, మార్చి 26:** మధ్యప్రాచ్యంలో నాలుగు వారాలుగా కొనసాగుతున్నయుద్ధం ఇప్పటికీ చల్లారేపరిస్థితులు కనిపించడంలేదు. గురువారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు కొనసాగాయి. ఇరాన్ మరోసారి గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులకుయత్నించింది. పనిలోపనిగా ఆదేశాల్లోని ఎయిర్‌పోర్టులు, కీలక స్థావరాలపైనా క్షిపణులు, డ్రోన్లతోమోతమోగించింది. ఇదిలా ఉంటే ట్రంప్ ఇప్పటికీ తన వైఖరిలో మార్పు కనిపించడంలేదని, అదే నియంతృత్వ ధోరణిలో కొనసాగుతున్నారని ఇరాన్ ఆరోపించింది. 15 డిమాండ్లతోకూడిన పత్రాన్ని పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరివేసినప్పటికీ వాటిలో ఏ ఒక్కటీ కూడా ఆమోదయోగ్యంగా లేదని, వాటిని అంగీకరించేపరిస్థితి లేదని ఇరాన్ తెగేసి చెప్పింది. మొత్తం అమెరికా స్థావరాలన్నిం టినీ ఎత్తివేయాలని, భవిష్యత్తులో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులుచేయకూడదని, ప్రస్తుత యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలన్న డిమాండ్‌లు ఆమోదిస్తేనే యుద్ధం ఆగుతుందని ఇరాన్ తెగేసి చెప్పింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ ఇరాన్‌లోని మరిన్ని నగరాలపై దాడులుచేసింది. ఇరాన్‌కు ఉన్న కీలకమైన ఇంధన వ్యవ స్థలే టార్గెట్‌గా దాడిచేసింది. అదే విధంగా >>2



## విశాఖ పోర్టుకు ఎల్పీజీ నౌకలు

రాకపోకలు కొనసాగుతున్నాయన్న అధికారులు

**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త :** విశాఖపట్నం పోర్టుకు ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్) రవాణా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయి. దేశీయ, అంతర్జాతీయ పోర్టుల నుంచి ఎల్పీజీ సరుకు తీసుకుని పలువురు నౌకలు విశాఖ చేరుకోనున్నట్లు పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 27న బీడబ్ల్యూ బిర్చ్ అనే ఎల్పీజీ నౌక 24 వేల మెట్రిక్ టన్నుల (టీఎంఎటి)గ్యాస్‌తో విశాఖపట్నంపోర్టుకు చేరుకోనుంది. ఈ నౌక >>2






## పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపు

మంత్రి పార్థసారథి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం నిర్వాసితుల భూముల విలువ పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార శాఖా మంత్రి కొలసు పార్థసారథి తెలిపారు.ఏపీ సమాచార,పౌర సంబంధాల ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు.అయితే తమ ప్రభుత్వ నిర్వాసితులకు ఎకరాకు ఇచ్చే పరిహారం రూ.12 లక్షలకు పెంచినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. పోలవరం నిర్వాసితుల పరిహారానికి రూ.565 కోట్లు అవసరమని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పీఎన్‌జీల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టామని మంత్రి పార్థసారథి తెలిపారు. పట్టణాల్లో 9 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పీఎన్‌జీ తీసుకుంటే ఉచిత గ్యాస్ రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. రాజధానిలో అగ్నిప్రమాదాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అమరావతిలో అగ్నిప్రమాదాలు ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. అమరావతిలో 2014లో అరటి తోటలు తగుల బెట్టారని, ఇటీవల భూగర్భ పైపులు అగ్నికి దగ్ధమయ్యాయని మంత్రి తెలిపారు. అమరావతి విధ్వంసం కోరే వారే పైపులు >>2

ఉగ్రలింకులు..

# మరొకరి అరెస్టు

ఏడుగురిని కోర్టులో హాజరు పరచనున్న పోలీసులు

**విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చాలనే దురుద్దేశంతో కార్యకలపాలు సాగించిన దేశద్రోహుల మూలాలను విజయవాడ పోలీసు ఛేధిస్తుంది. ఇప్పటికే ఈ కేసులో మొత్తం 13 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో ఢిల్లీకి చెందిన లక్కీ అహ్మద్, రాజస్థాన్ జోథ్‌పూర్‌కు చెందిన జిషాన్, ముంబయికి చెందిన షేక్ ఫయాజ్ రెహ్మాన్, పూణెకు చెందిన షారూక్ ఖాన్, పశ్చిమ బంగాల్ బంకురాకు చెందిన మిర్ అషిఫ్ అలీ, బిహార్ ఔరంగాబాద్‌కు చెందిన అజ్మనుల్లా ఖాన్, దర్బంగకు చెందిన షాద్మాన్ దిల్‌కష్‌ను ఆయా రాష్ట్రాలకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ వారెంట్‌పై వారందర్నీ విజయవాడకు తీసుకొస్తున్నారు. వారందరినీ కోర్టులో హాజరు పరిచే అవకాశముందంటున్నారు.ఇప్పటికే అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసి,కోర్డు ఆదేశాలతో రిమాండ్‌కు పంపారు. ఇక ఈ కేసులో తవ్వేకొద్ది భయాందోళనలకు గురిచేసే నిజాలు బయటపడుతున్నాయి. భారతదేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే లక్ష్యంగా విజయవాడకు చెందిన మహమ్మద్ రహమతుల్లా షరీఫ్‌ను విదేశీ హ్యాండ్లర్లు ప్రేరేపించినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తులో తేల్చింది. విదేశీ హ్యాండర్ల మార్గదర్శకాల మేరకే రహమతుల్లా షరీఫ్ మిర్జా సొహైల్ బేగ్, మహమ్మద్ దానిష్‌లతో కలిసి యువతను జిహాద్ దిశగా సిద్ధం చేసినట్లు సీఐ సెల్ గుర్తించింది. వీరంతా సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు నిర్ధారించింది. పేలుడు పదార్థాలను ఎలా తయారు చేయాలో ఇంటర్నెట్ ద్వారా తెలుసుకొని ఆ దిశగా సిద్ధమవుతున్నట్లు గుర్తించింది. సామాజిక మాధ్యమాల ద్వార ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్న విజయవాడ, హైదరాబాద్,కర్ణాటక సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందినవారిని అరెస్టు >>2

# పట్టణాల్లో ఇంటింటికీ పైప్డ్ గ్యాస్

నెల రోజుల్లో లక్ష కనెక్షన్లే లక్ష్యం

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**సచివాలయం,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గించి, సురక్షితమైన నిరంతర ఇంధన సరఫరాయే ద్యేయంగా ముఖ్యమంత్రినాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుందని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు >>2

వార్త

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.

- అంబేద్కర్

# హర్మూజ్ తెరుచుకుంటుందా!

మధ్యప్రాచ్యంలో నెలరోజులనుంచి కొనసాగుతున్న యుద్ధం ఇక సద్దుమణుగుతుందని భావిస్తున్నా రెండు దేశాల డిమాండ్ల జాబితాలను చూస్తే ఇప్పట్లో తగ్గుముఖం కనిపించడంలేదు. సరికదా మరింతగా దాడులు పెరిగే ప్రమాదం సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడుదేశాలకు మధ్య ఇప్పుడు కేంద్ర బిందువుగా హర్మూజ్ జలసంధి నిలిచింది. ఈ జలసంధి మీదుగా చమురు, గ్యాస్ రవాణాను పూర్తిగా నిలిపివేయడంతో ఇరాన్‌పై అగ్రరాజ్యానికి మరింత కోపం పెరిగిపోయింది. ఫలితంగానే బంకర్‌బస్టర్ బాంబులు, క్షిపణులు, ఎఫ్-35 విమానాలు వంటి వాటితో దాడులు చేసింది. అదంతా ఒక ఎత్తు. అసలు అరేబియా సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లను కలుపుతూ ఈ జలసంధి ప్రయాణిస్తుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో 20శాతానికిపైగా ఈహర్మూజ్ మీదుగానే కొనసాగుతుంది. ఇరాన్‌పైయుద్ధం పుణ్యమా అని ఈ రవాణా ఇప్పుడు పూర్తిగా స్తంభించిపోయింది. ఫలితంగా ప్రపంచదేశాల్లో చమురు ధరలు కూడా పెరిగిపోయాయి. అప్పటివరకూ ఉన్న తక్షణ నిల్వలు కూడా కరిగిపోయాయి. యుద్ధం ప్రకటించినఅమెరికాలో కూడా ధరలు విపరీతంగా పెరిగాయని ఆ దేశ ప్రజా ప్రతినిధులే ఒప్పుకుంటున్నారు. ఈ పరిణామాల క్రమంలో హర్మూజ్ జలసంధిని పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూనే ఆ ప్రాంతం పూర్తిగా తమ పర్యవేక్షణలోనే కొనసాగాలని అమెరికా పట్టుబట్టడం చూస్తుంటే యుద్ధ విరమణకు అసలు అమెరికాకే ఇష్టం లేనట్లుగా కనిపిస్తోంది. హర్మూజ్ మార్గం శతాబ్దాలుగా ఇరాన్ పరిధిలోనే కొనసాగుతోంది. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని ఈ ప్రాంతం మీదుగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్ల నుంచి టోల్‌ఫీజు వసూలుకు కూడా నిర్ణయిస్తోంది. అదే జరిగితే ఒక్కొక్క నౌకనుంచి సుమారు 18 కోట్లకుపైగా ఇరాన్‌కు నిధులు అందుతాయి. ఈ పరిణామాలను ఇరాన్ ఎంతకూ అంగీకరించకపోయినా అటు అణ్వాయుధ తయారీ, ఇటు హర్మూజ్ ఈ రెండిం టిపైనే ఎక్కువగా దృష్టిసారించి చర్చలు జరపాలని అమెరికా పట్టుబడుతోంది. మధ్యవర్తిదేశాలు అమెరికా చెప్పినట్లు నడుచుకోవడం, అగ్రరాజ్యం ఇచ్చిన 15షరతుల లేఖను అందించడం మినహా సొంతంగా నిర్ణయాలు తీసుకునే వీలులేదు. అందువల్ల ఇప్పుడు హర్మూజ్ జలసంధిని ముడిపెట్టి అమెరికా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తోంది. ప్రపంచంలో అగ్రరాజ్యంగా తాము తప్పమరొకరు ఉండకూడదన్న లక్ష్యం ట్రంప్‌లో ఇప్పటికీ స్పష్టంగా కనిపిస్తోంది. మాగా నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఇప్పుడు చిన్నదేశాల్లో తమ దేశ సైనిక, వైమానిక స్థావరాలు ఏర్పాటు చేసుకోవడం, దారికిరాని దేశాలను సైనిక చర్యతో లొంగదీసుకోవడం అనేది అమెరికాకు ఇప్పటికిప్పుడు అలవడిన వైఖరి కాదు. ఆది నుంచి కూడా అమెరికాది ఇదే దారి. ఇప్పుడు ఇరాన్‌పై యుద్ధవిరమణ ప్రతిపాదన తెచ్చింది కూడా అమెరికాయే. ముఖ్యంగా మిత్ర దేశాలైన గల్ఫ్‌దేశాలపై ఇరాన్ దాడులుఅమెరికాను మరింత ఇరుకునపెట్టాయి. చమురు స్థావరాలతోపాటు వాణిజ్య స్థావరాలపైనాదాడులు చేస్తుండటంతో అమెరికాకు చిక్కుపరిస్థితి ఎదురైంది. స్వదేశంలోనూ ఎదురవుతున్న అసమ్మతి దీనికితోడు యుద్ధవ్యయం తడిసిమోపెడు కావడం వంటివి కారణాలుగా కనిపిస్తున్నా ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని మూసివేయడం అనేది కేవలం అమెరికా వల్లనేనని ప్రపంచదేశాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. అందుకే ఇప్పుడు తమడిమాండ్ల జాబితాలో హర్మూజ్‌ను ప్రధానంగా అమెరికా ప్రస్తావిస్తోంది. వారంలో900కి పైగా నౌకలు, ట్యాంకర్లు ఈ ప్రాంతంమీదుగా తమతమ గమ్యస్థానాలకు వెళుతుంటాయి. రోజుకు 100నుంచి138 వరకూ వాణిజ్యనౌకలు ఈప్రాంతం మీదుగానేవెళతాయి. ఇప్పుడు చమురు, సహజవాయువులే కాకుండా ఎరువులు, రసాయనాలు కూడా ఈప్రాంతం మీదుగానే వెళుతుంటా యి. ఇప్పుడు మూసివేత కారణంగా పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించేందుకు గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోనే నిలిచిపోయాయి. 95శాతం ట్రాఫిక్ నిలిచిపోయిందనే అంచనా. ఇప్పుడున్న పరిస్థితుల్లో యుద్ధవిరమణ చర్చలు ఎప్పుడు ప్రారంభం అవుతాయి? ఎప్పటికి ముగిసేను? ఈప్రాంతం మీదుగా నౌకల రవాణా సజావుగా ఎప్పటినుంచి పునరుద్ధరణ అవుతుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. అమెరికా విధించిన షరతులు ఆచరణ యోగ్యం కానివని, హర్మూజ్ రవాణాపై తమపర్యవేక్షణ మాత్రమే ఉండాలని ఇరాన్ పట్టుబడుతోంది. రోజుకు కనీసం 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈగల్ఫ్ జలసంధి మీదుగా వెళుతుంది. బ్యారెల్ వందడాలర్లకు మించుతున్న తరుణంలో వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలకు మరింత వ్యయభారంఅవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రోజుకోవిధంగా స్పందిస్తున్న తీరుతెలిసిందే. చర్చలకు ఇరాన్‌వచ్చిందనిముందు ప్రకటించి న ట్రంప్ ఐదురోజులు బ్రేక్ ప్రకటించామని తర్వాతఆపై అణుఉత్పత్తి, శుద్ధిపై పెట్టిన ఆంక్షలు ఇలా రోజుకోతీరులో కొనసాగాయి. అందుకే ఈ పర్షియన్‌దేశం ట్రంప్‌ను విశ్వసించడంలేదు. మధ్యవర్తిత్వానికి పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియేవంటి దేశాలు భుజాలగెరేసుకునిముందుకు వచ్చినా ఇరాన్ సుతరాము స్పందించలేదు. జలసంధిపర్య వేక్షణ వదులుకోవడం వీలుకానేకాదని స్పష్టం చేసింది. పైగా సుంకం వసూలు చేస్తే అమెరికా చేసిన నష్టాన్ని మొత్తం భర్తీచేసుకోవచ్చన్న ధీమాతోకూడాఉంది. వీటన్నింటి నేపథ్యంలో హర్మూజ్‌మీదుగా రాకపోకలుసాగడమనేది కూడా జవాబులేని ప్రశ్నగా మారుతోంది. ఇవన్నీ పక్కనపెడితే చర్చలపునరుద్ధరణ సాధ్యమేనా? జలసంధిపై ఉభయతారకమైన ఒప్పందం వీలవుతుందా అన్నది ప్రపంచదేశాలకు మిలియన్ డాలర్లప్రశ్నగా మారింది.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు

### చట్ట సభల్లో సీట్ల కోసం

చట్టసభల్లో సీట్ల పెంపు కోసం కేంద్రం చర్యలు మొదలు పెట్టింది. నియోజక వర్గాలపెంపుపై వివిధ రాష్ట్రాల, రాజకీయ పక్షాల అనుమానాలు, ఆందోళనల్ని తాత్కాలికంగా నివారించేలా మధ్యేమార్గాన్ని ఎన్నుకుంది. వాస్తవానికి 2029 ఎన్నికల నుండి, తాజాగా జరిగే 2026 జనాభా లెక్కలప్రకారంనియోజక వర్గాల్ని పునర్విభజించుకోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పక్కాగా అమలు చేసినందున ఉత్తరాది రాష్ట్రాల కన్నా సీట్ల నిష్పత్తిలో వెనకబడతాయని ఆందోళన ఉంది. తద్వారా తమ పలుకుబడి, చట్టసభల్లో బలంతగ్గిఅసమానతలు పెరుగుతాయని, ఉత్తరాది రాష్ట్రాల మాటే చెల్లుబాటు అవుతుందని అనుమానపడ్డాయి. ఆస్థితిని ఎలాఎదుర్కోవాలా అన్నది, ఏ పద్ధతిలో సీట్ల పెంపు జరిగితే తక్కువ నష్టం, ఎక్కువ న్యాయం జరగవచ్చొనని మల్లగుల్లాలు పడుతున్నాయి. 2026జనాభా ప్రాతిపదికన కాకుండా2011జనాభా లెక్కల్నిగణనలోకి తీసుకుందామని. తద్వారా వచ్చే ఎన్ని కలకి ఆఖరునిమిషం మార్పులుకాకుండాచేర్పులు చెయ్యొచ్చని.

- డా.డి వి జి శంకరరావు, విజయనగరం

### పర్యావరణాన్ని కాపాడుకోవాలి

**ఎండాకాలంలో** ఎండవేడిమికి చెట్ల ఆకులు అప్పుడప్పుడు రాలిపోతుంటాయి. ఎక్కువగా రాలిపోయిన ఆకులను అనేకులు తగలబెడుతూ పర్యావరణానికి హాని చేకూరుస్తున్నారు. రాలిన ఆకులు తేలికగా భూమిలో కలిసిపోయే పూర్తి పర్యావరణ హితమైనవి. రాలిన ఆకులను వ్యర్థం చేయకుండా తిరిగి ఉపయోగిస్తే ప్రయోజనమే కాక పర్యావరణానికి పాటుపడిన వాళ్ళం అవుతాం. రాలిన ఆకులను నీటిలో కొన్ని రోజులు నానబెట్టి సేంద్రియ ఎరువుగావాడుకోవచ్చు. రాలిపోయిన ఆకులనుచెట్ల మొదళ్లలో వేయటం వల్ల చెట్లకు పోసిన నీరు గాలిలో త్వరగా ఆవిరి కాకుండా చెట్లకు రక్షణగా ఉంటాయి.

- కె. వెంకట మూర్తి, సికింద్రాబాద్

### అధికారుల నిర్లక్ష్యం

ఎస్సి, ఎస్టీ దివ్యాంగులకు వికలాంగుల హక్కుల చట్టం ఉన్నాకుడా ఈవర్గాల ప్రజలకుఅన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ఈ వర్గాల ప్రజలకు ఇండ్లస్థలాలుపంపిణీచేస్తే కొనుగోలు అమ్మకాలుఈఎస్సి, ఎస్టీ, వికలాంగులు మాత్రమే చేయాలి. కానీ బిసిఇతర కులాలవాళ్లు ఈ కాలనీలో కొనుగోలుచేసి ఎక్కువవిస్తీర్ణం రాసుకొని పక్క ఇంటి వారి స్థలం అక్రమంగా ఆక్రమించుకుంటున్నారు.

- కదురు శ్రీనివాస్, వరంగల్ జిల్లా

### రిటైర్మెంట్ తర్వాత కూడా పోరాటమేనా?

రిటైర్మెంట్ అనేదిఉద్యోగ జీవితానికి ముగింపుమాత్రమే కాదు ఆజీవితం మొత్తం చేసినకష్టానికి లభించేగౌరవప్రద మైనప్రతిఫలంకూడా. అయితే ఇటీవల వెలుగులోకి వస్తున్న సంఘటనలు ఈ భావనను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో తమ శక్తిని అర్పించిన ఉద్యోగులు, రిటైర్మెంట్ తర్వాత తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం కోర్టుల మెట్లు ఎక్కాల్సివస్తోంది. ఇంకా దారుణం ఏమిటంటే, ఈ బకాయిలకోసం ఎదురుచూస్తూనే కొందరు ప్రాణాలు కోల్పోతున్నారనే విషాదవార్తలువినిపిస్తున్నాయి. ఇటీవల హైకోర్టును ఆశ్రయించిన రిటైర్డ్ ఉద్యోగుల పిటిషన్లపై కోర్టు చేసిన వ్యాఖ్యలు పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఏప్రిల్ 9వ తేదీలోగా పెండింగ్ బకాయిలను చెల్లించాలని హైకోర్టు ఆదేశించడం, అలాగే ఫైనాన్స్ సెక్రటరీ హాజరు కానందుకు కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రజల చూపు పెట్రోల్ వైపు

దేశ ప్రజలు చూపు మొత్తం పెట్రోల్, డీజిల్ బంకుల వైపే. సామాజిక మాధ్యమాలు సృష్టించే అపోహలు, కొరత పేరుతో మోటార్ బండ్లతో, క్యాన్లతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన ప్రజలు, సామాజికమాధ్యమాలు సృష్టించే తప్పుడు, అవాస్తవ ప్రచారం వలన నలిగిపోతున్న దేశ ప్రజలు, ఇలాంటి తప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన విలువైన అవసరాలు ఉన్న ఈ తరహా వార్తలతో ప్రజలు పెట్రోల్ వైపే మొగ్గు చూపుతుండడం గమన్హారం. ప్రజలారా ఆలోచించండి ముందుకు కదలండి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### రైల్వే టర్మినల్ వినియోగంలోకి తేవాలి

**ఉత్తర,** దక్షిణ ప్రాంతాలలోని పట్టణాలను కలుపుతూ ఫామ్ చేయబోయే రైల్వే కారిడార్‌లు దేశాభివృద్ధికి ఒక గ్రోత్ కనెక్టర్స్‌లాగ మారబోతున్నాయి. ఈసారి బడ్జెట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నది కాదు అని నిశ్చితంగా చెప్పవచ్చు. అందులో ముఖ్యంగా హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్ పూణే ప్రాజెక్ట్స్ తెలంగాణకు పచ్చలా హారం లాగా ఉంటాయి అనడంలో సందేహం లేదు. ఇక శంషాబాద్ కేంద్రంగాఫామ్ అయ్యే రైల్వేటర్మినల్ ఒక మహోజ్వల గట్టం పూర్తి స్థాయిలో కనుక వినియోగంలోకి ఈ ప్రాజెక్ట్ వస్తే సేవల రంగం పెద్ద మొత్తంలో అభివృద్ధి చెందుతుంది.

- భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు

మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆకలి తీర్చడమూ 'అక్షరం' బాధ్యతే

**పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించుకోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు.**

మర్రాపు వసుంధరా దేవి

భారతదేశం వంటి భిన్నత్వంతో కూడిన దేశంలో సమాజంపై ఆధ్యాత్మిక ప్రవచనకారుల ప్రభావం అపారం. వారు చెప్పే ప్రతి మాట వేలాది మంది ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తుంది. అటువంటి గౌరవప్రదమైన స్థానంలో ఉండి, దేశ అత్యున్నత 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్న గరికపాటి నరసింహారావు గారు ఇటీవల ప్రభుత్వ పాఠశాల ల్లోని మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వ్యాఖ్యలునాగరిక సమాజాన్ని విస్మయానికి గురిచేశాయి. 'అన్నం కోసం, పుస్తకాల కోసం స్కూలుకు రావడమేంటి? చదివితే చదవమనండి, మానేస్తే మానేయమనండి' అన్న ఆయన మాటలు కేవలం అనుచితం మాత్రమే కాదు, అవి అత్యంత అమానవీయమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవి. నిజానికి చదువు అనేది ఎవరో పెట్టే భిక్షకాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ ప్రకారం 6 నుండి 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత. ఇది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు. 'మానేస్తే మానేయమనండి' అని అనడం ద్వారా మనం ఒక తరాన్ని అంధకారంలోకి నెట్టే ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్నామని ఆయన గ్రహించలేకపోయారు. విద్య అనేది కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే కాదు, అది ఒక వ్యక్తి గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన జ్ఞానాన్ని పొందే మార్గం. మధ్యాహ్న భోజన పథకాన్ని కేవలం 'ఉచితం' అనే సంకుచిత పదంతో ముడిపెట్టడం అజ్ఞానమే అవుతుంది. 2001లో 'పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పియుసిఎల్) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పునిస్తూ, దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వండిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆదేశించింది. ఆకలితో ఉన్న కడుపు పాఠాన్ని వినలేదు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ 5 సర్వే ప్రకారం భారతదేశంలో 35 కంటే ఎక్కువ మంది పిల్లలు 'స్టంటింగ్' (వయస్సుకి తగ్గ ఎత్తు లేకపోవడం)తో బాధపడుతున్నారు. ఇలాంటి స్థితిలో పాఠశాలల్లో ఇచ్చే గుడ్డు, పౌష్టికాహారం ఒక విలాసం కాదు, అది వారి కనీస అవసరం. ఇది పిల్లల 'రైట్ టులైఫ్' (ఆర్టికల్ 21)లో భాగమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన బాలల హక్కుల ఒడంబడిక (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం కూడా ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆహారం, రక్షణ పొందే హక్కు ఉంది. పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం అనేది



ప్రభుత్వాలు చేస్తున్న 'దానం' కాదు, అది ప్రజాస్వామ్య దేశంలో రాజ్యపు విధి. వనరులు లేని పేద విద్యార్థులకు ఈ కనీస సౌకర్యాలు కల్పించకపోతే, విద్య కేవలం ధనికులకే పరిమితమై సామాజిక వివక్షకు దారితీస్తుంది. మధ్యాహ్న భోజనం వంటి పథకాలు కేవలం మన దేశానికే పరిమితం కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో కూడా విద్యార్థులకు పౌష్టికాహారం అందించే సంప్రదాయం ఉంది. అమెరికాలోని 'నేషనల్ స్కూల్ లంచ్ ప్రోగ్రామ్ (ఎన్ఎస్ఎల్‌పి)' ద్వారా ప్రతిరోజూ సుమారు 3 కోట్ల మంది విద్యార్థులకు ఉచిత లేదా రాయితీ ధరకే భోజనం అందుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థ కలిగిన ఫిన్లాండ్లో 1948 నుండి అందరికీ ఉచితపాఠశాల భోజనాన్ని ఒక 'సోషల్‌ఇన్వెస్ట్మెంట్'గా భావిస్తున్నారు. మన కంటే ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్న దేశాలే విద్యార్థుల ఆకలిని తీర్చడం ప్రభుత్వ విధిగా భావిస్తుంటే, మన దేశంలో అటువంటి పథకాలను హేళన చేయడం విచారకరం. గరికపాటి వారు గతంలో కూడా అనేక సందర్భాల్లో మహిళల పట్ల, వివిధ సామాజిక వర్గాల పట్ల వివాదాస్పద, వాస్తవ దూరమైన వ్యాఖ్యలు చేశారు. ఆధ్యాత్మికత పేరుతో పాతకాలపు ఛాందస భావాలను రుద్దడం, ఆధునిక సామాజిక మార్పులను కించపరచడం న్యాయం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది, కానీ అది వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేలా ఉండాలి తప్ప, నిరుపేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదు. ప్రవచనకర్తగా గరికపాటి గారికి ఉపాధ్యాయులపై ఉన్న పని భారం పట్ల సానుభూతి ఉంటే, దానిని నేరుగా ప్రభుత్వానికే విన్నవించాలి. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, వారి సమయం వృధా కాకుండా చూడాలని పాలకులను డిమాండ్ చేయవచ్చు. అంతేగానీ, ఉపాధ్యాయుల భుజంపై తుపాకీ పెట్టి అట్టడుగు వర్గాలకు చెందిన పేద విద్యార్థుల వైపు గురిపెట్టడం ఏమాత్రం సమర్థనీయం కాదు. పుస్తకాలు పంపిణీ చేయడాన్ని తప్పు పట్టడం అంటే జ్ఞాన ప్రసారాన్ని నిరోధించడమే. నిరుపేద విద్యార్థులను బడివైపు ఆకర్షించడానికి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి మధ్యాహ్న భోజనం ఒక ప్రధాన ఆయుధం. ఈపథకం లేకపోతే బళ్లలో హాజరు శాతం పడిపోయి, పేదలు విద్యకు మరింత దూరమవుతారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలి తప్ప, ఆకలి తీర్చే అన్నం గిన్నెను అపహాస్యం చేయడం న్యాయం అనిపించుకోదు. ఆధ్యాత్మిక వేత్తలు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలి తప్ప, సామాజిక బాధ్యతను మరిచి అమానవీయ వ్యాఖ్యలు చేయడం శోచనీయం. పేద విద్యార్థుల ప్రాథమిక హక్కులను కించపరిచేలా చేసిన ఈవ్యాఖ్యలు, సమాజంలో ఆయన పట్ల ఉన్న గౌరవానికి తీరని నష్టాన్ని చేకూర్చాయి. అక్షరం అనేది హక్కు, అది ఎవరి దానం కాదు. ●

# యుద్ధం ..గ్లోబల్ ఎకానమీకి మరణశాసనం

డా. చిట్యాల రవీందర్

మానవ చరిత్రలోయుద్ధం అనేది ఎప్పుడూ ఒక విషాదమే, కానీ 21వ శతాబ్దపు యుద్ధాలు కేవలం ప్రాణ నష్టానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మూలాల నుంచి కదిలించివేస్తున్నాయి. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో మనం చూస్తున్న పరిణామాలు గమనిస్తే, యుద్ధం అనేది దేశాల మధ్య సరిహద్దు వివాదం మాత్రమేకాదు, అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి సామాన్యుడి జేబుపై పడుతున్న భారమని స్పష్టమవుతోంది. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడులు, అంతకుముందు రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం, గాజాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు అన్నీ కలిసి ప్రపంచాన్ని ఒక అనిశ్చిత ఆర్థికస్థితిలోకి నెట్టేశాయి. అమెరికా ఇజ్రాయిల్ కూటమి వర్సెస్ ఇరాన్ యుద్ధం చమురు మార్కెట్‌లో పెనుప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ బలగాలు ఇరాన్ సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలపై జరిపిన దాడులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక హెచ్చరికగా మారాయి. ఇరాన్ ప్రపంచంలోని అతిపెద్ద చమురు ఉత్పత్తిదారులలో ఒకటి మాత్రమే కాదు, ఇది 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' వంటి కీలకమైన సముద్ర మార్గాన్ని నియంత్రిస్తుంది. ఈ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రతిసారీ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటుతున్నాయి. అమెరికా జోక్యం ఈ యుద్ధాన్ని మరింత సంక్లిష్టం చేయడమే కాకుండా, పశ్చిమ దేశాలకు, మధ్యప్రాచ్య దేశాలకు మధ్య ఉన్న వాణిజ్య సంబంధాలను దెబ్బతీసింది. ఇరాన్ తనపై జరిగిన దాడులకు ప్రతిస్పందనగా ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకుంటే, పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, ప్రతి వస్తువు ధర సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతుంది. ఇది కేవలం ఒక యుద్ధం కాదు, గ్లోబల్ ఎనర్జీ సెక్యూరిటీపై జరిగిన దాడి. యుద్ధాల వల్ల గత ఐదేళ్ల విధ్వంసం, సప్లై చైన్, ఆహార భద్రతపై గొడ్డలి పెట్టులాంటిది. గత ఐదు సంవత్సరాలుగా ప్రపంచం కోలుకోలేని దెబ్బలు తింటూనే ఉంది. రష్యా



ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుండి ప్రపంచానికి ధాన్యపు గిన్నెలుగా ఉన్న ప్రాంతాలు రణక్షేత్రాలుగా మారాయి. ఉక్రెయిన్ నుండి ఎగుమతి అయ్యే గోధుమలు, మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరఫరా నిలిచిపోవడంతోఆఫ్రికా, ఆసియాలోని అనేక పేద దేశాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. ఒకవైపు రష్యాపై విదేశీ ఆంక్షలు, మరోవైపు ఉక్రెయిన్ పోర్టుల మూసివేత వల్ల అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోయాయి. యుద్ధంవల్ల కలిగే ఆర్థిక నష్టం అంటే కేవలం బాంబుల ఖర్చు మాత్రమే కాదు, ఆగిపోయిన ఎగుమతులు, దిగుమతుల వల్ల కలిగే నష్టం కొన్ని లక్షల కోట్ల డాలర్లలో ఉంటుంది. ఆధునిక యుద్ధాలు కేవలం నేలపైనే కాదు, సైబర్ స్పేస్‌లో కూడా జరుగుతున్నాయి. అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న ఘర్షణల్లో సైబర్ దాడులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలు, విద్యుత్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు ప్రమాదంలో పడ్డాయి. ఒకచిన్న సైబర్ దాడి వల్ల కొన్ని నిమిషాల్లోనే వందల కోట్ల డాలర్ల లావాదేవీలు ఆగిపోవచ్చు. దీనివల్ల టెక్ కంపెనీల షేర్లు పడిపోవడం, మార్కెట్‌లో అనిశ్చితి నెలకొనడం వంటివి పెట్టుబడిదారులను భయపెడుతున్నాయి. ప్రపంచ దేశాలు తమ జీడీపీలో అధిక భాగాన్ని ఇప్పుడు రక్షణ రంగానికి కేటాయిస్తున్నాయి. అమెరికా తన అత్యాధునిక ఆయుధాలను ఇజ్రాయిల్‌కు సరఫరా చేయడం కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చుచేస్తోంది. అదే నిధులను పేదరిక నిర్మూలనకు లేదా పర్యావరణ పరిరక్షణకు వాడితే ప్రపంచంఎంతో బాగుండేది. యుద్ధంలో ప్రాణాలు కోల్పోతున్న యువత ఆయా దేశాల మానవ వనరుల ఉత్పాదకతను దెబ్బతీస్తోంది. ఒక ఇంజనీర్ లేదా ఒక డాక్టర్ యుద్ధంలో మరణిస్తే, అది ఆ సమాజానికి తీరని ఆర్థిక, మేధోపరమైన లోటు. శాంతి లేనిదే సంపద లేదు అనే విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ యుద్ధాల వల్ల కలిగే ఆర్థిక నష్టం అపరిమితం. అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ వంటి దేశాల మధ్య ఘర్షణలు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం వైపు నడిపిస్తున్నాయా అన్న భయం కలుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్య పోరులో అభివృద్ధి చెందుతున్న దేశాలు బలిపశువులవుతున్నాయి. యుద్ధం ముగిసినా, ఆదేశాలను పునర్నిర్మించడానికి అయ్యే ఖర్చు, దశాబ్దాల పాటు ప్రజలు అనుభవించే పేదరికం యుద్ధం కంటే భయంకరంగా ఉంటాయి. సంపద అనేది శాంతి ఉన్నప్పుడే వృద్ధి చెందుతుంది. ప్రపంచ దేశాలు ఇకనైనా విద్వేషాలను వీడి ఆర్థిక సహకారం వైపు మొగ్గు చూపకపోతే, భావితరాలకు మనం ఒక చితిమంటల ప్రపంచాన్నిమిగిల్చిన వారమవుతాము. ●

# గిరిజనులు లేని గ్రామాలు మైదాన ప్రాంతాలు!

మానిక్.డోంగ్రే

భారతదేశం వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయాలు, వర్గాలతో కూడిన గొప్ప దేశం. ఈ దేశంలో నివసించే గిరిజనులు తమ ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, సంప్రదాయ జ్ఞానంతో ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్నారు. చరిత్రలో చాలాకాలం పాటు గిరిజన సమాజం ప్రధాన అభివృద్ధి ధార నుండి దూరంగా ఉండిపోయింది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల వంటి ప్రాథమిక అవకాశాలు వారికి సరైన స్థాయిలో అందలేదు. ఈపరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో ముఖ్యంగా గిరిజనుల అధిక జనాభా ఉన్న ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించడం ఒకముఖ్యమైన చర్య. ఈ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు వారి అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రత్యేక చట్టాలు, నియమాలు అమలు చేయబడుతున్నాయి. ముఖ్యంగా1/70 భూ చట్టం ద్వారా గిరిజనుల భూమిని గిరిజనేతరులకు అమ్మడం లేదా బదిలీ చేయడం నిషేధం. అలాగే పేసా-1996 చట్టం ప్రకారం గ్రామ సభకు ప్రత్యేక అధికారాలు, భూమి వినియోగం, అడవి వనరులపై ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఈ చట్టాల ప్రధాన లక్ష్యం గిరిజనుల భూమి, సంస్కృతి, జీవన విధానాన్ని కాపాడటం. ఏజెన్సీప్రాంతాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం గిరిజన సమాజాన్ని రక్షించడం. వారికి సమాన అవకాశాలు కల్పించడం. ఈ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులను కాపాడటానికి ప్రత్యేక చట్టాలు అమలు చేయబడుతున్నాయి. అడవులపై హక్కులు, భూముల పరిరక్షణ, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. గిరిజనుల భూములు ఇతరులు ఆక్రమించకుండా ఉండేందుకు భూమి కొనుగోలు విక్రయాలపై కఠినమైన నియమాలు అమలు చేస్తారు. ఈ చర్యల ద్వారా గిరిజనుల ఆర్థిక, సామాజిక భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ తెగలు లేకపోయినా కూడా ఆ గ్రామాలు ఇప్పటికీ ఏజెన్సీ గ్రామాలుగా కొనసాగుతున్నాయి. ఇది సరైన అధ్యయనం లేకుండా గతపాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల ఫలితంగా గిరిజనులు లేని, అతి తక్కువ మంది గిరిజనులు ఉన్న కొన్ని గ్రామాలు కూడా ఏజెన్సీ ప్రాంతాల జాబితాలో చేర్చబడ్డాయి. అయితే చట్టపరమైన మార్పులు జరగకపోవడం వల్ల ఇప్పటికీ ఆ గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగానే కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితి వల్ల అక్కడ నివసిస్తున్న గిరిజనేతర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భూమి హక్కులు, ప్రభుత్వ పథకాల లబ్ధి, పరిపాలనలో భాగస్వామ్యం వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాల ప్రకారం గిరిజనేతరులు భూమి కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చాలా కష్టతరమైన విషయం. కొన్ని సందర్భాల్లో పూర్తిగా నిషేధం కూడా ఉంటుంది. దీనివల్ల గిరిజనేతర రైతులు తమ భూములను అమ్ముకోవడం లేదా కొత్త భూములు కొనుగోలు చేయడం కష్టమవుతోంది. అవసరాల సమయం



లో భూమిని విక్రయించాల్సిన పరిస్థితి వచ్చినప్పటికీ చట్టపరమైన పరిమితుల కారణంగా అది సాధ్యం కాక ఇబ్బందులు పడుతున్నారు. భూమిపై స్పష్టమైన యాజమాన్యాలు హక్కులు లేకపోవడంతో బ్యాంకులు సైతం రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. ఈ పరిస్థితి వారి ఆర్థిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇక అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వస్తే కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో కొన్ని ప్రత్యేక విధానాలు అమలులో ఉంటాయి. ఈ కారణంగా సాధారణ గ్రామాల కంటే అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. రహదారులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కొన్ని పరిమితులు ఉంటాయి. గిరిజనులు లేని గ్రామాల్లో ఈ పరిమితులు అవసరం లేకపోయినా కూడా చట్టపరంగా అవి అమలులో ఉండటం వల్ల అభివృద్ధి వేగం తగ్గిపోతుంది. దీనివల్ల గ్రామాల సామాజిక ఆర్థిక పురోగతి నెమ్మదిస్తుంది. అప్పటి పరిస్థితుల్లో సరైన సమాచారం లేకపోవడం లేదా పూర్తిస్థాయి సర్వేలు జరగకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. కాలక్రమేణా గ్రామాల జనాభా నిర్మాణం మారిపోయింది. ఈ పరిస్థితి గిరిజనేతర ప్రజల్లో అన్యాయం జరుగుతున్నదనే భావనను కలిగిస్తోంది. అందువల్ల గిరిజనులు లేని గ్రామాలను పునఃపరిశీలించడం చాలా అవసరం. ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే నిర్వహించి గ్రామాల వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయాలి. గ్రామాల్లో గిరిజన లేదా ఆదివాసీ జనాభా లేకపోతే లేదా చాలా తక్కువగా ఉంటే అలాంటి గ్రామాలను ఏజెన్సీ ప్రాంతాల జాబితా నుండి తొలగించి మైదాన ప్రాంతాలుగా ప్రకటించడం అవసరం. అలా చేస్తే అక్కడి ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయి. భూమి కొనుగోలు, విక్రయాల విషయంలో ఉన్న పరిమితులు తొలగిపోతాయి. అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా అమలు కావడానికి అవకాశం ఉంటుంది. అలాగే గ్రామాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా సులభతరం అవుతుంది. దీనివల్ల గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. అయితే ఈ ప్రక్రియలో గిరిజనుల హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతినకూడదు. షెడ్యూల్డ్ తెగలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ఏజెన్సీ చట్టాలు కొనసాగించాలి. ఎందుకంటే ఆ చట్టాలు గిరిజనుల భూమిహక్కులను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. గిరిజన సమాజం అభివృద్ధి కోసం ప్రత్యేక రక్షణలు చాలా అవసరం. కాబట్టి గిరిజనులు అధికంగా ఉన్నప్రాంతాల్లో ఆ రక్షణలు కొనసాగించాలి. కానీ గిరిజనులు లేని గ్రామాల్లో అదే విధమైన నియమాలు కొనసాగించడం అవసరం లేదని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. ఈ పరిస్థితి సమాజంలో అసమానతను పెంచే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే నిపుణుల కమిటీని ఏర్పాటుచేసి గ్రామాల స్థితిగతులను పరిశీలించాలి. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకుంటే గిరిజనేతరులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంలభిస్తుంది. సమానత్వం, న్యాయం అనే రాజ్యాంగ సూత్రాలు ప్రతి పౌరుడికి సమానంగా వర్తించాలి. ఒకవర్గం అభివృద్ధి కోసం తీసుకునే చర్యలు, మరొక వర్గంహక్కులను దెబ్బతీయకుండా ఉండటం అవసరం. అందువల్ల గిరిజనులులేని, అతి తక్కువ గిరిజనులున్న గ్రామాల పరిస్థితిని ప్రభుత్వం సమగ్రంగాపరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలి. సమాజంలో ప్రతివర్గం అభివృద్ధి చెందేలా, ఎవరికీ అన్యాయం జరగకుండా సమతుల్య విధానాలు అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. నిజమైన అభివృద్ధి అనేది ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి పౌరుడి హక్కులు రక్షించబడినప్పుడే నిజమైన అభివృద్ధిగా నిలుస్తుందని బుద్ధిజీవులు అభిప్రాయపడుతున్నారు. ●

# పూర్తి సిల్ట్ తొలగించేంతవరకు డీ సిల్టింగ్ చేయాలి : కమీషనర్ ధ్యానచంద్ర

### -తానే స్వయంగా సిల్ట్ ఎంతుందో చూసిన కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త :** కాల్వల్లో పూర్తి సిల్ట్ తొలగించేంత వరకు డీ సిల్టింగ్ పూర్తి స్థాయిలో చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు.



నగరంలో జరుగుతున్న డీ సిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో చేయాలన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిటిడి కళ్యాణ మండపం రోడ్డు,గోపాలరెడ్డి రోడ్,గవర్నర్‌పేట, బందరు లాకులు వద్ద ఉన్న ఖబ్రస్థాన్,ఏలూరు రోడ్డు,స్వర్ణప్యాలెస్ సెంటర్,లెనిన్ సెంటర్ గాంధీనగర్,జింఖానా గ్రౌండ్స్ ప్రాంతాలను ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో కర్రపెట్టి ఎంతుంది?ఎకంత సిల్ట్ తీశారు? ఇంకా ఎంత సిల్ట్ తీయాలి అన్న అంచనాతో పనులు చేయాలని పూర్తి సిల్ట్ తొలగించేంత వరకు డీ సిల్టింగ్ పూర్తి స్థాయిలో చేయాలన్నారు.జింఖానా గ్రౌండ్స్ వద్ద ఉన్న కాలువలో తానే స్వయంగా సిల్ట్ ఉందో చూసి సిబ్బందిని ఆయన ఆదేశించారు. లెనిన్ సెంటర్ వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్లను ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు ఎక్కువగా ఉండే ఆ ప్రదేశంలో టాయిలెట్ల నిర్వహణ కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు.గాంధీనగర్‌లో వాటర్ ట్యాంక్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ నీటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి రోజు ఖచ్చితంగా త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలని, ప్రజలకు కేవలం శుద్ధమైన త్రాగునీరు మాత్రమే సరఫరా చేయాలని, త్రాగునీటి సమస్య ప్రజల వద్ద నుండి వచ్చిన వెంటనే పరిష్కరించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల నుండి సమస్య రాకముందే గుర్తించి ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. స్వర్ణపాలెస్ సెంటర్‌లో గాబ్లర్ను పరిశీలించారు. నగరం లోని వ్యర్థాలను సేకరించేందుకు ఆ మెషిన్ పనితీరుపై సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని క్రేన్‌లు వేస్తున్నారు? ఎంత చెత్త సేకరిస్తున్నారు? ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయా? వంటి విషయాలపై ఆరా తీశారు. తదుపరి సాంబమూర్తి రోడ్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీరు,వాడుక నీరులో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, పారిశుద్ధ నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని,అన్న క్యాంటీన్‌లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదన్నారు.ఈ పర్యటనలో సూపరింటెండెంట్ ఇంజనీర్(వర్క్స్) చంద్రశేఖర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరెడ్డి,గోపాలకృష్ణ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌లు గోపాల నాయక్,అన్నపూర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

# బార్,రెస్టారెంట్‌లలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా

### - చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అర్జునరావు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త :** బార్,రెస్టారెంట్‌లలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా విధిస్తామని, చికెన్,మటన్ షాప్ వ్యర్థాల నిర్వహణ ఖచ్చితంగా జరగాలని, వార్డు లోని వీధి కుక్కల నియంత్రణకు వార్డ్ కమిటీ సభ్యులే భాధ్యత తీసుకోవాలని కార్పొరేషన్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం కమీషనర్




ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఐవి ప్యాలెస్‌లో బార్,రెస్టారెంట్,చికెన్,మటన్ యజమానులు,వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ఏర్పాటు చేసిన వార్డు కమిటీ సభ్యులతో విడివిడిగా ఆయన సమావేశాలను నిర్వహించారు.బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు సింగిల్ యూజ్ట్ ప్లాస్టిక్ నియంత్రణపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని,వారు ఖచ్చితంగా పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ గ్లాసులను కానీ,వాటర్ ప్యాకెట్లను కాని వినియోగించరాదన్నారు. ఎన్నిసార్లు చెప్పినా నిబంధనలను ఉల్లంఘిస్తే మొదటిసారి రూ.5వేలు,రెండవ సారి పదివేలు జరిమానా విధిస్తామని,మూడవసారి వారి ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. చికెన్,మటన్ షాపుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో షాప్‌ల లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కబేళాలో ఉన్న బయో మేథనైజేషన్ ప్లాంటును అందుబాటులోకి తీసుకొస్తున్నారని,కావున చికెన్ మటన్ షాప్‌ల యజమానులు జంతు వ్యర్థాలను విజయవాడ నగరపాలక సంస్థకు అందించి వ్యర్థ నిర్వహణకు సహకరించాలన్నారు.

**వీధి కుక్కల సమస్యల నియంత్రణకు వార్డు కమిటీ సభ్యులతో సమావేశం**

వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ఏర్పాటు చేసి వార్డు కమిటీ సభ్యులతో అర్జునరావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నగర పరిధిలోని 64 వార్డుల్లో ఉన్న 64 కమిటీ సభ్యులతో ఏర్పాటు చేశారని, ఆ కమిటీలో శానిటరీ ఇనస్పెక్టర్ అధ్యక్షతన ఒక యానిమల్ లవర్,రెసిడెన్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,వార్డు పౌరులు ఉన్నారని,ఒకరినొకరు సమన్వయంతో ఆ వార్డ్‌లో ఎటువంటి వీధి కుక్కల సమస్యలు తలెత్తకుండా చూసుకునేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వీధి కుక్కల సమస్యలు తలెత్తనివ్వకుండా చేసుకునేందుకే ఈ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కావున ఒకరికొకరు సమన్వయంతో ఆ వార్డులో ఉన్న ఎటువంటి సమస్యనైనా వెంటనే పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలనాయక్,శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజావేదిక

**కంచికచర్ల మార్చి 26 ప్రభాతవార్త :** కంచికచర్ల మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి చేసిన పనులు 1226 , గాను 8.91 కోట్లు విలువగల పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికకు ఏ రాము ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పనులను పూర్తిస్థాయిలో చేపించి ప్రతి కుటుంబానికి సంస్థ, పనులను




పూర్తిస్థాయిలో చేపించి ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలను కల్పించాలని ఆదేశం చారు. రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి పనులన్నింటినీ అంచనాలు తయారుచేసి మంజూరునకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాబ్ కార్డు దారులు అందరూ ఈకేవైసీ చేయించుకోవాలి వారికి మాత్రమే ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజరు పంపడం వలన పనులు పారదర్శకతతో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ జిల్లా విజిలెన్స్ అధికారి, రమణి అంబుడ్స్ పర్సన్, శ్రీనివాసరావు ఏపీడి విజయవాడ, డి వెంకటేశ్వరరావు, కంచికచర్ల ఎంపీడీవో వెంకటేశ్వరరావు, కనకారావు ఎస్ఆర్ పి, మరియు డి ఆర్ పి లు, సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

**విజయవాడ,మార్చి 26,ప్రభాతవార్త :** శ్రీ కోదండరామాలయం నందు ప్రతి సంవత్సరం జరిగే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయని దేవాలయ నిర్వాహకులు,విజయవాడ టిటిడి దేవస్థానం లోని దేవాలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణ వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.కృష్ణాజిల్లాకు చెందిన గూడూరు మండలం,ఆకులమన్నాడు(పత్రపురి) గ్రామంలో 27వ తేదీ ఉదయం సీతారామ కళ్యాణం,29వ తేదీ ధ్వజావరోహణ,30వ తేదీ ద్వాదశ ప్రదక్షిణాలు,ఏకాంతసేవలో వైఖానసాగమరీత్యా ఆలయ వంశపారంపర్య ఆలయ అర్చకులు,కార్యనిర్వహణాధికారి,ఆలయ కమిటీ వారు,గ్రామ ప్రజల సహకారంతో అర్చకుల త్రయాహ్నిక దీక్షతో వైభవంగా జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# దేశంలోనే అత్యంత ఎత్తైన కెఎఫ్‌సి ఇసుక బకెట్

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** విశాఖపట్నం బీచ్‌రోడ్లో 14వ కేఎఫ్‌సీ రెస్టారెంట్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్కే బీచ్‌లో ఇసుకతో భారీ పరిమాణంలో స్థానిక స్యాండ్ ఆర్టిస్ట్ ఆకునూరు బాలాజీ వరప్రసాద్ 7 టన్నులకు పైగా బీచ్ ఇసుకతో 48 గంటల్లో రూపొందించిన కెఎఫ్‌సి బకెట్ ఆకర్షణీయమైన ఫోటో స్పాట్‌గా మారడంతో బీచ్‌కు వచ్చినవారు తిలకించి ఆశ్చర్యానికి లోనయ్యారు. తమకు ఇష్టమైన హాట్ అండ్ క్రిస్పీ చికెన్, హాట్ వింగ్స్, చికెన్ పాప్‌కార్న్, పెరి పెరి బోన్‌లెస్ స్ట్రిప్స్, జింగర్ బర్గర్స్, రోల్స్, రైస్ బౌల్జ్ తదితర కెఎఫ్‌సి వంటకాలను అలల ఒడ్డున విహరించిన తర్వాత ఆరగిస్తారు.

# ప్రతి మంగళవారం,గురువారం కార్పొరేషన్‌లో అందుబాటులో ఉంటా : జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త :** ప్రతి మంగళవారం,గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్‌లో అందుబాటులో ఉంటానని నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్య నేరుగా తనకి తెలియచేయాలన్న, కలవాలనుకున్న ఎప్పుడు,ఎక్కడ ఉంటారో,ఎప్పుడు కలవాలో అన్ని సందేహం లేకుండా ప్రజల సౌకర్యార్థం ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్‌లో ప్రతి మంగళవారం,గురువారం అందుబాటులో ఉంటానని, ప్రజలు ఆ రోజుల్లోనే కాకుండా తనను కలవాలంటే కలెక్టరేట్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.

# పాత దుస్తులతో బ్యాగుల తయారీ పోటీలు : జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త :** విద్యార్థులకు వినియోగించిన పాత దస్తులతో బ్యాగుల తయారీ పోటీలు నిర్వహించాలని నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్,ఎన్టీఆర్ జిల్లా



కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయం లోని తన ఛాంబర్లో కమీషనర్ ధ్యానచంద్ర అధ్వర్యంలో శాఖాధిపతులతో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ అవగాహనకు విస్తృత్న కార్యక్రమం చేపట్టాలని,విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో విద్యార్థులలో పర్యావరణ హితమైన వస్తువులపై అవగాహన పెంపొందించేందుకు,సుస్థిరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు నగర పరిధి లోని పాఠశాలలో గల విద్యార్థులకు వినియోగించిన పాత దుస్తులతో బ్యాగుల తయారీ పోటీలు నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పోటీ ద్వారా ఆర్.ఆర్.ఆర్(రెడ్యూస్,రి యూజ్,రీ సైకిల్)భావనను తెలియచేయడం ముఖ్య ఉద్దేశ్యమని,పాత దస్థులను ఉపయోగించి రోజువారీ వినియోగానికి పనికొచ్చే విధంగా మొబైల్ పౌచ్‌లు,ల్యాప్‌టాప్ బ్యాగులు,స్కూల్ బ్యాగులు,కూరగాయల సంచులు,హా ్యండ్ బ్యాగులు వంటి వివిధ రకాల బ్యాగులను తయారుచేసి దాన్ని వారే వినియోగించేటట్టు చర్యలు తీసుకొనే విధంగా పాఠశాలల యాజమాన్యానికి సమాచారం అందించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులు బ్యాగుల తయారీకి ఒక వారపు సమయం ఇచ్చి, ఏప్రిల్ 4న ప్రతి పాఠశాలలో విద్యార్థులు తయారుచేసి బ్యాగులతో ప్రదర్శన(ఎగ్జిబిషన్)నిర్వహించి, ఉత్తమంగా తయారుచేసిన మూడు ఎంట్రీలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చెయ్యాలన్నారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,శానిటరీ ఇనస్పెక్టర్,క్రాఫ్ట్,సైన్స్ టీచర్‌లతో కమిటీ ఏర్పాటు చేసి, ఉత్తమ మూడు బ్యాగులను ఎంపిక చేయనున్నారని, ఎంపికైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు,బహుమతులు అందించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నుండి వారి తల్లిదండ్రులకు,తద్వారా సమాజానికి ఆర్ఆర్ఆర్ భావన వ్యాప్తి చెందడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రజల్లో అవగాహన పెరుగుతుందన్నారు.నగరంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలపై సమీక్షించారు. సూపర్ స్వచ్ లీక్ సిటీగా విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చే సంవత్సరంలో కూడా నిలబెట్టుకోవాలని అందుకు సిబ్బంది మొత్తం సర్వేక్షన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్‌రత్నకుమార్ ,సూపరింటెండెంట్ ఇంజనీర్ వర్క్స్ చంద్రశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీ కేసుల్లో అంతర్‌జిల్లా నేరస్తుడు అరెస్టు

### -రూ,3లక్షల50వేల నగదు,304 గ్రాముల వెండి వస్తువుల స్వాధీనం -మోటారు సైకిలు స్వాధీనం

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 26,ప్రభాతవార్త :** సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు క్రైం డిసిపి తిరుమలేశ్వరరెడ్డి సూచనలతో ఎసిపి సిహెచ్ వెంకటేశ్వర్లు,సిసిఎస్ సిఐ ఎం.కిషోర్‌బాబు,వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఎన్టీఆర్



జిల్లాలో జరుగుతున్న రాత్రి సమయంలో జరిగే చోరీలను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ చోరీ కేసుల్లో సంఘటనా స్థలానికి చేరుకొని సాంకేతిక ఆధారాలను సేకరించి,అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి చోరీ కేసును ఛేధించినట్లు క్రైం ఎడిసిపి ఎం.రాజారావు పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిసిఎస్ సిఐ కిషోర్‌బాబు,వారి సిబ్బందికి రాబడిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఒన్‌టౌన్,తారాపేట,రైల్వేస్టేషన్,10వ ఫ్లాట్‌ఫారం బయట,చర్చి దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా 35-40 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి మోటారుసైకిలుపై పంజా సెంటర్ నుండి ఒన్‌టౌన్ లోబ్రిడ్జి వైపుకి వస్తుండగా,పోలీసు వారి వెహికల్ చెకింగ్ గమనించి ఖంగారుపడి,తన మోటారుసైకిలును వెనుకకు తిప్పి పారిపోవడానికి యత్నించగా, ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారని తెలిపారు.కృష్ణాజిల్లా,మచిలీపట్నం,మేకవారిపాలెం గ్రామానికి చెందిన తాడేపల్లి దుర్గారావు తనంతట తానుగా నేరాన్ని అంగీకరించడంతో అతని నుండి 3 లక్షల50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఇతనిపై కృష్ణాజిల్లా,పెడన పోలీస్ స్టేషన్‌కు సంబంధించి కూడ ఒక కేసు నమోదై ఉందని,ఇతని నుండి సిల్వర్ కలర్ సుజికి ఆక్సెస్ మోటారు సైకిలును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతనిపై ఏలూరు జిల్లా,ఏలూరు ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు సంబంధించి ఒక కేసులో 304 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.సదరు దుర్గారావు 3వ తరగతి వరకు చదువుకున్నాడు. గతంలో కూలి పనులు చేసేవాడు. కూలి పనులు చేసుకోగా వచ్చిన డబ్బులు సరిపోక మద్యం ఇతర దురలవాట్లకు లోనై వచ్చే ఆదాయం జలా ్సలకు చాలక పోవడంతో సులభంగా డబ్బు సంపాదించి విలాసాలు చేయడానికి చెడు మార్గాన్ని ఎంచుకొని, తాళం వేసిన ఇళ్ళల్లో పగలు,రాత్రి సమయాల్లో,తాళం వేసిన షాపులలో కూడ చోరీలు చేసే మార్గాన్ని ఎంచుకొని చుట్టు పక్కల ప్రాంతాల్లో రెక్కి నిర్వహించి ఇళ్ళల్లో,షాపుల్లో బంగారపు ఆభరణాలను,డబ్బులను దొంగిలించేవాడు. దుర్గారావుపై విజయవాడ సిటీ,పక్క జిల్లాలో సుమారుగా 80 వరకు చోరీ కేసులు నమోదై ఉన్నాయని ఆయన తెలిపారు. నిందితుని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐలు టి.బాలయ్య,బివి స్వామి,సిహెచ్ సత్యన్నారాయణ, టి.హనుమంతరావు,హెచ్‌సి ఎం.సురేష్,పిసిలు కె.శ్రీను,సిహెచ్ మిధున్ అను వారిని ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు అభినందించారు.

# జూపూడి మృతికి సంతాపం తెలిపిన రాడ్డు

**ఎ కొండూరు, మార్చి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం వల్లంపట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ జూపల్లి రాజేష్ దొర తండ్రి జూపల్లి నర సింహారావు అనారోగ్యంతో కన్నుమూశారు. ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి బిసిసెల్ ఉపాధ్యక్షుడు



కాలసాని చెన్నారావు (రాడ్డు) జూపల్లి నరసింహారావు పార్థివదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. సర్పంచ్ జూపల్లి రాజేష్ దొరను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జీఎల్‌ఎపీఐక్యూ (సెమాగ్లూటైడ్)ను విడుదల చేసిన గ్లెన్మార్క్

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** పరిశోధన ఆధారిత గ్లోబల్ ఔషధ సంస్థ భారతదేశంలో టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ (టీ2డీఎం) నిర్వహణ కోసం జీఎస్ఐపీఐక్యూ (సెమాగ్లూటైడ్) ను ప్రారంభించినట్లు గ్లెన్మార్క్ ఫార్మాస్యూ టికల్స్ లిమిటెడ్ ఇండియా ఫార్ములేషన్స్ అధ్యక్షుడు అండ్ బిజినెస్ హెడ్ అలోక్ మాలిక్ తెలిపారు. జీఎస్ఐపీఐక్యూ తో జీఎల్పీ 1 థెరపీకి అందు బాటు ధరలో కొత్త ప్రమాణాన్ని స్థాపిస్తున్నామన్నారు.

# లైవ్‌లో అమేజాన్ బిజినెస్ ఆర్థిక సంవత్సరం ముగింపు సేల్ 2026

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** తమ ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా లైవ్లో సేల్ 2026 అందిస్తున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. భారీ డిస్కౌంట్లు ప్రత్యేకమైన క్యాష్ బాక్‌తో విస్తృత శ్రేణిలో ల్యాప్‌టాప్స్, టాబ్లెట్స్, ఆఫీస్ ఫర్నిచర్, పారిశ్రామిక సరఫరాలు కిచెన్ ఉపకరణాలు ఏసర్, హెచ్ పి,లెనోవో, బాష్, హావెల్స్, నాయిస్, బోట్ తదితరాలపై ఫైనాన్సింగ్ కూడా అందిస్తామన్నారు.

# జిల్లాలో ఎకో టూరిజం పై ప్రత్యేక దృష్టి

**విజయవాడ, మార్చి 26 (ప్రభాతవార్త) :** జిల్లాలో సమగ్ర పర్యాటక అభివృద్ధికి కృషిచేస్తున్నామని.. ఇందులో భాగంగా ఎకో టూరిజంపైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని, ప్రకృతి ప్రేమికుల అభిరుచులకు



అనుగుణంగా ప్రణాళికలను అమలుచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు బటర్ ఫ్లై పార్కు నగరవనాన్ని సందర్శించారు. 50 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న పార్కును ఆసాంతం పరిశీలించి అభివృద్ధి ప్రణాళికలపై అటవీ శాఖ అధికారులతో చర్చించారు. జిప్‌లైన్ కార్యకలాపాలు, ప్రధాన నడక దారి, ట్రెక్కింగ్ మార్గం తదితరాలను పరిశీలించారు. ఇప్పటికే చేపట్టి పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎకో టూరిజం అనేది ప్రకృతి సంరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని, ప్రకృతి వనరులను కాపాడుతూ, జీవ వైవిధ్యాన్ని రక్షించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. బటర్ ఫ్లై పార్కులో సౌకర్యాలను మెరుగుపరచడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను కూడా వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. చిల్డ్రన్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, సైక్లింగ్ ట్రాక్, యోగా సెంటర్, వాటర్ ఫౌంటైన్, రెస్ట్ రూమ్స్ తదితరాలతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందించే వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. నర్సరీలను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పార్కులో ఇప్పటికే వివిధ రకాల వృక్ష జాతులు ఉన్నాయని.. వీటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో) జి.సతీష్ తదితరులు ఉన్నారు.

# ఓటింగ్ యంత్రాల గోదాముకు పటిష్ట భద్రత

**విజయవాడ తూర్పు, మార్చి 26 (ప్రభాతవార్త) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సమన్వయ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కాకాని తరుణ్, బి.కృష్ణారెడ్డి (భాజపా), కె.సురేష్ (తెదేపా), వై.ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ) తదితరులు ఉన్నారు

# జిల్లాలో పెట్రోలు కొరత లేదు

**విజయవాడ, మార్చి 26 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ జిల్లాలో పెట్రోలు కొరత లేదని, ప్రజలు వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 176 బంకులకు సరిపడా డీజిల్, పెట్రోలు నిల్వలు ఉన్నాయని ఎవరూ కంగారుపడి అనధికారికంగా నిల్వలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. ఎవరైనా పెట్రోలు, డీజిల్ అక్రమంగా నిల్వ చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కేవలం వాహనాలలో మాత్రమే పెట్రోలు, డీజిల్ పోయించుకోవాలని కోరారు.

# ఎ కొండూరులో పెట్రోల్‌బంక్ మూత

### -బ్లాక్‌లో లీటర్ రూ.150కి విక్రయం

**ఎ కొండూరు, మార్చి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రమైన ఎ కొండూరులో ఉన్న ఇండేన్ పెట్రోల్ బంక్‌ను యజమాని మూతవేయడం వల్ల మండల ప్రాంత ప్రజలు పలువురు వాహన చోదకులు యజమాని వైఖరిని విమర్శించారు. ఈ పెట్రోల్ బంక్‌లో పనిచేసే కొందరు వర్కర్లు ఖాళీ బాటిళ్ళల్లో పెట్రోల్ బంక్‌లో ముందుగా పట్టివుంచి లీటర్ బాటిల్ రూ.150 చొప్పున అక్రమంగా విక్రయిస్తూ బంక్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అయినా స్థానిక మండల తహశీల్దార్ గాని పోలీసులు గాని విజిలెన్స్ పౌరసరఫరాల శాఖల అధికారులు గాని దాడులు జరుపకుండా ఉదాసీన వైఖరిని వినియోగదారులు పలువురు వాహనదారులు ఆక్షేపించారు. ఇకనైనా మండల కేంద్రంలోని ఇండెన్ పెట్రోల్ బంక్‌ను వెంటనే తెరిపించి ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# పైప్ లైన్ గ్యాస్ సురక్షితం.. సౌకర్యవంతం..

### పీఎన్‌జీ దిశగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాగం చర్యలు

**విజయవాడ,మార్చి26,(ప్రభాతవార్త, :** మధ్య ప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా ఏర్పడిన వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం పైప్ లైన్ గ్యాస్ సరఫరాపై దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసిన విషయం విదితమే. కాగా, అంతకు పూర్వమే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా పైపు లైన్ గ్యాస్ ద్వారా వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం కూడా ఈ అంశంపైనే దృష్టి సారించడంతో జిల్లా అంతటా గ్యాస్ పైపు లైను ఉన్న ప్రాంతాలపై జిల్లా యంత్రాంగం పరిశీలిస్తోంది. జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా గ్యాస్ ఏజన్సీల ప్రతినిధులతోనూ సంప్రదింపులు జరుపుతూ పైప్ గ్యాస్ సరఫరాను ప్రజలకు చేరువ చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు.
సాధారణ ఎల్.పి.జి. కంటే పైప్ లైను ద్వారా సరఫరా అయ్యే గ్యాస్ ఎంతో సురక్షితం. ద్రవరూపంలో ఉండే లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్.పి.జి)ని సిలిండర్లలో నింపే ప్రక్రియలో ఎక్కువ పీడనం అవసరం అవుతుంది. దాని వలన ఒక్కోసారి సిలిండర్ల ద్వారా గ్యాస్ లీక్ అవ్వడం, అగ్ని ప్రమాదాలు జరగడం వంటివి జరుగుతూ ఉంటాయి. దీనితో పోలిస్తే పైప్ లైను ద్వారా సరఫరా చేసే గ్యాస్ పీడనం చాలా తక్కువగా ఉంటుంది. గ్యాస్ లీకేజీ వంటివి ఏర్పడినప్పటికీ అగ్ని ప్రమాదాలకు అవకాశం ఉండదు. పైగా ధర కూడా తక్కువగా ఉంటుంది..పైప్ లైను గ్యాస్ నిరంతరాయంగా ఉంటుందని, ముందుగా బుక్ చేసుకునే అవసరం ఉండదు. గ్యాస్ బుకింగ్ కష్టాలకు అవకాశమే ఉండదు. అయితే, పైపు లైను ద్వారా గ్యాస్ సరఫరా చేసే కంపెనీలు వసూలు చేస్తున్న అధికంగా ఉండటంతో ప్రజలు దానిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ఎల్‌పీజీ వంట గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందుజాగ్రత్తగా పైప్ లైన్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగం వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచిస్తున్నారు.

# వందేమాతరం గీతం తప్పనిసరి కాదు

### -ఎపిసిఎల్‌ఎఫ్ స్టేట్ ఛైర్మన్ ఆలివర్ రాయ్ హర్షం



**అమరావతి విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** వందేమాతరం గీతం తప్పనిసరికాదు అని స్పష్టతనిచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీరుపై ఎపిసిఎల్‌ఎఫ్ స్టేట్ ఛైర్మన్ ఆలివర్ రాయ్ హర్షంవ్యక్తం చేశారు. జనగణనకు ముందు జాతీయ గీతం వందేమాతరం మొత్తం 6 చరణాలను పాఠశాలలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో ఆలపించాలంటూ గత జనవరి 28వ తేదీన కేంద్ర హోమ్ అఫైర్స్ ద్వారా శాఖ జారీచేసిన ఉత్తర్వులను సవాలుచేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై హర్షం వ్యక్తం చేశారు.

# సంపన్నకారి పథకం

## పొదుపు సంఘాల అభివృద్ధికి వరం : పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, మార్చి 26,ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘ సభ్యులతో అనుసంధానం చేస్తూ మహిళా వ్యాపార అభివృద్ధి కోసం రూపొందించిన ప్రత్యేకమైన “సంపన్న కారి”




కార్యక్రమం ఒక వరం లాంటిదని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం సంపన్న కారి కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, చాల వ్యాపారాలు ఒక స్థాయి తర్వాత మరింత అభివృద్ధి చెందడానికి సరైన మార్గదర్శకం, వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ అంశాలపై అవగాహన లేకపోవడం, పెట్టుబడికి కొమరులు లేని వక్షంలో ఆ వ్యాపారాన్ని విస్తరించడం కష్టం గా మారుతుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రూపొందించిన కార్యక్రమమే “సంపన్న కారి” కార్యక్రమని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపికైన స్వయం సహాయక సంఘ మహిళా వ్యాపార వేత్తలు సుమారు 12 లక్షల రూపాయలు పైబడి టర్నోవర్ చేస్తున్న (సర్వీస్ సెక్టర్ మరియు మ్యానిఫాక్చరింగ్ సెక్టార్) మహిళా సంఘ సభ్యురాలికి ఒక పద్దతిగా రూపొందించిన ఇంక్యుబేషన్ సహాయం పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. తద్వారా వ్యాపారాలను మార్కెట్ అనుగుణంగా మరింత ఆదాయం పెంచుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన వారికి కనీసం 18 నెలలు ఇంక్యుబేషన్ సహాయం అందించడంతో పాటూ లక్ష వరకు గ్రాంట్ లేదా నాలుగు లక్షల వరకు సున్నా వడ్డీ సదుపాయం మరియు వ్యాపారవరంగా శిక్షణ, మార్కెట్ అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు . జిల్లాలో కూడా ఇందుకు అర్హత కలిగిన సంఘ సభ్యులు ఏప్రిల్ 15వ తేదీలోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఝాన్సీ రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉక్కు కర్మాగార శంకుస్థాపన రాష్ట్రానికి గర్వకారణం

## -జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ సైదా



**నరసరావుపేట టౌన్, మార్చి26 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణమని జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్. జానీ సైదా అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో గురువారం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్. జానీ సైదా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఈ ప్రపంచస్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రి కుమారస్వామి, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయడం రాష్ట్ర అభివృద్ధి దిశగా కీలకమని పేర్కొన్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని, ముఖ్యంగా స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి లభిస్తుందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని చెప్పారు. జాబ్స్ ఫస్ట్ విజన్తో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర జీడీపీ వృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.ఇది కేవలం ఒక స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును మార్చే మహత్తర అవకాశమని జాన్ సైదా అభివర్ణించారు.

# రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ‘కన్నా’

సత్తెనపల్లి, మార్చి 26, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 22 నెలలోనే 735మంది లబ్ధిదారులకు 7 కోట్ల 66 లక్షల 84,713



రూపాయలు కూటమి ప్రభుత్వం అందించిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఆయన పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారని కన్నా తెలిపారు. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు. బాధితులకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందన్నారు.గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యమైందని, గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే కన్నా పేర్కొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 52మంది లబ్ధిదారులకు మరియు 7గురికి ఎల్ ఓ సి లబ్ధిదారులుకు మంజూరైన 36లక్షల 20 వేల 604రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కన్నా గురువారం అందజేశారు. వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,పట్టణ, మండల, గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇస్సపాలెం అమ్మవారి ఆలయ నిర్మాణానికి

## రూ.1,01,116 అందజేత

**నరసరావుపేట టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :** ఇస్సపాలెం గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం దాతలు గురువారం విరాళాలం అందించారు. వివరాలను ఆలయ ఈ.ఓ నలబోతు మాధవి దేవి తెలియజేశారు. ఇస్సపాలెం గ్రామస్తులు దాసరి నరసింహారావు వెంకటరమణ దంపతులు గురువారం



రూ. గంజి 1,01,116 నగదును ఆలయ ఈ ఓ నలబోతు మాధవిదేవికి అందచేశారు. దాతలకు అమ్మవారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు అందించే విరాళాలకు ఆదాయ పన్ను మినహాయింపు ఉందని తెలియజేశారు. నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఈవో నలబోతి మాధవి దేవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానంలో

## నేడు సీతారాముల కళ్యాణం

**నరసరావుపేట టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :** నరసరావుపేటలో పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీపట్టాభిరామస్వామి వారి దేవస్థానంలో ఈనెల 27వ తేదీ శ్రీరామ నవమి పండుగ ఏర్పాట్లు ఘనంగా చేశారు. పండుగను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకొను కనులారా తిలకించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆలయ వంశపారంపర్యం ధర్మకర్త నాగసరపు సుబ్బరాయ గుప్తా గురువారం తెలిపారు. సదరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ రాములవారిని పెళ్ళికొడుకుగాను, సీతమ్మవారిని పెళ్లికూతురుగా ఏర్పాటు చేసే తంతు ను వేదపండితులు నిర్వహించారు. విష్వక్సేన పూజ , విశేష పూజలు నిర్వహించినట్లు నాగసరపు





సుబ్బరాయ గుప్త తెలిపారు. నాగసరపు సుబ్బరాయ గుప్త అనురాధ దంపతులు మేళ తాళాలతో శ్రీ సీతారాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.గత 80 సంవత్సరాలుగా సీతారాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు పసుపు కుంకుమ, ప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకల్లో రాముడిని పెళ్ళికొడుకుగా (మంగళ స్నానాలు, నూతన పట్టు వస్త్రాలు ఆభరణాలతో) మరియు సీతమ్మను పెళ్లికూతురుగా (పట్టుచీర, ఆభరణాలతో) అందంగా అలంకరించారు. కార్యక్రమంలో నాగసరపు రూపేష్ గుప్తా, నాగసరపు రాందేవ్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఏపి స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్,పల్నాడు జిల్లా జనరల్ సెక్రటరీగా రత్న కుమార్ ఎంపిక

**చిలకలూరిపేట, మార్చి 26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట శాంతి నిలయంలో ఏపీ స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బిషప్ నందమూరి క్రిష్టర్ ఆధ్వర్యంలో వార్షిక సర్వ సభ్య సమావేశము జరిగింది. స్టేట్ కమిటీ అధ్యక్షుడు డా.కొమానపల్లి ప్రతాప్ సిన్హా సమక్షంలో పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కోసం నూతన కమిటీని ప్రకటించారు. . ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఫెలోషిప్ కి రెండు సంవత్సరాలుగా ట్రెజరర్ గా బాధ్యతలు నిర్వహించిన బ్రదర్



తెలగతోటి రత్న కుమార్ ను జిల్లా ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది. తన ఎంపిక పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫెలోషిప్ దైవ సేవకులు లీగల్ కమిటీ సభ్యులు మరియు మీడియా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా లోక్ సత్తా నాయకులు మాదాసు భాను ప్రసాద్ ఈ నూతన కమిటీని బట్టి సంతోషం వ్యక్తం చేసి జనరల్ సెక్రటరీ గా ఎంపిక చేయబడిన రత్న కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదే క్రమంలో తనకు ఈ పదోన్నతి కల్పించిన ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ నందమూరి క్రిష్టర్ కు అభినందనలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ దైవసేవకులకు సంబంధించిన విషయంలో తనకు అప్పగించిన బాధ్యతను దేవుని కృపను బట్టి ముందుకు కొనసాగిస్తానని రత్న కుమార్ తెలియజేశారు.

# చిలకలూరిపేట మండల జడ్పిటిసి మాజీ సభ్యుడు గోవర్ధన్‌కు మర్రి రాజశేఖర్ పరామర్శ

**చిలకలూరిపేట, మార్చి 26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు చాపలమడుగు గోవర్ధన్ బుధవారం వేకువజామున కమ్మవారిపాలెంలోని ఆయన స్వగృహం నుండి చిలకలూరిపేటకు బైక్‌పై ప్రయాణిస్తుండగా, మంచి నీటి చెరువు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో స్వల్ప గాయాల పాలయ్యారు. అనంతరం చిలకలూరిపేట పట్టణంలోని శిరీ హాస్పిటల్‌లో చికిత్స



పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకట సుబ్బయ్య ఆసుపత్రికి వెళ్లి గోవర్ధన్ ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును వివరంగా అడిగి తెలుసుకొని, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ రామకృష్ణ ని అడుగగా ప్రమాదం ఏమి లేదని కొద్ది రోజులు విశ్రాంతి అవసరమని వారు తెలియజేశారు .ఈ పరామర్శ కార్యక్రమంలో గడిపూడి దశరథ రామయ్య , షేక్ మస్తాన్ , పోతవరం తదితరులు పాల్గొన్నారు.

# మారుతీ రమేష్ మాస్టర్‌కు ఘన స్వాగతం

సత్తెనపల్లి, మార్చి 26, ప్రభాతవార్త: చండీగఢ్‌లో జరిగిన కేంద్ర సివిల్ సర్వీసెస్ కల్చరల్ స్పోర్ట్స్ బోర్డు జాతీయ స్థాయి యోగా పోటీలలో రజత పతకం సాధించిన పి. మారుతీ రమేష్ మాస్టర్ మంగళవారం సత్తెనపల్లికి తిరిగివచ్చారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆయనకు యోగ కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు పట్టణ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. రమేష్ మాస్టర్ కు పూలమాలలు వేసి, షాలోలతో సత్కరించారు. 11 ఏళ్లపాటు సేవ: గత 11 సంవత్సరాలుగా సత్తెనపల్లి సరస్వతి శిశు మందిరం స్కూల్ మెయిన్ రోడ్డు నందు ఉచితంగా యోగ సాధన అందిస్తూ, పలువురికి ఆరోగ్యాన్ని అందిస్తున్న రమేష్ మాస్టర్ ను




ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. రమేష్ మాస్టర్ తన కృషి మరియు పట్టుదలతో జాతీయ స్థాయిలో పతకం సాధించడం సత్తెనపల్లికి గర్వకారణమని వారు అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

**ర్యాలీ:** స్టేషన్ వద్ద స్వాగతం పలికిన అనంతరం, అక్కడి నుండి ఆయన నివాసం వరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు సాధించిన ఈశ్వర్ విధ్యార్థులు

**నరసరావుపేట టౌన్, మార్చి 26 ప్రభాతవార్త :** కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో గురువారం కళాశాలకు చెందిన డిప్లొమా విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ను నిర్వహించినట్లు కళాశాల




కార్యదర్శి షేక్ కరీం తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రముఖ బయోలాజికల్ ఈ, స్కినేదర్ ఎలక్ట్రిక్, ఓరియంట్ ఎలక్ట్రిక్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రముఖ సంస్థల ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఇంటర్వ్యూ లో మొత్తం 15మంది విద్యార్థులు పాల్గొనగా 10 మంది నియామకాలకు ఎంపిక చేసినట్లు, వీరికి తక్షణ జాయిన్ అవకాశం ఉంటుందని కళాశాల ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ షేక్.ముజీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, సెక్రటరీ కరస్పాండెంట్ షేక్. కరీమ్ మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమ, డిప్లొమా ఇంచార్జ్ డాక్టర్ వి. ప్రవీణ్ లు ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఫ్యాన్‌కు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**నాదెండ్ల (చిలకలూరిపేట),మార్చి 26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గం మండలం గణపవరం గ్రామంలో చవిటి పాలెం లో ఒరిస్సా కు చెందిన వ్యక్తి బేల్దారి పనులు చేసుకుంటూ ఆ గ్రామంలో నివసిస్తున్నారు. ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఏదో కారణం వలన ఆత్మహత్య చేసుకున్నాడు.ఇరుగుపొరుగువారు 108 సిబ్బంది వారికి సమాచారం అందించడంతో హుటాహుటిన 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని నాదెండ్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలియజేశారునా దాంట్లో పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలపై పరిశీలిస్తున్నారు.

# డిమాండ్లను పరిష్కరించకపోతే బీసీల సత్తా చూపిస్తాం : గుండాల సైదులు

**మాచర్ల, మార్చి 26, ప్రభాతవార్త:** భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుల ఆదేశాల మేరకు ఏప్రిల్ 11న రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను మోసం చేస్తున్న తీరుపై ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని మార్చి 31 కల్లా బీసీల డిమాండ్లను పరిష్కరించకుంటే రాష్ట్రంలోని బీసీల బలాన్ని చవిచూస్తారని పల్నాడు జిల్లా కన్వీనరు గుండాల సైదులు యాదవ్ అన్నారు. ప్రభుత్వాల నిరంకుశ పాలనలో బలైన బీసీ బిడ్డల ఆత్మసాక్షిగా ఈ దోపిడీ ప్రభుత్వాలను కూలదోసే వరకు మా ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. మార్చి 31 కల్లా అయిదు డిమాండ్లను పరిష్కరించకపోతే



కులం అహంకార పార్టీలకు బహుజనుల ఆత్మగౌరవ పార్టీ భారత చైతన్య పార్టీల మధ్య రణరంగమేనని గుండాల సైదులు యాదవ్ తెలిపారు.

# పేరం పెద్ద నరసింహారెడ్డికి నివాళులర్పించిన వైకాపా నేత డాక్టర్ ‘గజ్జల’

**రాజుపాలెం, మార్చి 26, ప్రభాతవార్త:** రాజుపాలెం మండలం రామి రెడ్డి పేట గ్రామంలో పేరం పెద్ద నరసింహారెడ్డి దశదిన కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్



వేపూరి శ్రీనివాసరావు, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు బాసు లింగారెడ్డి, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి,రాష్ట్ర బూత్ కమిటీ జనరల్ సెక్రెటరీ మేడం ప్రవీణ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ పాలూరి రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు ,మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గుండ్లపల్లి ఎంపీటీసీ సైదా , షేక్ ఇమామ్ వలి ,గుడిపాటి నరసింహారెడ్డి ,గుడిపాటి పెంచల రెడ్డి, సీతయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి4 పథకం పై వివరాల సేకరణ

**నరసరావుపేట టౌన్,మార్చి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 8వ వార్డు పరిధిలోగల వెంగల్ రెడ్డి నగర్ లో స్టేట్ ప్లానింగ్



కన్సల్ స్టేషన్ పూర్వీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, నిరుపేద కుటుంబాల పరిస్థితులు, స్థితిగతులు, వారి జీవనోపాధి, కుటుంబ సభ్యుల వివరాలు, స్వయం సహాయక సంఘాల పనితీరుపై పూర్తి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సమైక్య అధ్యక్షురాలు షేక్. అ ఖిల, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, ఐటీడీపీ మస్తాన్, వార్డు ప్రెసిడెంట్ మీరా సాహెబ్, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ ప్రతినిధుల సమావేశం

**మాచర్ల, మార్చి 26 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో గురువారం జరిగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు




ప్రతినిధులతో తహశీల్దారు కిరణ్‌కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల జాబితా, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు, పోలింగ్ కేంద్రాల వివరాలపై చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పురపాలక అధికారులు, పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# 70 మంది పిల్లలకు వస్త్రసదానం

**విజయపురిసౌత్, మార్చి 26, ప్రభాతవార్త:** స్థానిక శ్రీకోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా 70 మంది పిల్లలు గత కొన్ని నెలలుగా సీతారామాలయంలో హనుమాన్ చాలీసా, శ్రీరామ పారాయణం, రామభక్తి గీతాలను మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో నేర్చుకున్నారు. అందుకు గాను రాంక్రిశి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కోలా వెంకటకృష్ణారెడ్డి దంపతుల చేతుల మీదుగా 70 మంది పిల్లలకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ‘పరివర్తన’ మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన న్యాయమూర్తి సుజన్ కుమార్

**సత్తెనపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న పరివర్తన మానసిక దివ్యాంగులను గురువారం సాయంత్రం రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు, సత్తెనపల్లి




మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ వి. విజయ్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు సత్తెనపల్లి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్,) జె. సుజన్ కుమార్ ముందుగా అక్కడ ఉన్న విద్యార్థుల వసతి గృహం ను మరియు వంటశాలలను పరిశీలించారు, ఆహార నాణ్యతను ప్రత్యేకంగా తనిఖీ చేశారు.అక్కడ యాజమాన్యం ను అడిగి పాఠశాల స్థాపన వివరాలు మొత్తం అడిగి తెలుసుకొన్నారు. అక్కడ ఉన్న రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి. ఎల్. కోటేశ్వరరావు, గంటా వెంకటశివ మరియు పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



# బస్సు మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి : గార్లపాటి దాసు

**కోసూరు, మార్చి 26, ప్రభాతవార్త :** క్రోసూరు మార్కాపురం రాయవరం గ్రామం వద్ద జరిగిన స్లీపర్ బస్సు దగ్ధం వలన మృతి చెందిన కుటుంబాల వారికి ప్రభుత్వం కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్లీపర్ బస్సును ఢీ కొట్టిన టిప్పర్ అక్రమ మైనింగ్ ను తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్ బస్సును వేగవంతముగా. బలంగా ఢీ కొట్టడం వలన స్లీపర్ బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది సజీవ దహనం అయినా మరి కొంతమంది పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. చికిత్స అనంతరం ప్రభుత్వం వారిని తమ ఇండ్లకు చేర్చి చికిత్స పొందిన ప్రతి ఒక్కరకు 50 లక్షల చొప్పున చెల్లించాలని. మృతులకు కోటి రూపాయలు చెల్లించాలని అలాగే టిప్పర్ యజమాని పైన మరియు ప్రమాణాలు పాటించని స్లీపర్ బస్సు యజమాని పైన కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గార్లపాటి దాసు డిమాండ్ చేసినారు

# జూనియర్ కళాశాలలో అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

**రొంపిచర్ల, మార్చి26 ప్రభాతవార్త :** స్థానిక అగ్నిమాపక శాఖ.అధికారులు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు గురువారం అవగాహన



కార్యక్రమాన్ని అగ్ని ప్రమాదాలపై నిర్వహించారు. కళాశాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మాక్ డ్రిల్లును అగ్ని ప్రమాదాల గురించి వివరిస్తూ ప్రదర్శించారు. అగ్నిమాపక శాఖ అధికారి ఎం శ్రీనివాసరావు ప్రమాదాలకు సంబంధించి ప్రమాదాల తీరుపై అవగాహన కల్పించారు. ఫైర్ ఎన్ని రకాలు ఉంటాయో తెలియజేశారు. మంటలను అదుపు చేసేందుకు అనుసరించే పద్ధతులు,వాటికి ఏ ఎక్విమెంట్ వాడతారు తెలియజేశారు. మీ ఇళ్లల్లో ఫైర్ జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవలెను వివరించారు. ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు, నాగులు,కృష్ణమూర్తి, ప్రశాంత్ రెడ్డి, సాంబశివరావు, సిబ్బందితో ఫైర్ మాక్ డ్రిల్, ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సమాజ హితమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, మార్చి 26 ప్రభాతవార్త: సమాజ హితమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తేరాల గ్రామంలో దుర్గి వ్యవసాయ మార్కెట్ సౌజన్యంతో పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే జూలకంటి రంగాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దాదాపు 90 సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించామని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని కొనియాడారు. పంట గిట్టుబాటు ధరలు కల్పించడంలోనూ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలోనూ



ప్రారంభించారు. ముందుగా గో పూజలు నిర్వహించి గోవులకు, కోడెద్దులకు, జీవాలకు రోగ నిరోధక వ్యాక్సిన్ మందులను అందజేశారు. అనంతరం వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ఆనాడు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 100 రకాల పథకాలను వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేసి, వ్యవసాయ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నామన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ మోహన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, వైస్ ఛైర్మన్ మునుగోటి సత్యం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జానకి రామయ్య, ఏఎంసీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల ఆకస్మిక తనిఖీ

**విజయపురిసౌత్, మార్చి 26 ప్రభాతవార్త:** మాచర్ల మండలం 7వ మైలు టోల్‌గేట్ వద్ద విజయపురిసౌత్ ఎస్సై ఆశోక్, మాచర్ల ఎంవీఐ శేషురెడ్డి సంయుక్తంగా ప్రైవేటు బస్సులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. అధికారులు మాట్లాడుతూ మార్కాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దృష్ట్యా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బస్సులను తనిఖీ చేశారు. డ్రైవర్ మద్యం




సేవించి వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలను నడుపాలన్నారు. భద్రతా ప్రమాణాలను సాధించాలన్నారు. ఈ సంయుక్త నిఖీల్లో ఎఎస్సై సోమ్లానాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

**వినుకొండ, మార్చి26, ప్రభాతవార్త:** వసంత నవరాత్రుల సందర్భంగా స్థానిక శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో ఏలూరు కామయ్యపాలెంకు చెందిన దత్త ఆశ్రమ నిలయాలు కావాలని ప్రతి దేవాలయంలో స్వామీజీల, ఆధ్యాత్మికవేత్తల, పెద్దల ప్రవచనాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. శ్రీ కోదండ రామాలయ భక్త బృందం యక్కల



వ్యవస్థాపకులు దత్త పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అనఘానంద స్వామి వారు చేస్తున్న ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులను ప్రభావితం చేస్తున్నాయి. మానవ జీవితంలో అనేక సమస్యలకు ఆధ్యాత్మికత పరిష్కారం చూపగలదని దేవాలయాలు కేవలం భారీ ఉత్సవాలకు, పూజలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక, సంస్కార ప్రచార పూర్ణిమ మహేష్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, జిల్లాసహాయ కార్యదర్శి శ్రీ ఉమామహేశ్వర శర్మ, బ్రాహ్మణ నేత గాలి శ్రీనివాసరావు, విహెచ్‌పి సభ్యులు గోనుగుంట్ల గంటారావు, భవనాసి సాంబశివరావు, కోట రాజేశ్వరి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## క్రోసూరు మండల నూతన తహశీల్దార్‌ను సత్కరించిన మాల మహానాడు నేతలు

**కోసూరు, మార్చి 26చ ప్రభాతవార్త :** క్రోసూరు మండలానికి నూతనంగా మండల రెవిన్యూ అధికారి (తహసీల్దార్)గా బాధ్యతలు చేపట్టిన కె. శ్రీనివాసరావు ని మాల మహానాడు నాయకులు



మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు మాతంగి సుధాకరరావు, క్రోసూరు మండల మాల మహానాడు అధ్యక్షులు పైర్ల దేవదాసు శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మండలంలోని కొన్ని ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, తమ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ కె. శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

**నరసరావుపేట క్రైమ్, మార్చి 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రం మార్కాపురం సమీపంలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా జాన్ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఘటనలో మృతి చెందిన 13 మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన ట్రావెల్స్ యాజమాన్యాలతో పాటు నిరక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేని బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు నివాస గృహాలు, పిల్లల విద్య, సాగుభూమి ఇవ్వాలన్నారు. జయరావు, సామేలు, బ్రహ్మం పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కావూరులో షిర్డీసాయినాథుని విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

చిలకలూరిపేట, మార్చి 26, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం కావూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో శ్రీ షిర్డీ సాయిబాబా, లక్ష్మీ గణపతి, దత్తాత్రేయ స్వామి, సరస్వతి దేవి, కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి, నందీశ్వరుడు, సద్గురు పాదుకలు, కూర్మం, శిఖర యంత్ర, బింబ పరివార దేవతా ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.



## జిల్లాలో 28 క్లస్టర్ల అభివృద్ధికి ప్రణాళికలు : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, మార్చి 26 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో వినూత్నంగా 28 క్లస్టర్లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా వివిధ రకాల ప్రాసెసింగ్ ప్లాంట్లను గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని గుర్రం జాషువా మీటింగ్ హాల్‌లో డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండించే పంటలకు అదనపు విలువ చేకూర్చడం ద్వారానే వారికి మెరుగైన ఆదాయం లభిస్తుందన్నారు. ప్రతి మండలంలో గుర్తించిన క్లస్టర్లకు సంబంధించిన డీపీఆర్లు వెంటనే బ్యాంకులకు సమర్పించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల వివరాలు, సర్వే నంబర్లు, సాగు చేస్తున్న పంటల వివరాలను




త్వరితగతిన క్రోడీకరించాలన్నారు.పి.ఎం.ఈ.జి.పి, పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా రుణ సదుపాయం కల్పించి, యూనిట్లను క్షేత్రస్థాయిలో ప్రారంభించాలన్నారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. ఝాన్సీ రాణి మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో పండ్లు, కూరగాయలు, మ్యానిఫ్యాక్చరింగ్, పశు సంపద మరియు దుర్గి స్టోన్ క్రాఫ్ట్ వంటి వివిధ విభాగాల్లో క్లస్టర్లను గుర్తించినట్లు తెలిపారు. వాటన్నింటికీ త్వరలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్.బి.ఐ, ఏ.పి.జి.బి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్లు పాల్గొని, ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన డాక్యుమెంట్లు మరియు బ్యాంకు నిబంధనలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ నాగేశ్వర్ నాయక్, ఉద్యానవన శాఖ పి.డి వెంకట్రావు, వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు, ప్రకృతి వ్యవసాయ అధికారి అమల కుమారి, ఎల్.డి.ఎం రాంప్రసాద్, మరియు అన్ని మండలాల ఎం.పి.డి.ఓలు, ఏ.పీ.ఎంలు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## గణపవరంలో పోలీసుల కార్డన్ సెర్చ్

### - 23 మారణాయుధాలు, 70 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**నాదెండ్ల (చిలకలూరిపేట), మార్చి 26, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో పోలీసులు తెల్లవారుజామున భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా సరైన పత్రాలు లేని వాహనాలతో పాటు భారీగా మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 70 ద్విచక్ర వాహనాలు, 23 గొడ్డళ్లు, 11 గడ్డపారలు, ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి,



ముందస్తు చర్యల్లో భాగంగా ఈ విస్తృత తనిఖీలు చేపట్టారు. అడిషనల్ ఎస్పీ నిరంజన్, డీఎస్పీ హనుమంతురావు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్‌లో 30 మంది ఉన్నతాధికారులు, దాదాపు 250 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని, అనుమానిత ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ తనిఖీల్లో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వ్యసనాలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ, డీఎస్పీకి గానీ సమాచారం అందించాలని కోరారు.

## చిలకలూరిపేటలో పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

**చిలకలూరిపేట, మార్చి 26, ప్రభాతవార్త:** పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో ఇంధన కొరత ఉందనే ప్రచారం నేపథ్యంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ మరియు సివిల్ సప్లైస్



అధికారులు బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి బంకుల్లోని నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ముఖ్యంగా, బాటిళ్లు లేదా క్యాన్లలో పెట్రోల్ పోయడం పూర్తిగా నిషిద్ధమని, కేవలం వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేశారు. ఆసుపత్రులు, ఫైర్ స్టేషన్ మరియు పోలీసుల వంటి అత్యవసర సేవలకు మాత్రమే అనుమతి పత్రాల ఆధారంగా సరఫరా చేయాలని ఆదేశించారు. ఇంధనాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించినా లేదా అక్రమంగా నిల్వ చేసినా నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బంక్ యజమానులను అధికారులు హెచ్చరించారు.

## దళిత క్రైస్తవుల పై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం : గార్లపాటి దాసు

**కోసూరు, మార్చి 26 ప్రభాతవార్త :**

క్రోసూరు షెడ్యూల్డ్ కులాల వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారు తమ కుల గుర్తింపును కోల్పోతారని తద్వారా 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని క్లాజ్ 111 ప్రకారం వారికి లభించే ప్రయోజనాలను పొందేందుకు అనర్హులవుతారని సుప్రీం కోర్ట్ తీర్పునివ్వడం రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ఆనర్బల్ ఛైర్మన్ సేవారత్న గార్లపాటి దాస్ అన్నారు. గురువారం చిలక భాస్కరరావు ఇంటి వద్ద పత్రిక విలేకరులతో దాసు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం అంటరా నితనం వంటి అంశాల ఆధారంగా దేశవ్యాప్తముగా సర్వే నిర్వహించి షెడ్యూల్డ్ కులాలను గుర్తించి. ఆ కులాల పేర్లను జాబితాలో



చేర్చాలని రాష్ట్రపతిని ఆదేశించడం జరిగిందనీ కులాలను గుర్తించేటప్పుడు మతాన్ని ప్రస్తావించే అధికారాన్ని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 రాష్ట్రపతికి ఎన్నడు ఇవ్వలేదన్నారు. కుట్రపూరితముగా కేవలం షెడ్యూల్డ్ కులాల విషయములో మాత్రమే క్లాజ్ 111నీ పెట్టడమే చట్ట విరుద్ధమనీ అన్నారు. రాజ్ క్లాజ్ 111 భారత రాజ్యాంగ మోలిక స్వరూపానికి అనుగుణంగా లేనందున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులోని క్లాజ్ 111 చట్టరీత్య చలదన్నారు. కానీ సుప్రీం కోర్టు ఇది ఒక కీలకమైన అంశం అయినప్పటికీ రాష్ట్రపతి ఉత్తరం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13ను అధిగమించలేదని సత్యాన్ని. వాస్తవాన్ని సుప్రీం కోర్ట్ విస్మరించింది ఇది ముమ్మాటికి దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని గార్లపాటి దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెపాగ ప్రశాంతి. పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు. ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం అచ్చంపేట మండల అధ్యక్షుడు తుడుం ఇమ్మానుయేలు. పెదకూరపాడు మండల అధ్యక్షులు మందడపు నాగయ్య. ఇంటూరు పిచ్చయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నేర సమీక్ష సమావేశం

**నరసరావుపేట క్రైమ్, మార్చి 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ జెవి సంతోష్ ఆధ్వర్యంలో "2026 ఫిబ్రవరి నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం" జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష, దర్యాప్తు మరియు నేర నియంత్రణ చర్యలపై



పోలీస్ అధికారులకు అదనపు ఎస్పీ ముఖ్య సూచనలు చేశారు. నాన్ బెయిలబుల్ వారంట్లు అమలు చేయాలని కోరారు. మాదక ద్రవ్యాల నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యత గుర్తించి నిర్దేశిత గడువు లోపల విచారణ పూర్తి చేసి, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని ఆదేశించారు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన/ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. వైట్ కాలర్ నేరాలైన మోసం, అధికార దుర్వినియోగం వంటి నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అరెస్టులను పూర్తి చేయాలి. నిందితులపై నిరంతర నిఘా పెట్టి, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. పల్నాడు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలన్నారు. వేగ నియంత్రకాలు, ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతి రోజు దాడులు నిర్వహించాలని సూచించారు. రౌడీలు, సస్పెక్ట్ లు, పాత నేరస్తుల కదలికలపై, వారి ప్రవర్తనపై నిఘా ఉంచాలన్నారు. కోర్టులలో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పి, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలని, సాక్షులు నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇప్పించాలని సూచించారు. పోలీస్ అధికారులు, దర్యాప్తు బృందాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించి, నేర నియంత్రణ, దర్యాప్తు సందర్భంగా ప్రజల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. జిల్లా నేర నియంత్రణ కొరకు ఎల్లప్పుడూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పించాలని సమావేశం ముగింపు సందర్భంగా అదనపు ఎస్పీ సంతోష్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు, సీ.ఐలు పాల్గొన్నారు.

## చర్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట మార్చి 26 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలోని చర్చి శంకుస్థాపన కార్యక్రమానికి పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. గురువారం గ్రామంలోని మాలపల్లెలో చర్చి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం సంతోషం అన్నారు. తొలిత వైఎస్ఆర్సిపి నాయకులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, పూలదండలు



శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ అప్పిరెడ్డి ,మూరె రవీంద్రారెడ్డి, యజురెడ్డి , సర్పంచ్ కుందా చిన్నా అన్నవరపు కిషోర్ ,చంటి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

## బ్రాహ్మణ సేవాసమితి సత్రం కరపత్రాలు ఆవిష్కరణ

**వినుకొండ, మార్చి26, ప్రభాతవార్త:** శ్రీ మద మంచిపాటి వీరాంజనేయస్వామి దేవస్థానం వద్ద బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలోని బ్రాహ్మణ అధిక సంఖ్యలో పాల్గొని మదమంచిపాటి వీరాంజనేయస్వామి బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడే బ్రాహ్మణ సత్రంలో



సత్రంకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక కొండ ఘాట్ రోడ్ వద్ద నిర్మాణం జరుగుతున్న బ్రాహ్మణ భవన్ నందు జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ తెదేపా నాయకులు, 4వార్డు కౌన్సిలర్ పి.వి సురేష్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీ జరుగబోయే శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి తిరునాళ్ళ మహోత్సవంలో నియోజక వర్గంలోని బ్రాహ్మణ బంధువులు ఐకమత్యం తోటి జరిగే పూజలు, హోమాలు, ఆకు పూజలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, సీనియర్ తెదేపా నాయకులు గాలి వెంకటరమణ రావు, మంత్రిరాజు సత్యనారాయణ, భువనగిరి సుబ్రహ్మణ్యం, భాగవతుల రవికుమార్, చింతల చెరువు రఘు, దేవలపల్లి చంద్రశేఖర్ శర్మ పాల్గొన్నారు.

## ఏఐటియుసి జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

**వినుకొండ, మార్చి26, ప్రభాతవార్త:** ఏఐటియుసి పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు స్థానిక కార్యాలయంలో కరపత్రాలు



ఆవిష్కరించారు. ఈ నెల 31న నర్సరావుపేట ఎన్‌జీవో హోం నందు ఈ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27-3Pg8exHMNWJQE 8 VJA_27-3Pg8exHMNWJQE.qxd 26/Mar/26 11:56 PM Page 1



# వైభవంగా కొనసాగుతున్న పుష్పార్చనలు



పుష్పార్చనలందుకుంటున్న దుర్గమ్మవారు

ఇంద్రకీలాద్రి, మార్చి 26, ప్రభాతవార్త: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎనిమిదవ రోజు పుష్పార్చన అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిపారు. లోకపావని దుర్గామాతను ఆ సంపంగి, చామంతి ఇతర సుగంధభరిత పుష్పాలతో వేద మంత్రోచ్ఛారణలతో జరిగిన ఈ పూజలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వి.కె. సీనా నాయక్, అలాగే ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. మైలవరంకు చెందిన మల్లెపూల మార్కెట్ రైతాంగ కమిటీ సమన్వయకర్త ఇంద్రకీలాద్రి రిటైర్డ్ డ్రైవర్ రాఘవయ్య ఆధ్వర్యంలో దుర్గమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష మల్లెపూలను (లక్ష పువ్వులు) భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

**17ఏళ్లుగా పుష్పార్చనకు పూల విరాళం:** జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి పట్ల అచంచలమైన భక్తితో, గత 17 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి ఏటా పుష్పార్చన నిమిత్తం పూలను విరాళంగా అందజేస్తున్న విజయవాడకు చెందిన న్యాయవాది వేంకటేశ్వరరావుకి ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా లభించాలని చైర్మన్, ఇఓ, ఆలయాధికారులు ఆకాంక్షించారు.

**నిత్యాన్నదానమునకు విరాళం:** నిత్యాన్నదాన పథకానికి కోనసీమ జిల్లా వాడపల్లికి చెందిన కొప్పుల దుర్గా రూ.1,01,116 విరాళంగా అధికారులకు అందించారు.

**ఇద్దరు అర్చకుల సస్పెన్షన్:** దుర్గమ్మవారి ఆలయంలో ఇద్దరు అర్చకులు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వున్నందుకు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దేవస్థానం విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అర్చకులను విధులు నుండి సస్పెండ్ చేసినట్లు ఆలయ ఇఓ శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం రాత్రి శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయం 3వ షిఫ్ట్‌లో ఉండవలసిన ఉప ప్రధాన అర్చకులు పి. శ్రీనివాసశర్మ, పరిచారక కె.నాగరాజు కూడా విధుల్లో లేనట్లు ఆ సమయంలో మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఆకస్మికంగా తనికీ చేసిన ఇఓ గుర్తించి ఇరువురుని విధులు నుండి తాత్కాలికంగా తొలగించినట్లు తెలిపారు. వారికి కేటాయించిన విధుల్లో సిబ్బంది కచ్చితంగా ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఈవో పేర్కొన్నారు.

**క్షేత్ర పాలక హనుమకు ప్రత్యేక పూజలు:** ఇంద్రకీలాద్రి పై వసంత నవరాత్రుల్లో భాగంగా చైత్ర శుద్ధ అష్టమిని పురస్కరించుకొని గురువారం ఉదయం 6 గంటలకు శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయం ముందు రావి చెట్టు వద్ద గల ఇంద్రకీలాద్రి స్థిత క్షేత్రపాలక శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకం మరియు నాగవల్లీ దళార్చన వైభవంగా జరిగింది. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ఇఓ వీకే శీనానాయక్ వైదిక క్రతువులో పాల్గొన్నారు. ఘాట్ రోడ్ ఆంజనేయస్వామి వారికి, అమ్మవారి పాత మెట్లు వద్ద కొలువైయున్న ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. దుర్గమ్మవారిని మంత్రి అచ్చెన్నాయుడు గురువారం దర్శించుకున్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.



దుర్గమ్మవారి పూజలకు పుష్పాలను తీసుకెళుతున్న ఇఓ, చైర్మన్ తదితరులు

**దుర్గమ్మ ఆలయ మాస్టర్ ప్లాన్‌కు అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ సూచనలు:** ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మికత, ఆహ్లాదం మరియు అభివృద్ధిల అద్భుత మేలుకలయికగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం మేరకు అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారధి భాస్కర్ ఆదేశాలతో ఒక ప్రత్యేక నిపుణుల బృందం గురువారం ఉదయం ఇంద్రకీలాద్రిని సందర్శించింది. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ కన్హా శాంతివనం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నిపుణులు డా రమాకాంత, శరవణన్, శరత్ లతో పాటు అమరావతి అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్ ఈ బృందంలో ఉన్నారు. ఆలయ ఇఓ శీనా నాయక్‌తో కలిసి నిపుణుల బృందం కింది ప్రాంతాల్లో పచ్చదనం పెంపుదలకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసింది. శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాలు. కనకదుర్గ నగర్ నుండి మహా మండపం వరకు ఉన్న మార్గం. ఘాట్ రోడ్ రిటైనింగ్ వాల్ నుండి ప్రధాన ఆలయం వరకు. ఘాట్ రోడ్ దిగువ ప్రాంతం మరియు మౌనస్వామి ఆలయం వెనుక భాగం పరిశీలన చేశారు. ఇఓ దేవస్థానం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను బృందానికి వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా నిపుణుల బృందం తమ సూచనలను అందజేయనుంది.



# రైతన్నల సంక్షేమమే లక్ష్యం

- మరింత అంకితభావంతో పనిచేస్తా: మంత్రి అచ్చెన్నాయుడు
- సచివాలయంలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో మంత్రి అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రి లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన యువనేత నారా లోకేష్, మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# తెలుగు ప్రజల ప్రతిబింబం పొట్టి శ్రీరాములు

## - సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ కె.నారాయణ

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ప్రతిబింబంగా నిలుస్తారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ కె.నారాయణ అన్నారు. ఆయన త్యాగం మరువలేనిదని, తెలుగు జాతి ఉన్నంతకాలం పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా ఉంటారని ఆయన అన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావుతో కలిసి నారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే కేవలం విగ్రహ నిర్మాణానికి పరిమితం కాకుండా దాతల సహకారంతో విగ్రహ నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రత్యక్షంగా తీసుకోవాలని నారాయణ సూచించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ దుండి రాకేష్, సిపిఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నాయకులు పచ్చల సాంబశివరావు, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరావు, మంగళగిరి మండల సిపిఐ కార్యదర్శి జాలాది జాన్బాబు, తాడేపల్లి మండల కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఎఐటియుసి నాయకులు బెజవాడ యాకోబు, సిపిఐ నాయకులు గుంటుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు మాజీ కార్పొరేటర్ బాబు, ఇంజనీర్ విష్ణు, పల్లం సత్యనారాయణ, వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహనికి నివాళిని అర్పిస్తున్న సిపిఐ నారాయణ

# హజ్ యాత్రకు 2005మంది ఎంపిక

విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త : పవిత్ర హజ్ యాత్రకు రాష్ట్రం నుండి 2005మంది వెళ్ళనున్నట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి చిత్తూరి శ్రీధర్ తెలిపారు. విజయవాడ గురునానక్ కాలనీలోని ఫ్రైడ్ మాధవ్ హోటల్‌లో గురువారం హజ్‌యాత్ర సన్నద్ధతపై (కన్వర్జెన్స్) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈఏడాది రాష్ట్రం నుండి 2005మంది హజ్‌యాత్రకు వెళుతుండగా, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 335మంది, హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి 1134 మంది, బెంగుళూరు-515, చెన్నై-14, ముంబై-05, డిల్లీ నుండి ఇద్దరు వెళుతున్నట్లు చెప్పారు. ఈఏడాది హజ్‌యాత్రకు 335మంది యాత్రికులు ఎంపిక కాగా ఎంపికయిన వారిలో 169మంది పురుషులు, 166మంది మహిళలు ఉన్నట్లు వివరించారు. హజ్ యాత్రికులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు అందరూ సమిష్టిగా పనిచేసి యాత్రికులకు సుఖవంతమైన ప్రయాణానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో సమన్వయం కోసం రాష్ట్రహజ్ కమిటీ జిల్లా యంత్రాంగం, విమానాశ్రయ అధికారులు, పోలీస్, వైద్యవిభాగాలు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. హజ్‌కమిటీ చైర్మన్ షేక్ హసన్‌బాషా మాట్లాడుతూ 18, 19 తేదీల్లో సౌదీ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలు తొలిసారి గన్నవరం నుండి హజ్ యాత్రికులతో బయలుదేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సిఇఓ గౌస్‌పీర్, అడిషనల్ డిసిపి ఎన్‌విఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రహజ్ కమిటీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమీషనర్ శ్రీధర్

# గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. మంత్రి డిఎస్‌బివి స్వామి సచివాలయంలో ఈ ఫలితాలు విడుదల చేశారు. ఐదో తరగతి, ఇంటర్‌తో పాటు 6, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రవేశ పరీక్షకు 1,15,313 మంది విద్యార్థుల దరఖాస్తు చేసుకోగా 88.27శాతం ఉత్తీర్ణత సాధించారు. కూటమి పాలనలో గురుకులాలు విద్యార్థుల బంగారు భవితకు నిలయాలుగా మారాయని మంత్రి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాల్లో విద్యా బోధన, సౌకర్యాలు కల్పించామని, గురుకులాల్లో విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని మంత్రి డిఎస్‌బివి స్వామి తెలిపారు.

# నేటి నుండి విజయవాడలో ఐజెయు ప్లీనరీ

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయూ) 11వ ప్లీనరీ సమావేశాలు శుక్రవారం నుండి మూడురోజుల పాటు విజయవాడలో జరగనున్నాయి. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఈసమావేశాల్లో రెండవరోజైన ఈనెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరుకానున్నట్లు ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు తెలిపారు. ఈసమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న ఐజెయు నాయకులు, సభ్యులు సుమారు 350మంది హాజరవుతారని చెప్పారు. మూడురోజులపాటు జరిగే ఈసమావేశాలను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

# అంతర జిల్లాల దొంగ అరెస్ట్

## రూ.3.50 లక్షల నగదు, 304గ్రాముల వెండి రికవరీ

విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 80కిపైగా దొంగతనాలకు పాల్పడిన అంతరజిల్లాల దొంగను విజయవాడ సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం విజయవాడ వన్‌టౌన్ తారాపేట చర్చి వద్ద సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ యం.కిషోర్‌బాబు ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈనేపధ్యంలో ఓవ్యక్తి బైక్‌పై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అప్రమత్తమైన పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు జిల్లాల్లో 80కిపైగా దొంగతాల కేసులో ముద్దాయిగా నిర్ధారించారు. పట్టుబడిన వ్యక్తి మచిలీపట్నంకు సమీపంలోని మేకలవారిపాలెం గ్రామానికి చెందిన ఆరెపల్లి దుర్గారావుగా గుర్తించారు. నిందితుడి వద్ద నుండి రూ.3.50లక్షల నగదు, ఒక ద్విచక్రవాహనం, 304గ్రాముల వెండి వస్తువులు రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేస్తాడని చెప్పారు. నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచారు. దొంగను పట్టుకున్న పోలీసు అధికారులను సిపి రాజశేఖరబాబు అభినందించారు.

# ఆన్‌లైన్ గేమింగ్ చట్టబద్దత, నేర గుర్తింపుపై సిఐడి అధికారులకు కార్యశాల

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నేరపరిశోధన విభాగం తన అధికారుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరియు దర్యాప్తు సామర్థ్యాలను పెంపొందించేందుకు నిరంతరం శిక్షణా కార్యక్రమాలు, సదస్సులను నిర్వహిస్తోంది. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆన్‌లైన్ గేమింగ్ చట్టబద్ధత పై ఒక వర్క్‌షాప్‌ను మంగళగిరిలోని సిఐడి ప్రధాన కార్యాలయం, 1వ అంతస్తు, కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణను న్యాయవాది మరియు పబ్లిక్ పాలసీ నిపుణుడు అయిన రాజారాం సూర్యనారాయణన్ అందించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ల నుండి సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు సుమారు 50 మంది సిఐడి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎపి సిఐడి డైరెక్టర్ జనరల్ అయిన డాక్టర్ రవి శంకర్ అయ్యనార్ అధ్యక్షత వహించారు. బెట్టింగ్‌కు సంబంధించిన నేరాలు మరియు సైబర్ ఆధారిత నేరాలలో వేగంగా మారుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొవ డానికి సామర్థ్య నిర్మాణ, నిరంతర శిక్షణ ఎంత ముఖ్యమో ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో క్రింద ఉదాహరించబడిన సీనియర్ ఐపీఎస్ అధికారులు ఆర్.గంగాధర్, పి.పరమేశ్వర్ రెడ్డి, (న్యాయ విభాగం ఎస్.శ్రీధర్, ఎస్.వి.శ్రీధర్‌రావు విభాగం) చక్రవర్తి, (మాదకద్రవ్యాల విభాగం) కె.ఈశ్వర్ రావు, డాక్టర్ కె.వి. శ్రీనివాసరావు పాల్గొని పలు అంశాలపై అధికారులకు మార్గదర్శనం చేశారు. రాజారాం సూర్యనారాయణన్ ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌ను నియంత్రించే చట్టబద్ధమైన వ్యవస్థ, అమలు విధానాలు, సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనలు, క్రిప్టోకు సంబంధించిన అంశాలు, క్రిప్టో-బెట్టింగ్ లావాదేవీల మార్గాలు, ఆధునిక అమలుకు అవసరమైన సాంకేతిక పరికరాల వినియోగం వంటి పలు కీలక అంశాలను విస్తృతంగా వివరించారు. ఆయన ఉపన్యాసం భారతదేశంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను ఎదుర్కొనే విషయంలో అధికారుల అవగాహనను పెంపొందించడంతో పాటు విలువైన మార్గదర్శకత్వాన్ని అందించింది.

# అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం... చంద్రబాబు ఆడుతున్న డ్రామా



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తుండటాన్ని వైసిపి తీవ్రంగా తప్పుబట్టింది. ఈ పరిణామాలపై ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం అనేది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు ఆడుతున్న డ్రామా అని ఆయన అభివర్ణించారు. కేవలం అసెంబ్లీని మాత్రమే ఎందుకు సమావేశపరుస్తున్నారని, మండలిని ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు. రాజధానిని ఒక శాశ్వత కామధేనువుగా మార్చుకుని చంద్రబాబు అక్కడ అవినీతి యజ్ఞం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో టెండర్లు ఖరారైన పనులకు మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడం, డిజైన్ల పేరుతో రూ.400 కోట్లు ఖర్చు చేయడం వెనుక పెద్ద గూడుపుఠాణి ఉందని ఆరోపించారు. జగన్ ఎప్పుడూ అమరావతికి వ్యతిరేకం కాదని, అందుకే అధికారంలోకి రాకముందే అక్కడ ఇల్లు కట్టుకున్నారని గుర్తు చేశారు. తాము ప్రశ్నిస్తోంది కేవలం అక్కడ జరుగుతున్న దోపిడీ, పారదర్శకత లేని పనుల గురించేనని అన్నారు. రాజధాని కనెక్టివిటీ కోసం వెస్ట్ బైపాస్ వంటి పనులను వైసిపి హయాంలోనే పూర్తి చేశామని, కానీ ఇప్పుడు చంద్రబాబు కేవలం అప్పులు తెచ్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల రూపంలో కమీషన్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా, కేవలం తన సొంత ఇంటి నిర్మాణాన్ని మాత్రమే జోరుగా సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి పేరుతో రాష్ట్ర భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్నారని, ప్రజల సొమ్మును పీల్చి పిప్పి చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# భార్యను కారుతో తొక్కించి చంపిన భర్త!

**కాలాబురాగి (కర్ణాటక) మార్చి 26:** కట్టుకున్న భార్యను ఓ భర్త అత్యంత కిరాతకంగా హతమార్చాడు. నడిరోడ్డుపై జుట్టు పట్టుకుని కొట్టి, ఆ తర్వాత కారుతో తొక్కి చంపేసిన అమానవీయ ఘటన కలబురగి జిల్లాలో గురువారం జరిగింది. సీసీటీవీలో రికార్డయిన ఈ దృశ్యాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. మహారాష్ట్రలోని బరామతికి చెందిన అక్షయ్, షైలా (28) దంపతులు. వీరికి నాలుగేళ్ల క్రితం వివాహమైంది. గురువారం ఉదయం వారు పుణ్యక్షేత్రమైన గణగాపుర వెళ్లేందుకు మారుతి ఎర్టిగా కారులో బయలుదేరారు. కలబురగి సమీపంలోని బల్లుర్గా గ్రామ శివార్లలోకి రాగానే ఉదయం 11 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ మొదలైంది. దీంతో ఆగ్రహానికి గురైన అక్షయ్, భార్య షైలాను కారులోంచి బయటకు తోసేశాడు. అనంతరం ఆమె జుట్టు పట్టుకుని నడిరోడ్డుపైనే విచక్షణారహితంగా కొట్టాడు. షైలా కేకలు వేయడంతో అటుగా వెళుతున్న వారు జోక్యం చేసుకుని అక్షయ్‌ను అడ్డుకున్నారు. ఆమెను తిరిగి కారులో ఎక్కించారు. కాసేపటికే అక్షయ్ కారును సమీపంలోని ఓ పొలం వైపు మళ్లించాడు. అక్కడ మళ్లీ షైలాను బయటకు నెట్టి, ఆమెపై నుంచి కారును నడిపి అతి దారుణంగా చంపేశాడు. భార్య షైలాకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే అక్షయ్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కలబురగి ఎస్పీ అద్దూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, నిందితుడిని అరెస్ట్ చేశాం. అన్ని కోణాల్లోనూ కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోలీసులు అక్షయ్‌పై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# క్లాస్‌రూమ్‌లోనే విద్యార్థినికి ప్రపోజ్‌చేసిన ప్రొఫెసర్ చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**బెంగళూరు, మార్చి 26:** బాధ్యతాయుతమైన ప్రొఫెసర్ హోదాలో ఉన్న ఒక వ్యక్తి నీచంగా ప్రవర్తించాడు. క్లాస్ రూంలోనే అంతరి ముందు విద్యార్థినికి లవ్ ప్రపోజ్ చేశాడు. ఈ ఘటన కర్ణాటకలోని తుమకూరులో ఉన్న శ్రీ సిద్ధార్థ వైద్య కళాశాలలో జరిగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ అబ్దుల్ విద్యార్థినికి ప్రపోజ్ చేయడం ఉద్రిక్తతల్ని పెంచింది. దీంతో ఆగ్రహించిన స్టూడెంట్స్ ప్రొఫెసర్‌పై దాడి చేశారు. ఈ కాలేజీ కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వరకు చెందినది. ఈ ఘటన వైరల్ కావడంతో ప్రొఫెసర్‌ను కాలేజీ యాజమాన్యం సస్పెండ్ చేసింది. వైరల్ అవుతున్న వీడియోలో మీ బ్యాచ్ చూపిస్తున్న అపారమైన ప్రేమను నేను తట్టుకోలేకపోయాను, మరియు మీ బ్యాచ్‌లోని అత్యంత ముఖ్యమైన అమ్మాయిలలో ఒకరికి నేను ప్రపోజ్ చేయాలనుకుంటున్నాను మరియు నేను మొత్తం బ్యాచ్‌కు చాక్లెట్లు పంచుతాను అంటూ, సదరు అమ్మాయి ఐలవ్ యూ అని చెప్పాడు. ఈ ఘటన తర్వాత షాక్‌కు గురైన విద్యార్థిని ప్రొఫెసర్‌ను నిలదీసింది. స్టూడెంట్ తనను ప్రేమిస్తోందని, దానికి రుజువులు ఉన్నాయని ప్రొఫెసర్ చెప్పడం కొసమెరుపు. నువ్వు నాకు ఐలవ్ యూ చెప్పావు. దీనికి సీసీటీవీ ఫుటేజ్ రుజువులు ఉన్నాయ్యి అని ప్రొఫెసర్ విద్యార్థినితో అన్నాడు. దీని తర్వాత విద్యార్థిని తన చెప్పుతో ప్రొఫెసర్‌ను కొడుతున్న వీడియో వైరల్‌గా మారింది. క్యాంపస్‌లో వెంబడించి మరీ విద్యార్థులు దాడి చేశారు. ఈ ఘటనలో అబ్దుల్‌ను సస్పెండ్ చేయగా, దీనిపై విచారణ జరుగుతోంది.



# మహిళా పారిశ్రామికవేత్తలకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రోత్సాహం

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహిళా పారిశ్రామిక వేత్తలకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ తోడ్పాటునందించేందుకు యంఒయు కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా ఎలీప్, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ల మధ్య పరస్పర అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. గత రెండురోజులుగా విజయవాడలోని సిద్దార్ధ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో జరిగిన మహిళాపారిశ్రామిక వేత్తల సమావేశం, ఉత్పత్తుల ప్రదర్శనలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ జి.కృష్ణన్, ఎలీప్ అధ్యక్షురాలు రమాదేవిలు ఒప్పందాలపై సంతకాలు చేసారు. ఈ ఒప ్పందం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించటంతోపాటు, వారికి వృత్తిశిక్షణ ఇవ్వటంతోపాటు, మర్కెటింగ్ పై శిక్షణాకార్యక్రమాలు నిర్వహించి, మార్కెట్ అవకాశాలు కల్పించనున్నారు. వర్క్‌షాప్‌లు, హాకథాన్‌లు, స్టార్టప్ ట్రైనింగ్ కార్యక్రమాలు ఇరువరూ సంయుక్తంగా నిర్వహించనున్నారు. మహిళాపారిశ్రామికవేత్తల ఉత్పత్తుల ప్రదర్శనలు, వారిని ప్రోత్సహించేందుకు అవార్డులు, నెట్‌వర్కింగ్ అవకాశాలను పెంపొందించటంలో ఈబాగస్వామ్యంలో బాగంగా ఉంటుంది.




# ఆర్‌కామ్ మాజీ డైరెక్టర్ల ఇళ్లల్లో సిబిఐ సోదాలు

## ఎస్‌బిఐని రూ.114.98 కోట్ల మోసం అభియోగాలపై దర్యాప్తు

**న్యూఢిల్లీ, మార్చి 29:** రిలయన్స్ టెలికామ్‌కు సంబంధించిన ఇద్దరు మాజీ డైరెక్టర్ల నివాసాలపై కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. వారిద్దరిపైనా రూ.114.98 కోట్లమేర బ్యాంకులోను మోసం కేసు నమోదయింది. రిలయన్స్ టెలికామ్ ఆనాటి డైరెక్టర్ సతీష్ సేథ్, గౌతమ్ బి దోషి, మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు నమోదు చేసారు. ఐపిసి పరిధిలో నేరపూరిత అనైతిక నియమావళి, అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టం 1998 ప్రకారం కేసులు నమోదు చేసారు. భారతీయ స్టేట్‌బ్యాంకును వీరు మోసం చేసారని బ్యాంకు ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఈ దర్యాప్తు కొనసాగుతోంది. బ్యాంకుకు వీరు అనుసరించిన అవకతవకల కారణంగా 114.98 కోట్ల నష్టం వాటిల్లిందని ఉద్దేశ్య పూర్వకంగానే నష్టం వాటిల్లేలాచేసారని సిబిఐ వెల్లడించింది. రిలయన్స్ టెలికామ్ సంస్థకు ఆనాడు 11 బ్యాంకుల కూటమి కలిసి వచ్చిన రూ.735 కోట్ల రుణంలో ఎస్‌బిఐ కూడా ఉంది. ఈకేసు పరిధిలోనే ఎస్‌బిఐకి 114.98 కోట్ల నష్టం వచ్చిందని అందుకు సంస్థతోపాటు ఆనాటి డైరెక్టర్లు కూడా బాధ్యులేనని తేల్చింది. దీనితో సతీష్ సేత్, గౌతమ్ బి దోషిల నివాసాల్లోకూడా గురువారం సోదాలు నిర్వహించింది. ఆకస్మిక దాడుల్లో రిలయన్స్ టెలికామ్ కార్యాలయం, డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాల్లో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. రిలయన్స్ గ్రూప్‌కు లింక్ అయి ఉన్న అనుబంధ కంపెనీల్లో జరిగిన అవకతవకలపైనే దర్యాప్తులు సాగుతున్నాయి. అనిల్ అంబానిని సిబిఐ కొన్ని గంటలపాటు విచారణ చేసింది. రూ.2929 కోట్ల మోసానికి సంబంధించి సిబిఐ దాడులు చేస్తోంది.

# దేశంలో చమురు కొరతలేదు

## 60 రోజులకు సరిపడా నిల్వలు
### అసత్య ప్రచారంవల్లే ప్రజల్లో ఆందోళన

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో చమురు కొరత లేదని కేంద్రం ప్రకటించింది. 60 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని, ప్రజల్లో ఆందోళన అవసరం లేదని కేంద్రం తెలిపింది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీకి ఎలాంటి కొరతా లేదని కేంద్ర పెట్రోలియం, చమురు మంత్రిత్వశాఖ గురువారం వెల్లడించింది. చమురు సరఫరా లేదంటూ జరుగుతున్నది ఉద్దేశపూర్వక ప్రచారమే అని, ఈ ప్రచారం వల్లే వినియోగదారులు ఆందోళనతో ఎక్కువ కొనుగోళ్లకు పాల్పడుతున్నారని తేల్చింది. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినంత చమురు ఉందని, సాధారణంగానే సరఫరా కొనసాగుతోందని కేంద్రం తెలిపింది. ఎక్కడా, ఎలాంటి ఇబ్బంది లేదని, ధరలు కూడా ఎప్పట్లాగే ఉన్నాయని పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వినియోగదారులు పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కడుతున్న సంగతి తెలిసిందే. పెట్రోల్ సరఫరా లేదని జరుగుతున్న ప్రచారంతో జనాలు బంకుల వద్ద బారులు తీరుతున్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎలాంటి చమురు కొరతా లేదని కేంద్రం తెలిపింది. పెట్రో ఉత్పత్తుల్లో ఇండియా ఐదో స్థానంలో ఉంది. అలాగే, ఆయిల్ రిఫైనరీలో ఇండియా నాలుగో స్థానంలో ఉంది. దేశంలో చమురు తగినంత ఉందని, అలాగే పెట్రో ఉత్పత్తుల్ని 150 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని కూడా కేంద్రం తెలిపింది. దేశంలోని ప్రతి రిఫైనరి 100శాతం పని చేస్తోందని, ఇండియాలోని కంపెనీలు 60రోజులకు సరిపడా క్రూడాయిల్ నిల్వలతో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. సరఫరాలో ఎలాంటి లోటూ లేదని, వ్యూహాత్మకనిల్వలతో కలిపి 74రోజులకు సరిపడా చమురు నిల్వలున్నట్లు ప్రకటించింది. 60 రోజులకు సరిపడా నిల్వలుండగా, యుద్ధం ప్రారంభమై 27 రోజులు మాత్రమే అవుతుందని తెలిపింది. ప్రపంచంలో ఎలాంటి పరిణామం ఎదురైనా ప్రతి పౌరుడికి రెండునెలలకు సరిపడా చమురు దేశంలో అందుబాటులో ఉంటుందని చెప్పింది. దేశీయంగా ఎల్పీజీనిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఇక్కడికంపెనీల్లో ఉత్పత్తి కూడా పెంచామని పేర్కొంది. ఇప్పటికే అనేక దేశాల నుంచి కార్గోలద్వారా చమురుదేశానికి రానున్నట్లు తెలిపింది.

**'ఎల్పీజీ ఛార్జిలు వసూలుచేస్తే కఠిన చర్యలు'**

హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగదారుల నుంచి ఎల్పీజీ ఛార్జెస్ లేదా గ్యాస్ ఛార్జెస్ పేరిట అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రస్తుతం దేశంలో ఎల్పీజీ కొరత వేధిస్తున్న సంగతి తెలిసిందే. బహిరంగ మార్కెట్లో ఎల్పీజీ సిలిండర్ దొరకడం లేదు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. అందులోనూ హోటళ్లు, రెస్టారెంట్ల వ్యాపారానికి ఇబ్బందిగా మారింది. దీంతో చాలా మంది ఎక్కువ ధర పెట్టి బ్లాక్‌లో సిలిండర్లు కొంటున్నారు. ఈ ధరను ఇప్పుడు హోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారులపై మోపుతున్నాయి. ఫుడ్ బిల్లులో ఐటమ్స్ ధరలు,



జీఎస్టీతోపాటు ఎల్పీజీ ఛార్జెస్ కూడా వసూలు చేస్తున్నాయి. కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లలో ఎల్పీజీ ఛార్జెస్, గ్యాస్ ఛార్జెస్, ఫ్యుయెల్ కాస్ట్ రికవరీ అంటూ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. దీంతో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఇకపై ఇలా ఎల్పీజీ




ఛార్జీలు, ఫ్యుయెల్ ఛార్జీలు వసూలు చేయకూడదని రెస్టారెంట్లు, హోటళ్లను సీసీపీఏ (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) హెచ్చరించింది. వీటికి చట్టబద్ధమైన అనుమతి లేదని, అలా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మెనూలో ఆహార పదార్థాలకు ఏ ధర ఉంటుందో అది మాత్రమే చెల్లించాలి. ట్యాక్సులు మాత్రం అదనం. ఒకవేళ వేరే ఛార్జీలు వసూలు చేస్తే వాటికి జరిమానా విధించే వీలుంది.

## పశ్చిమాసియా సంక్షోభంపై నేడు సిఎంలతో ప్రధాని మోడీ భేటీ
### గ్యాస్, చమురు సరఫరాపై చర్చించే అవకాశం



**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో ప్రపంచ దేశాలు గ్యాస్, చమురు సరఫరా నిలిచిపోయింది. భారత్‌తో సహా పలు దేశాల్లో తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. భారత్‌లో సైతం గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత కనిపిస్తోంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కానున్నారు. పశ్చిమాసియా పరిస్థితుల తోపాటు దేశంలో నెలకొన్న తాజా పరిస్థితుల పైనా సిఎంలతో నేరుగా ప్రధాని మోడీ మాట్లాడనున్నారు. రాష్ట్రాల స్థాయి సన్నద్ధత, ప్రతిస్పందన వ్యూహాలను సమీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రులతో సమావేశంకానున్నారు. 'టీమ్ ఇండియా' విధానం కింద సమన్వయం, ఉభయతారక అంశాలపై ఈ చర్చలో ప్రధానంగా దృష్టి సారించే అవకాశ ముంది.

అయితే ఈ సమావేశంలో ప్రధాని మోడీ ఏం మాట్లాడనున్నారనేది ఉత్కంఠగా మారింది. కాగా. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులతో దేశంలో ఇంధన కొరత నెలకొందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని, దేశ ప్రజలు ఏ సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## పెట్రోల్ ధరలు పెంచిన 'నయారా'
### లీటర్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 పెంపు
### ప్రైవేటు చమురు సంస్థపై సోషల్ మీడియాలో విమర్శలు




**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో చమురు మంట రగులుతోంది. దేశీయంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా కొరత నెలకొంది. దీంతో ప్రపంచ దేశాలతోపాటు దేశీయంగా కొన్ని రకాల పెట్రోల్ ధరలను ఇటీవల ప్రభుత్వరంగ చమురు సంస్థలు ధరలు పెంచాయి. తాజాగా, ప్రైవేటు చమురు సంస్థ 'నయారా ఎనర్జీ' పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5లు, డీజిల్‌పై రూ.3 పెంచింది. తక్షణమే కొత్త ధరలు అమల్లోకి వచ్చాయని నయారా ఎనర్జీ వర్గాలు వెల్లడించాయి. నయారా సంవత్సరానికి 20 మిలియన్ టన్నుల సామర్థ్యంతో భారతదేశపు రెండవ అతిపెద్ద సింగిల్- సైట్ రిఫైనరీ అయిన వడినార్ ఆయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా 6,500కు పైగా పెట్రోల్ పంపులు ఉన్నాయి. గత యేడాది 4,50,000 టన్నుల పాలీప్రొపిలీన్‌ప్లాంట్‌తో పెట్రోకెమికల్స్ రంగంలోకి ప్రవేశించింది. అంతర్జాతీయ మార్కెట్లో యుద్ధానికి ముందుబ్యారెల్‌కు 90 డాలర్లకు లభించిన ముడిచమురు, ఇప్పుడు 160 డాలర్లకు చేరింది. ఈ పరిణామాల క్రమంలో భారత్‌లోనూ పెట్రోల్, డీజెల్ ధరలు పెరిగాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఆహార నాణ్యతపై ప్రయాణికుడి ఫిర్యాదు
## ఐఆర్‌సిటిసికి రూ.10 లక్షల జరిమానా



**పాట్నా, మార్చి 26:** ఒక ప్రయాణికుడి ఫిర్యాదు నేపథ్యంలో, రైల్వే మంత్రిత్వ శాఖ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)పై రూ. 10 లక్షల జరిమానా విధించింది. ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో అందించిన ఆహార నాణ్యతపై ఒక ప్రయాణికుడు చేసిన ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన ఇండియన్ రైల్వేస్ ఐఆర్‌సీటీసీపై భారీ జరిమానా విధించింది. రితేశ్ కుమార్ ఈనెల 15న పాట్నా టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించారు. ఆ సమయంలో తమకు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు రావడంతో ఆయన మేనేజర్‌ను పిలిచి ఫిర్యాదు చేశారు. రైలు సిబ్బంది ఆ భోజనాన్ని పరిశీలించారు. రితేశ్ ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించడంతో పాటు, సంబంధిత కేటరింగ్ సర్వీస్ ప్రొవైడర్‌పై రూ.50 లక్షల జరిమానా విధించింది. అలాగే కాంట్రాక్టును రద్దు చేసినట్లు తెలిపింది. ప్రయాణికుల భద్రత, నాణ్యతే తమ ప్రధాన ప్రాధాన్యతలని ఇండియన్ రైల్వేస్ స్పష్టం చేసింది. కాగా, ఇండియన్ రైల్వేస్ తన రైళ్లలో ప్రతి సంవత్సరం దాదాపు 58 కోట్ల భోజనాలను అందిస్తోందని, అధిక ఛార్జీలకు సంబంధించిన ఫిర్యాదులతో సహా, ఫిర్యాదులు సగటున 0.0008 శాతం మాత్రమే ఉన్నాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

## రాజ్‌బరి జిల్లా పద్మానదిలో పడిన బస్సు
## 16 మంది మృతి, 20 మంది ఆచూకీ గల్లంతు



**ఢాకా, మార్చి 26:** బంగ్లాదేశ్‌లోని రాజ్‌బరి జిల్లాలో బస్సు ప్రమాదం జరిగింది. పద్మా నదిలో బస్సు పడిన ఘటనలో 16 మంది మృతిచెందారు. సుమారు 20 మంది వరకు ఆచూకీ లేరని తెలుస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ ఫ్రెరీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపు తప్పి బస్సు ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం సాయంత్రం 5.15 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. క్రేన్లసహాయంతో బస్సును నది నుంచి బయటకు తీశారు. ఆ బస్సులో సుమారు 14 మృతదేహాలు ఉన్నట్లు గుర్తించారు. గజ ఈతగాళ్లు ఓ ఇద్దరు మహిళలను రక్షించారు. ప్రతికూల వాతావరణంలో దాదాపు ఆరు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. మిలిటరీ, పోలీసు సహకారంతో అగ్నిమాపక, కోస్టుగార్డు డైవర్లు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఢాకాకు వెళ్తున్న ఆ బస్సులో సుమారు 40మంది ప్రయాణికులు ఉన్నట్లు భావిస్తున్నారు. దీంట్లో చాలా మంది పిల్లలు ఉన్నారు. ఈద్ సెలవులు ముగిసిన తర్వాత పిల్లలు మళ్లీరాజధానికి వెళ్తున్నట్లు అనుమాని స్తున్నారు. ఈ ఘటన పట్ల విచారణ చేపట్టాలని ప్రధాని తారిక్ రెహ్మాన్ ఆదేశించారు. సుమారు 11 మంది ప్రయాణికులు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారని పోలీసులు చెప్పారు.

## మంటల్లో పశ్చిమాసియా

### ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ నేవీ కమాండర్ మృతి



**టెహ్రాన్, మార్చి 26:** ఇజ్రాయెల్‌తో యుద్ధంలో వరుసగా అగ్రనాయకత్వాన్ని కోల్పోతున్న ఇరాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ ఎలైట్ నావెల్ ఫోర్స్ (నావికా దళం) చీఫ్ అలీరెజా తాంగ్సిరి మరణించాడు. తాము జరిపిన వైమానిక దాడుల్లో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ నావికా దళానికి నాయకత్వం వహిస్తున్న టాప్ కమాండర్ అలీరెజాను పోర్ట్ సిటీ అయిన బందర్ అబ్బాస్ వద్ద హతమార్చినట్లు ప్రకటించింది. అలీరెజా ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీలోని నావికా దళ విభాగానికి నాయకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం హార్ముజ్ జలసంధి మూసి ఉన్న సంగతి తెలిసిందే. అసలు ఇరాన్ జలసంధి మూసివేత నిర్ణయం తీసుకోవడానికి గల కారణం అలీరెజానే. అతడు మరణించాడని ఇజ్రాయెల్ ప్రకటించినప్పటికీ, ఇరాన్ మాత్రం దీనిపై ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. 2018 నుంచి అలీరెజా నావికాదళానికి నేతృత్వం వహిస్తున్నాడు. ఆయనను సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ నియమించాడు. ఇరాన్ నావికా దళ సామర్థ్యం పెంచడంలో అతడు కీలక పాత్ర పోషించాడు.

### పేట్రియాట్ క్షిపణులతో అమెరికా దాడులు



**పారిస్, మార్చి 26:** ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దళాలు దాడులకు కౌంటర్‌గా ఇరాన్ ప్రతిదాడులు ముమ్మరంచేసింది. ఆ దాడులను తిప్పికొట్టేందుకు అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు పాట్రియాట్ క్షిపణులను వాడుతున్నాయి. అయితే ఇరాన్‌తో యుద్ధం మొదలైన మొదటి అయిదు రోజుల్లోనే అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలు సుమారు 800 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను వాడినట్లు యురోపియన్ యూనియన్ రక్షణశాఖ మంత్రి ఆండ్రియస్ కుబిలియస్ తెలిపారు. ఇంటర్‌సెప్టార్లను అంతగా వాడారంటే ఆ సంఖ్యను ఉత్పత్తి చేయాలంటే అమెరికాకు ఒక్క ఏడాది కాలం పడుతుందని ఆయన అన్నారు. గణాంకాలను పరిశీలిస్తే ఈ అంశం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అమెరికా ప్రతి ఏడాది సగటును కేవలం 750 పాట్రియాట్ ఇంటర్‌సెప్టార్ క్షిపణులను మాత్రమే ఉత్పత్తి చేయగలదన్నారు.

### యుద్ధవిమానంపై ఇరాన్ దాడి..అంతాఫేక్: అమెరికా

**టెహ్రాన్,మార్చి 26:** అమెరికాకు చెందిన యుద్ధ విమానంపై దాడి చేశామని ఇరాన్ ప్రకటించి ఇందుకు సంబంధించి ఒక వీడియో విడుదల చేసింది. అదంతా ఫేక్ అని అమెరికా చెబుతోంది. తమ విమానం ఏదీ కూలలేదని అమెరికా అంటోంది. ఇరాన్ మీడియా కథనం ప్రకారం గల్ఫ్ దేశమైన ఒమన్ తీరంలో, చాబహార్ పోర్టు వద్ద అమెరికాకు చెందిన ఎఫ్18 యుద్ధ విమానంపై దాడి జరిగింది. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఈ దాడి చేసింది. తాము విజయవంతంగా అమెరికా యుద్ధ విమానాన్ని పేల్చేసామని ఇరాన్ ప్రకటించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ఈ వీడియోలో ఒక యుద్ధ విమానం గాల్లో ఎగురుతుండగా, ఏవో మిస్సైల్స్ వచ్చి విమానాన్ని ఢీకొన్నాయి. ఈ సమయంలో విమానంలోంచి పైలట్ ప్యారాచూట్ సాయంతో కిందకు దూకేశాడు. అయితే, అమెరికా యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ నెలలోనే అమెరికాకు చెందిన ఎఫ్15 యుద్ధ విమానంతోపాటు, ఎఫ్35 అనే మరో స్టీల్త్ జెట్‌ను కూడా పేల్చేసింది. అయితే, ఈ పేలుళ్లను అమెరికా కొట్టిపారేసింది.

### తుర్కియే చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడి



**ఇస్తాంబుల్, మార్చి 26:** తుర్కియేకి చెందిన భారీ చమురు ట్యాంకర్‌పై నల్ల సముద్రంలో డ్రోన్ దాడి జరగడం కలకలం రేపింది. ఇస్తాంబుల్ సమీపంలోని అత్యంత కీలకమైన బాస్పోరస్ జలసంధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు 10 లక్షల బ్యారెల్ల ముడి చమురుతో ప్రయాణిస్తున్న ఎం/టి ఆల్టురా అనే నౌకను ఓ గుర్తుతెలియని డ్రోన్ ఢీకొట్టింది. డ్రోన్ ఢీకొన్న వెంటనే నౌకలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన తుర్కియే రక్షణ దళాలు వేగంగా స్పందించి మంటలను ఆర్పివేశాయి. ఈ ఘటనలో ఎలాంటి చమురు లీకేజీ జరగలేదని అధికారులు తెలిపారు. ప్రపంచ వాణిజ్యం, చమురు రవాణాలో బాస్పోరస్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైన మార్గం. ఇక్కడ దాడి జరగడం అంతర్జాతీయ నౌకా యాన వర్గాల్లో ఆందోళన నింపింది. ఈ దాడికి ఇప్పటివరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించుకోలేదు.

### ఇరాన్ సుప్రీం లీడర్ పదవి ఆఫర్ చేస్తే వద్దన్నా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, అయితే తాను తిరస్కరించానని అన్నారు. దాదాపు నెల రోజులుగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు చర్చలు జరుగుతున్నాయని మరోసారి పునరుద్ఘా టించారు. ట్రంప్ వాదనలను టెహ్రాన్ ఇదివరకే ఖండించిన విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ నిధుల సేకరణ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ వింత వాదనను తెరపైకి తెచ్చారు. 'ఇరాన్ దేశానికి అధిపతిగా ఉండే ఉద్యోగం కన్నా తక్కువగా కోరుకునే పదవి మరొకటి లేదు. వారు నన్ను తదుపరి సుప్రీం లీడర్‌గా చేయాలనుకుంటున్నారు. కానీ నేను వద్దు, ధన్యవాదాలు అని చెప్పేశాను అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత నెలలో జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నాయకుడిగా ప్రకటించారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి మొజ్తబా బహిరంగంగా కనిపించలేదు. దాడుల్లో ఆయన గాయపడి ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌పై చేపట్టిన ఆపరేషన్‌ను సైనిక విధ్వంసంగా అభివర్ణించిన ట్రంప్, యుద్ధంలో అమెరికా ఘనవిజయం సాధించిందని మరోసారి ప్రకటించారు. మేము ఇరాన్ విషయంలో భారీ విజయం సాధిస్తున్నాం. వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. సొంత ప్రజల చేతిలో లేదా మా చేతిలో చనిపోతామనే భయంతో వారున్నారని ట్రంప్ పేర్కొన్నారు.

## ఇరాన్ వాసులకు ఆస్ట్రేలియాలో నో ఎంట్రీ!

**కాన్‌బెర్రా, మార్చి 26:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రధాన నిర్ణయం తీసుకుంది. ఇరాన్ నుంచి తమ దేశానికి వచ్చే సందర్శకులపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆస్ట్రేలియా ప్రకటించింది. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా హోంమంత్రిత్వ వ్యవహారాల శాఖ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఇరాన్ పాస్‌పోర్ట్ కలిగిన వారు ఆస్ట్రేలియాలోకి ప్రవేశించడానికి అనుమతి లేదని అక్కడి



ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే జారీచేసిన వీసాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ తన సైనిక కార్యకలాపాలను పెంచుతూ ప్రాంతీయ అస్థిరతకు కారణమవుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. అమెరికా, ఇతర మిత్రదేశాలతో కలిసి ఇరాన్‌పై అంతర్జాతీయ ఒత్తిడిని పెంచే వ్యూహంలో భాగంగానే ఆస్ట్రేలియా ఈ అడుగు వేసిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకున్న ఈ ఆకస్మిక నిర్ణయంతో అక్కడికి వెళ్లాలనుకుంటున్న ఇరాన్ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్ట్రేలియా చర్యపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరాన్‌కు రష్యా డ్రోన్లు, మానవతాసాయం..

**టెహ్రాన్, మార్చి 26:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో భీకర యుద్ధం చేస్తున్న ఇరాన్‌కు రష్యా అండగా నిలుస్తోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా. రష్యా ఇప్పుడు ఇరాన్‌కు సైనిక, నిఘా సహాయాన్ని భారీగా పెంచినట్లు పాశ్చాత్య దేశాల ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డ్రోన్లు, నిత్యావసరాలు రష్యా తన వద్ద ఉన్న డ్రోన్లను (ముఖ్యంగా ఇరాన్ డిజైన్లతో రష్యాలో తయారైన గెరాన్2వంటివి) దశల వారీగా ఇరాన్‌కు పంపిస్తోంది. ఈ నెలాఖరుకు ఈ రవాణా ప్రక్రియ పూర్తికానుంది. యుద్ధం కారణంగా ఇరాన్‌లో ఏర్పడిన ఆహారం, ఔషధాల కొరతను తీర్చడానికి కూడా రష్యా తన వంతుసాయం చేస్తోంది. ఇరాన్‌లోని బుషెహర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సమీపంలో మంగళవారం క్షిపణి పడటంతో రష్యా అప్రమత్తమైంది. అక్కడ పనిచేస్తున్న 163 మంది రష్యా సిబ్బందిని (రోసాటమ్ ఉద్యోగులు) సురక్షితంగా ఇరాన్‌ఆర్మేనియా సరిహద్దుకు తరలించింది. ప్రస్తుతం అక్కడకేవలం పరికరాలను పర్యవేక్షించేందుకు కొంతమంది మాత్రమే మిగిలి ఉన్నారు. ఇరాన్ నాయకత్వంతో తమ సంప్రదింపులు నిరంతరం కొనసాగుతున్నాయని, రక్షణ రంగంలోసహకారముంటుందని స్పష్టం చేసింది.

## మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా



**లాస్ ఏంజిల్స్, మార్చి 26:** సోషల్ మీడియాకు యువత బానిసలు అవుతున్నట్లు నమోదు అయిన కేసులో మెటా, యూట్యూబ్ సంస్థలకు అమెరికా కోర్టు భారీ జరిమానా వేసింది. చిన్నతనం నుంచి సోషల్ మీడియాకు బానిసైనట్లు ఓ మహిళ దాఖలు చేసిన కేసులో లాస్ ఏంజిల్స్ జ్యూరీ అసాధారణ తీర్పును వెలువరించింది. ఆ అమ్మాయికి రెండు కంపెనీలు కలిసి సుమారు 6 మిలియన్ల డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని జ్యూరీ తన ఆదేశాల్లో పేర్కొన్నది. సోషల్ మీడియా కంటెంట్ సిగరెట్ల తరహాలో యువతను బానిసలుగా మారుస్తున్నట్లు జ్యూరీ ఆరోపించింది. పిల్లలు, యువకులు సోషల్ మీడియా తప్ప మరో ప్రపంచాన్ని గ్రహించలేకపోతున్నట్లు జ్యూరీ చెప్పింది. సోషల్ మీడియా వల్ల వ్యక్తిగతంగా మనుషులు నష్టపోతున్నారని పేర్కొన్నది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ కంపెనీ యజమానులు.. పిల్లల సంరక్షణ మరిచి తమ సోషల్‌మీడియా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు జ్యూరీ వెల్లడించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లు మాతృసంస్థ మెటా పరిధిలో ఉన్నాయి, యూట్యూబ్ మాత్రం గూగుల్ ఆధీనంలో ఉన్నది. ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అన్నీ యువతను ఆకర్షించే రీతిలో తమ ప్రోగ్రామింగ్‌ను తయారు చేసుకున్నట్లు జ్యూరీ పేర్కొన్నది. అడిక్షన్ కేసులో 20 ఏళ్ల అమ్మాయి మానసిక ఆరోగ్యాన్ని సోషల్ మీడియా దెబ్బతీసినట్లు జ్యూరీ వెల్లడించింది. కాలే అనే అమ్మాయికి 6 మిలియన్ల డాలర్లు చెల్లించాలని జ్యూరీ సభ్యులు ఆదేశించారు. ఇలాంటి మీడియా అడిక్షన్ కేసులు ప్రస్తుతం అమెరికా కోర్టుల్లో కొన్ని వందల సంఖ్యల్లో ఉన్నాయి. తాజా తీర్పుతో ఆ కేసులకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని నిపుణులు అంటున్నారు. జ్యూరీ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు మెటా, గూగల్ సంస్థలు పేర్కొన్నాయి. టీనేజీ యువత మానసిక ఆరోగ్యం చాలా సంక్లిష్టంగా ఉంటుందని, ఒకే ఒక్క యాప్‌తో అవన్నీ లింకు పెట్టడం సరికాదు అని ఆ సంస్థలు వాదించాయి. గూగుల్ ప్రతినిధి మాట్లాడుతూ యూట్యూబ్ గురించి తప్పుగా అర్థం చేసుకున్నారని, యూట్యూబ్ అనేది స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అని, అదేమీ సోషల్ మీడియా సైట్ కాదు అని పేర్కొన్నారు. కాలే అమ్మాయి కేసులో మెటా సంస్థ 70 శాతం, గూగల్ సంస్థ 30 శాతం జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## గాలిలోనే 7 గంటలు విమానం చక్కర్లు

**న్యూఢిల్లీ, మార్చి 26:** లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం మార్గమధ్యలో




యూటర్న్ తీసుకున్నది. సాంకేతిక లోపం కారణంగా సౌదీ గగనతలంలో వెనక్కి మళ్లింది. ఏడు గంటలు ప్రయాణించిన ఆ విమానం తిరిగి ఢిల్లీకి చేరుకున్నది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏ350 విమానం (ఏఐ 111) లండన్‌లోని హీత్రూ విమానాశ్రయానికి వెళ్లేందుకు గురువారం ఉదయం 6.13 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు 3,300 కిలోమీటర్లు గాలిలో ప్రయాణించింది. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రభావితమైన సౌదీ అరేబియా గగనతలంపై ఉన్న ఎయిర్ ఇండియా విమానం మరో ఏడు గంటలు ప్రయాణించి లండన్ చేరుకోవాల్సి ఉన్నది. అయితే అనూహ్యంగా అది వెనక్కి మళ్లింది. విమానంలో సాంకేతిక సమస్యల కారణంగా గాలిలో యూ టర్న్ తీసుకున్నది. మరో మూడున్నర నుంచి నాలుగు గంటలపాటు వెనక్కి ప్రయాణించింది. మొత్తం ఏడు గంటల ప్రయాణం తర్వాత గురువారం మధ్యాహ్నం 1.20 గంటలకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ల్యాండ్ అయింది. మరోవైపు సౌదీ అరేబియా గగనతలంపై ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో పెద్ద శబ్దాలు వినిపించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. దీంతో యూ టర్న్ తీసుకుని వెనక్కి వచ్చినట్లు పేర్కొంది. అనుకోని పరిస్థితి కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. వీలైనంత త్వరలో ప్రయాణికులు లండన్ చేరుకునేలా అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఢిల్లీకి తిరిగి రావడానికి ఎయిర్ ఇండియా విమానం సుదీర్ఘ మార్గాన్ని ఎందుకు ఎంచుకున్నదో అన్నది తెలియలేదు.



## శీష్‌మహల్‌కోసం కోట్లాది ప్రజాధనం దుబారా
### కేజ్రీవాల్‌పై డిప్యూటి సిఎం ధ్వజం

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రెహమాన్ డకైత్‌లా ప్రజల సొమ్మును దోచుకున్నారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారిక నివాసం (శీష్ మహల్) పునరుద్ధరణ పనుల కోసం భారీగా ఖర్చు చేశారని ఆరోపించింది. తనను తాను ఓ మహారాజులా భావించుకుంటూ కేజ్రీవాల్ శీష్ మహల్‌ను విలాసవంతంగా తీర్చిదిద్దుకున్నారని మండిపడింది. ఈ మేరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి పర్వేశ్ వర్మ మాట్లాడుతూ ఆప్ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలుచేశారు. ఇటీవల వచ్చిన ధురంధర్ సినిమాలోని విలన్ రెహమాన్ డకైత్ ప్రజలను ఎలా దోచుకుంటాడో, కేజ్రీవాల్ కూడా తన విలాసవంతమైన భవనం కోసం ప్రజాధనాన్ని దోచుకున్నారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజలు ఆక్సిజన్, ఆసుపత్రి బెడ్ల కోసం ఇబ్బందులుపడుతుంటే కేజ్రీవాల్ మాత్రం కోట్ల రూపాయలతో తన ఇంటిని ఆధునికీకరించుకున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా, శీష్ మహల్ కోసం చేసిన ఖర్చుల వివరాలతో ఉన్న ఓ భారీ రసీదుల రోల్‌ను ఆయన సభలో ప్రదర్శించారు. రూ.36 లక్షల సోఫాలు, రూ.1.05 కోట్ల విలువైన టేబుళ్లు కొన్నారంటూ వివరాలు చదివి వినిపిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. కేవలం ఢిల్లీలోనేకాకుండా పంజాబ్‌లోకూడా మరో శీష్‌మహల్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. సీఎం నివాస నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారని, అంచనా వ్యయంకన్నా 342 శాతం అధికంగా ఖర్చు చేశారని కాగ్ నివేదికపై ఈ చర్చ జరగడం గమనార్హం.

## రాహుల్ కంటే ప్రియాంక బెటర్: రిజిజు

**న్యూఢిల్లీ, మార్చి 26:** లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా మెరుగైన ఎంపిక అయి ఉండేవారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీకి ఇంకా రాజకీయ పరిణతి రాలేదని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ సమ్మిట్ 2026'లో మాట్లాడుతూ రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యవహరించే తీరు, అంశాలను లేవనెత్తే విధానంలో విపక్ష నేతకు ఉండాల్సిన గంభీరత కనిపించడం లేదని రిజిజు అన్నారు. రాహుల్ గాంధీలో రాజకీయ పరిపక్వత లోపించిందని నేను భావిస్తున్నానని ఆయన అన్నారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే కాకుండా, నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడంలో విపక్ష నేత పాత్ర కీలకమని, కానీ రాహుల్ గాంధీలో అది కొరవడిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక గాంధీకి రాజకీయాలపై మంచి



అవగాహన ఉందని, ప్రజలతో కలిసిపోయే నైపుణ్యం ఆమెకు ఎక్కువగా ఉందని రిజిజు అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఆమె విపక్ష నేతగా ఉండి ఉంటే, సభలో చర్చలు మరింత అర్థవంతంగా సాగి ఉండేవని అన్నారు. అయితే, రిజిజు వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇమేజ్‌ను దెబ్బతీయడంతోపాటు, గాంధీ కుటుంబంలో విభేదాలు సృష్టించేందుకే బీజేపీ నేతలు ఉద్దేశపూర్వకంగా ప్రియాంక పేరును తెరపైకి తెస్తున్నారని విమర్శిస్తున్నాయి. విపక్ష నేత విషయంలో రిజిజు చేసిన ఈ పోలిక జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

# తిరుమల సమాచారం

## నేడు శ్రీరామ నవమి ఆస్థానం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో శ్రీరామ నవమి ఆస్థానం నేడు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం హనుమంత వాహన సేవ, రాత్రి 9-10 గంటల మధ్య బంగారు వాకిలిలో ఆస్థానం నిర్వహిస్తారు. మరుసటి రోజు సీతారాముల పట్టాభిషేక ఆస్థానం ఉంటుంది. ఇది చైత్ర శుద్ధ నవమి నాడు జరుపుకునే ప్రధాన ఉత్సవం. దీనికి ముందు సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ తిరుమలలో నిర్వహిస్తారు. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.

పట్టాభిషేక ఆస్థానం: శ్రీరామనవమి మరుసటిరోజు శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల, పుష్పాలతో, వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలు అందిస్తున్నారు. భూరీ విరాళాలిస్తున్న దాతలు పలు ట్రస్ట్‌లకు ఇస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ది చెన్నై షాపింగ్ మాల్ అధినేత మద్రి వెంకటరెడ్డి, మద్రి రిటైల్ లిమిటెడ్ సంస్థ పేరిట టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించారు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



## టిటిడి ట్రస్ట్‌లకు రూ.60 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పథకాలకు పలువురు దాతలు విరాళాలిచ్చారు. గురువారం ఉదయం పలువురు దాతలు తమవంతుగా విరాళాలను వివిధ పథకాలకు అందించారు. వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు పలువురు దాతలు రూ.60 లక్షలు విరాళంగా అందజేశారు. చెన్నైకు చెందిన రేవతి విశ్వనాథ్ రూ.40 లక్షలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన వి.శ్రీ భవేశ్ చౌదరి రూ.10,07,777 విరాళంగా అందించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పానకల నాగేంద్ర రావు రూ.10 లక్షలు విరాళం డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందజేశారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాత విరాళమిచ్చారు. గురువారం ఉదయంటిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలిసి హైదరాబాద్‌కు చెందిన లియాన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత కంది ఆశోక్ కుమార్ విరాళం అందజేశారు.



## తిరుమలలో 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 30 నుండి ఏప్రిల్ 1 తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు.

చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి "వసంతోత్సవ"మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

● బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేత ● వైకాపా జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



మార్కాపురం ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త: మార్కాపురం వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాదం సంఘటన తెలుసుకున్న వెంటనే ఆయన మార్కాపురం చేరుకుని ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కర్నూలులో, మార్కాపురంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి కోలుకోలేని కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మార్కాపురం వైద్యశాలలో సరియైన సౌకర్యాలు లేకపోవడంతో 20 మందికి పైగా క్షతగాత్రులను ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు. అదే మార్కాపురంలో మెడికల్ కళాశాల ఉంటే ఇటువంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దూరదృష్టితోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం వాటిని పట్టించుకోలేదన్నారు. మార్కాపురం వైద్యశాలలో అన్ని సౌకర్యా లుంటే క్షతగాత్రులను తరలించే పరిస్థితి ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల చొప్పున పరిహారం అందజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గాయ పడిన వారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు ప్రభుత్వం సహాయమందించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టిచర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మైనార్టీ నాయకులు షంషీర్ అలీబేగ్ పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో టిప్పర్, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత విషాదకరమని వైయస్ జగన్ అన్నారు. ఈ దారుణ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదం అత్యంత విషాదకరమైందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని విధాల సహాయం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీపంలోని మెరుగైన ఆసుపత్రులకు తరలించి, ప్రత్యేక వైద్య బృందాలతో చికిత్స అందించాలన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంలో ఎటువంటి నిరక్ష్యం ఉండకూడదని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఇకపై జరగకుండా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని వైయస్ జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని అమరావతిపై సమగ్ర విధానం రూపొందించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేయటం కోసం ఈనెల 28వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరుగుతున్న సందర్భంగా రాజధానిపై సమగ్ర విధానం రూపొందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాజధానికి చట్టబద్ధత కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైంది. కేంద్రం ఇప్పటికే 12 సంవత్సరాలు జాప్యం చేసింది. ఇప్పుడైనా తీర్మానం అవసరమే. 2014లో రాజధానిపై ప్రత్యేకంగా కేంద్రీకరించినా ఒక్క అడుగు కూడా ముందుకు కదలని కారణంగా చివరకు దాని అస్తిత్వమే ప్రమాదంలో పడిన అనుభవం నుండి రాష్ట్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలి. ఆచరణ సాధ్యం కాని మెగా ప్రాజెక్టులు, మాస్టర్ ప్లాన్లు చేపట్టి చివరికి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, ఆ భారాన్నంతా ప్రజలపై మోపటం సమ్మతం కాదు. రాష్ట్ర విభజన అనంతరం రాజధానిని నిర్మించే బాధ్యత కేంద్రంపై ఉన్నది. కానీ కేంద్రం ఆ బాధ్యత నుండి తప్పుకొని అప్పులు ఇప్పించేందుకు మాత్రమే పరిమితమవుతున్నది. అందువల్ల అసెంబ్లీలో ప్రత్యేక నిధుల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అలాగే గతంలో అసెంబ్లీ ఆమోదించిన 29 గ్రామాలనే క్యాపిటల్‌గా వేగంగా ఒకే దశలో రాజధానిని నిర్మించాలి. దాన్నే రాజధానిగా చట్టబద్ధం చేయాలి. అమరావతి చుట్టూ అభివృద్ధి అయ్యే మిగతా ప్రాజెక్టులన్నీ రాజధాని చట్ట పరిధి నుంచి విడగొట్టాలి. ఇప్పటికే భూ సమీకరణ కింద రైతుల నుండి తీసుకున్న భూములన్నిటికీ చట్ట ప్రకారం ప్లాట్లు, పెన్షన్లు, ఇతర వాగ్దానాలు అమలు చేయడంపై కేంద్రీకరించాలి. ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరై గతంలో తాము చేసిన పొరపాటును దిద్దుకొని ఈ తీర్మానాన్ని బలపరచాలని సిపిఎం కోరుతున్నదన్నారు. అమరావతి అభివృద్ధితోపాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యతగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలి. విభజన చట్టంలోని హామీలన్నీ త్వరితగతిన అమలు చేయాలి. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం భరించాలని అనే అంశాలను అమరావతికి చట్టబద్ధత కోసం చేసే తీర్మానంలో పరిగణనలోనికి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేసింది.

# ఇంటర్ సెకండియర్ కొత్త సిలబస్ లీక్ కేసు నమోదు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఇంటర్ సెకండ్ ఇయర్ కొత్త సిలబస్ లీక్ వ్యవహారంలో కేసు నమోదైంది. తెలుగు సంస్కృత అకాడమీ డిప్యూట్ డైరెక్టర్ కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో ప్రభుత్వం కొత్త సిలబస్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తెలుగు అకాడమీ, ఇంటర్ బోర్డు నుంచి సిలబస్ విడుదల చేయకముందే సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులో న్యూ సిలబస్ పిడిఎఫ్ క్లిప్పింగ్స్ ప్రత్యక్షమయ్యాయి. కొత్తగా ప్రవేశపెడుతున్న సెకండ్ ఇయర్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ లీక్ అవడంపై విజిఎస్ పబ్లిషర్స్‌కు తెలుగు అకాడమీ నోటీసులు ఇచ్చింది. కొత్త సిలబస్ బుక్స్ ప్రింటింగ్‌కు ముందే కెమిస్ట్రీ, ఫిజిక్స్ సిలబస్ పిడిఎఫ్‌లు లీకయినట్లు గుర్తించింది. దీంతో తెలుగు, సంస్కృత అకాడమీ డిప్యూటి డైరెక్టర్ కంప్లైంట్ చేయడంతో సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పాఠ్యపుస్తకాలు ముద్రించకముందే పిడిఎఫ్‌లు సామాజిక మాధ్యమాల్లో రావడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. విజిఎస్‌కు ఇచ్చిన వర్క్ఆర్డర్‌ను రద్దు చేయాలని తెలుగు, సంస్కృత అకాడమీ డైరెక్టర్ రంజిత్ బాషాను ఆదేశించింది. విజిఎస్ వద్ద నుంచే పిడిఎఫ్‌లు లీకైనట్లు తేలడంతో ఆ సంస్థపై క్రిమినల్ కేసు పెట్టాలని పేర్కొంది.



ఒంగోలుకు తరలించిన క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇస్తున్న జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం

## ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి

ఒంగోలు, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి: మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఒంగోలు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి భరోసా ఇచ్చారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాల నుంచి మెరుగైన వైద్య సేవల కోసం ఒంగోలు జిల్లా వైద్యశాలకు తరలించిన క్షతగాత్రులను జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలందిస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ దుర్ఘటన బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకునేలా చర్యలు చేపట్టిందన్నారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునేవరకు ప్రభుత్వం సహాయమందిస్తుందన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అందరూ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, జిల్లా అధికారులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ముమ్మర వాహన తనిఖీలు

విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు జరుగుతున్న తనిఖీల సందర్భంగా అన్ని రకాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి, పొల్యూషన్ మరియు ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వాహనదారులపై భారీగా చలాన్లు విధించారు.

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన కేసులు నమోదు చేశారు. గంజాయి, మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా జరగకుండా వాహనాల డిక్కీలను, అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేశారు. ప్రజల రక్షణే పోలీసుల ప్రాధాన్యత అని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం

# వేసవి సెలవుల్లోనే ప్రణాళికలు!

● తక్కువ సమయంలోనే గోవిందుని దర్శనభాగ్యం ● ఏఐ అమలులో వేగంగా అడుగులు



తిరుమల, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: "ఏడుకొండల వాడా గోవిందా... ఆపదమొక్కులవాడా గోవిందా.. నామంతో తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది సామాన్యభక్తులకు తక్కువ సమయంలో సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంగా ఇప్పటికే భక్తుల నుండి ముఖాముఖిగా సిఎం చంద్రబాబునాయుడుకు విన్నవించిన మేరకు త్వరలోనే ఈ దిశగా అడుగులేయనున్నారు . టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారథ్యంలోని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, పాలకమండలి ఏఐ(కృత్రిమ మేధ) టెక్నాలజీ అమలు చేస్తున్నారు. ఈవిధానంలో తొలుత భక్తుడి ముఖగుర్తింపు రికార్డు చేసిన తరువాత ఓ కియోస్క్ నుండి బార్‌కోడ్ రశీదు టోకెన్ వస్తుంది. అందులో భక్తుడి వివరాలు, దర్శనం సమయం ఉంటుంది. నిర్దేశిత సమయానికి భక్తులు క్యూలైన్‌లో ప్రవేశిస్తే ముఖ గుర్తింపు ఆధారంగా స్వయంచాలికమైన (ఆటోమేటిక్‌గా) గేటు తెరచుకుంటుంది. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలన చేసిన టిటిడి ఇప్పుడు సిఎం సూచనలతో మరింత త్వరగా అమలుచేయనుంది. సామాన్యభక్తులకు వీలైనంత వరకు ఐదారుగంటల్లోనే ఆ దేవదేవుని దర్శనం చేయించాలని అధికారుల ఆలోచన. సాధారణ రోజుల్లోనే తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో 40వేల మందిపైగా భక్తులు ఆన్‌లైన్‌లో దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులు ఇలా ఉన్నారు. వీరంతా నిర్దేశిత సమయానికి క్యూలైన్లోకి ప్రవేశిస్తే నాలుగుగంటల్లోపే ఆనందనిలయంలోనికి చేరుకుని ఏ దివ్యమంగళరూపాన్ని దర్శించుకుంటున్నారు. భక్తులు మహాలఘులో ఆ శ్రీవారిని సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటుండటం విశేషం. ఆలయంలోపల కూడా భక్తులను లాగడం గానీ, ముందుకు తోయడంగానీ అలాంటి రగడ లేదు. రోజువారీగా మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానమ్ పాలకమండలి చూస్తోంది. ఆలయంలోపల టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించడంలో పాలకమండలి, అధికారులు సఫలీకృతులయ్యారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు.

ఇక రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలనేది అధికారుల యాక్షన్ ప్లాన్. క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయన పనితీరు మారింది.

ప్రేమ వివాహం... భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం

# అక్రమ నిర్బంధం కిందకు రాదు

## హైకోర్టు విస్పష్ట తీర్పు



విజయవాడ, మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రేమ వివాహం చేసుకుని భర్తతో ఇష్టపూర్వకంగా జీవించడం అక్రమ నిర్బంధం కిందకు రాదని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మేజరయిన యువతికి ఎవరితో ఉండాలో స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసినా వర్తించదని తేల్చిచెప్పింది. తమ కుమార్తెను ఓ వ్యక్తి అక్రమంగా నిర్బంధించారని తల్లిదండ్రులు కోర్టులో నివేదించారు. ఆ యువతిని కోర్టు ముందు హాజరుపరిచేలా ఆదేశించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఎవరితో ఉండాలో నిర్ణయం తీసుకునే హక్కు ఆ యువతికే ఉంటుందని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. గుంటూరు జిల్లా పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన బి.ఆనందబాబు కూలి పనులు చెసుకునే వారు. ఆయనకు ఇంజనీరింగ్ రెండో ఏడాది చదువుతున్న ఓ కుమార్తె ఉంది. తమ కుమార్తెను అక్రమంగా తమ అనుమతి లేకుండా నిర్బంధించాడంటూ పల్నాడు జిల్లా యడ్లపాడు మండలానికి చెందిన ఓ యువతి తల్లిదండ్రులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచేలా పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు ఆ యువతిని కోర్టులో హాజరుపరిచారు. ఈ విషయంపై యువతిని వివరాలు అడగగా తాను మేజర్ అని తెలిపింది. తన తల్లిదండ్రులు కోర్డులో వేసిన పిటిషన్ ఆధారంగా న్యాయవాదులు పలు ప్రశ్నలు వేశారు ఆనంద్‌బాబు అనే వ్యక్తి తనను బలవంతంగా తీసుకువెళ్లిపోయారా అని ప్రశ్నించారు. దానికి ఆ యువతి లేదని సమాధానం ఇచ్చింది. ఆనందబాబుతో తాను ప్రేమలో ఉన్నందున కలిసి జీవించాలి నిర్ణయించుకున్నానని యువతి స్పష్టం చేసింది. అందుకోసం అతన్ని పెళ్లి చేసుకోడానికి ఇష్టపూర్వకంగా తానే వెళ్లానన్నారు. ఇద్దరమూ చర్చిలో పెళ్లి చేసుకున్నామన్నారు. తాను పూర్తిగా ఇష్టపడే ఆనందబాబుతో జీవిస్తున్నానని తెలిపింది. యువతి సమాధానాలు విన్న తల్లిదండ్రులు కుమార్తెతో మాట్లాడాలని భావించారు. దాంతో కోర్టు అనుమతి తీసుకుని కుమార్తెతో మాట్లాడారు. అయినా యువతి తన భర్తతో జీవించాలనే నిర్ణయం తీసుకున్నట్లు కోర్డుకు నివేదించింది. అయితే యువతి మైనర్‌గా ఉన్నప్పుడు ఆనందబాబు గర్భవతిని చేశాడని, అలా జరిగిన వెంటనే ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇరువురి నుంచి వాదనలు విన్న ధర్మాసనం తన తుది నిర్ణయాన్ని వెల్లడించింది. ఎవరితో కలిసి ఉండాలనే నిర్ణయం మేజర్ అయిన యువతికి తీసుకునే హక్కు ఉంటుందని, దానిని ఎవరూ తప్పుబట్టేందుకు లేదని కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించింది. అలానే ఇలాంటి విషయాల్లో హెబియస్ కార్పస్ పిటిషన్ పని చేయదని తేల్చి చెప్పింది. యువతి మైనర్‌గా ఉన్నప్పుడు జరిగిన విషయంపై అభ్యంతరం ఉంటే చట్టప్రకారం ఇతర మార్గాలను అనుసరించాలని సూచించింది. అలాగే యువతి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది.

## టౌన్ ప్లానింగ్ అనుమతుల దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

### -పట్టణ ప్రణాళిక డిప్యూటీ డైరెక్టర్ రంగరాజు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 26, ప్రభాతవార్త :** టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఇచ్చే అనుమతుల దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక డిప్యూటీ డైరెక్టర్ రంగరాజు ఆదేశించారు. భవన నిర్మాణ



అనుమతులు , ఎల్.ఆర్.యస్, టిడిఆర్ బాండ్ల దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడానికి నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. గురువారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులకు, లైసెన్స్డ్ ఇంజనీర్లు సర్వేయర్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.డి రంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా అనధికారిక లే అవుట్ లను రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించిందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్, ఇంటి నిర్మాణ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని, గడువు అనంతరం పెండింగ్ ఉంటె శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడానికి మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమించిందని తెలిపారు . జిఎంసి పరిధిలో సిటీ ప్లానర్, అధికారులు దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, నిరక్ష ్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక ఆర్డీ. మధు కుమార్, టి.పి.ఏ అన్నపూర్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.సి.పి లు, టి.పి.బి.ఓ కి, టి.పి.యస్ లు, పట్టణ ప్రణాళిక కార్యదర్శులు పాల్గొన్నారు.

## లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్ వారి ఉచిత మెగా మెడికెల్ క్యాంపుకు విశేష స్పందన

**గుంటూరు,మర్చి26,ప్రభాతవార్త:** లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్ గుంటూరు వారు కార్పొరేట్ సామాజిక బాద్యత క్రింద చేపడుతున్న ఉచిత





మెగా మెడికెల్ క్యాంపులలో భాగంగా దత్తత గ్రామమైన భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వెల్లటూరు శ్రీ కట్లమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణం నందు ఉచిత మెగా మెడికెల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు ను 250 మందికి పైగా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని లలిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ గారు తెలిపారు. ఈ క్యాంపులో ఉచితంగా బి.పి, షుగరు ఇసీజి పరీక్షలు చెసి జనరల్ మెడిసిన్ కన్సల్టేషన్ సేవలను అందించి సంబంధిత జబ్బులు గురించి వివరించి, సలహాలు సూచనలు తెలియచేసారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపు నందు జనరల్ డాక్టర్ రాము గారు,వెల్లటూరు గ్రామ పెద్దలు నాగభూషణం గారు వాసుదేవరావు మాష్టారు నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి గ్రంథాలయాల ప్రాముఖ్యత కీలకం

### -నూతక్కి గ్రంథాలయానికి రంగులేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు -స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్

**తాడేపల్లి,మార్చి 26,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్,సీఎస్ అండ్ ఐటి విభాగం ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు గురువారం మంగళగిరి మండల పరిధిలోని నూతక్కి గ్రామంలోని గ్రంధాలయానికి రంగులు వేసినట్లు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తెలిపారు. గ్రంధాలయ భవనానికి ఆకర్షణీయమైన రంగులు వేయటంతోపాటు లోపలి గోడలపై విద్యాపరమైన,స్ఫూర్తిదాయకమైన రంగు రంగుల చిత్రాలను చిత్రీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. వాలంటీర్లు ఎంతో శ్రమించి గోడలపై ప్రకృతి దృశ్యాలు,ప్రేరణాత్మక సూక్తులు చిత్రీకరించడం వలన గ్రంధాలయం శుభ్రంగా,అందంగా తీర్చిదిద్దడం ద్వారా విద్యార్థులు,పాఠకులకు,గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ముఖ్యఉద్దేశ్యమని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ ఎన్.ప్రవీణ్ వివరించారు. దీని ద్వారా పిల్లలు ఎక్కువగా గ్రంధాలయానికి ఆకర్షితులవుతారని,విద్యాభివృద్ధికి గ్రంధాయాల ప్రాముఖ్యత గుర్తు చేస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి




తెలిపారు. కార్యక్రమానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను సిఎస్ అండ్ ఐటి విభాగాధిపతి డాక్టర్ ఎ.వి.ప్రవీణ్ కృష్ణ తదితరులు అభినందించారు.

## తెనాలి చిత్రకారునికి రాష్ట్రస్థాయి బహుమతి



**తెనాలి మున్సిపాలిటీ మార్చి26(ప్రభాతవార్త):** ఆంధ్ర ప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం మరియు నరసరావుపేటకు చెందిన నేస్తం ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్టూన్ పోటీల ఫలితాల్లో తెనాలి పట్టణానికి చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు పనిదేపు వెంకటకృష్ణ(కృష్ణశ్రీ) రాష్ట్రస్థాయి బహుమతికి ఎంపికయ్యారు. ఉత్తమ వ్యంగ్యచిత్రకారునిగా, పదిమందిలో ఒకనిగా ఎంపికైన వెంకటకృష్ణకు రు. 4వేలు నగదు, షీల్డ్, శాలువా, ధ్రువీకరణపత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా మార్చి 28వ తేదీన నరసరావుపేటలోని ఆలూరి వేణు కళా ప్రాంగణంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు. వెంకటకృష్ణ ప్రస్తుతం పెదరావూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కార్టూన్ పోటీల్లో రాష్ట్రస్థాయి బహుమతి సాధించినందుకు వెంకటకృష్ణను తోటి ఉపాధ్యాయ సిబ్బంది స్నేహితులు అభినందించారు.

## ముగిసిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

**కొల్లిపర, మార్చి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లిపరలో ఈ నెల 25వ తేదీ ప్రారంభమైన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా



అభియాన్ కార్యక్రమం గురువారం ముగిసింది. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంద్రు మురళీధర్ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులలో జిల్లా,రాష్ట్ర స్థాయి ప్రముఖులు ప్రసంగించారు. సైద్ధాంతిక పునాది గురించి అవ్వారు శ్రీనివాసరావు,సోషల్ మీడియా ప్రభావం గురించి ఫిరోజ్‌ఖాన్,పార్టీ చరిత్ర గురించి అనంతాచార్యులు,కార్య నిర్వహణ గురించి టుబాకో బోర్డు ఛైర్మన్ సిహెచ్.యశ్వంత్,ప్రభుత్వ పథకాల గురించి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్,బూత్ మేనేజ్‌మెంట్ గురించి విజయ భాస్కరరెడ్డి,మన్ కీ బాత్ అంశంపై నాగ మల్లేశ్వరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మునగాల కృష్ణమూర్తి,జిల్లా కో కన్వీనర్ మేడూరి యశ్వంత్‌కుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు రెడ్డి శివపార్వతి,మణిదీప్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి డి.వి.అశ్విని కుమార్,కన్నెగంటి విజయకుమార్,కృష్ణా రెడ్డి,లోకేష్ రెడ్డి,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31న వాయిస్ ఆఫ్ ది నేషన్ ఆవిష్కరణ

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ ఆధారిత సంగీత ప్రతిభా అన్వేషణ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిన ఈ వేదిక, తన విజేతను బజాజ్ ఫిన్‌సర్వ్ తన డిజిటల్ ఆధారిత సంగీత ప్రతిభా వేదిక 'బజాజ్ ధూనివర్స్ గ్రాండ్ ఫినాలేను మార్చి 31న ముంబైలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకులు శంకర్–ఎహ్సాన్–లాయ్ సమక్షంలో 'వాయిస్ ఆఫ్ ది నేషన్'ను ఆవిష్కరించనున్నారు.

## పెట్రోలు,డీజిల్ కోసం బారులు తీరిన వాహనాలు

**కొల్లిపర, మార్చి 26, ప్రభాతవార్త:** యుద్ధ ప్రభావం వలన ఇంధనం కొరత ఏర్పడుతుందనే వదంతులు వ్యాపించడంతో కొల్లిపర మండలంలోని పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. గురువారం మండలంలోని వల్లభాపురం,హనుమాన్‌పాలెం,కొల్లిపర,అత్తోట,దావులూరు గ్రామాలలోని




పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు గంటల తరబడి క్యూకట్టారు. వాహనం ఫుల్ ట్యాంకును నింపుకోవడంతో పాటు అదనంగా క్యాన్లలో డీజిల్,పెట్రోల్ పోయించుకు వెళ్ళారు. కొన్ని పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఎయిర్ బీఎన్‌బీ ఆతిథ్యంలో విజయ్ దేవరకొండ రష్మిక మందన్న

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** ప్రముఖ ఆన్లైన్ ట్రావెల్ బుకింగ్ సంస్థ ఎయిర్ బీఎన్‌బీ ఆధ్వర్యంలో ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కి వారి వివాహం తర్వాత ఎంపిక చేసుకున్న విహారయాత్రలో భాగంగా ఆతిథ్యం ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. కో స్యామ్యూయ్ గెట్‌వే లోపల తన తాజా ప్రచారంలో ఎయిర్ బీఎన్‌బీ విజయ్ దేవరకొండ మరియు రష్మిక మందన్న కలిసి ప్రయాణించడానికి మరింత వ్యక్తిగత మార్గాన్ని అందజేస్తుందన్నారు.

## విధినిర్వహణలో సమయపాలన పాటించాలి

**కొల్లిపర, మార్చి 26, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని డిప్యూటీ ఎంపిడివో దానయ్య చెప్పారు. గురువారం మండలం లోని కొల్లిపర, పిడపర్తిపాలెం, మున్నంగి సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమయపాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చెప్పారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని డిప్యూటీ ఎంపిడివో దానయ్య స్పష్టం చేశారు.

## వాలిడేషన్ యాక్టు చట్టం పెన్షనర్స్ ప్రయోజనాలకు విరుద్ధం

### ఏ.పి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త : భారత రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న వాలిడేషన్ యాక్టు చట్టం పెన్షనర్స్ ప్రయోజనాలకు విరుద్ధంగా వుందని దానిని ఉపసంహరించాలని ఏపి స్టేట్ గవర్నమెంటు ఉద్యోగ సంస్థ, విజయవాడ ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తోంది. సదరు చట్టము ఆమోదింపబడి గురువారానికి ఒక సంవత్సరము అవుతున్నందున బ్లాక్ డే గా పాటించి బ్లాక్ బ్యాడ్జిన్ ధరించి విశ్రాంత వుద్యోగులు అందరూ ఒక మెమోరాండంను ఎన్.టి.ఆర్. జిల్లా కలక్టరు / జిల్లా మేజిస్ట్రేటు డి ఆర్ ఓ పి.లక్ష్మీ నరసింహ కు అందజేస్తూ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడి సదరు చట్టమును రద్దు చేయగలందులకు సమర్పించవలసినదిగా రాష్ట్ర సంఘము వారు సమర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో .యం.సూర్యారావు ప్రెసిడెంట్, కే. యస్. హనుమంతరావు, జనరల్ సెక్రెటరీ, ఏ.డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిఎంసీ ఏబీసి సెంటర్‌లో వీధి కుక్కలకు ఏబీసి,ఏఆర్వీ చేయాలి

### కమిషనర్ కే. మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 26, (ప్రభాతవార్త) :** గుంటూరు కార్పొరేషన్ ఏబీసి (యాంటీ బర్త్ కంట్రోల్ సెంటర్)లో పూర్తి సామర్ధంతో వీధి కుక్కలలకు ఏబీసి, ఏఆర్వీ చేయాలని, అలానే నిర్దేశిత మార్గదర్శకాల మేరకు పర్యవేక్షణలో ఉంచాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఏబీసి ఏజన్సీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. గురువారం పొన్నూరు రోడ్ లోని ఏబీసి సెంటర్, ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డ్, పట్టాభిపురం మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏబీసి సెంటర్ ని పరిశీలించి, ప్రస్తుతం రోజుకి ఎన్ని వీధి కుక్కలకు ఏబీసి చేస్తుంది, ఏబీసి అనంతరం వాటికి ఆహారం, సంరక్షణ వివరాలు అడిగి తెలుసుకొని, ఏజన్సీ ప్రతినిధులు, ప్రజారోగ్య అధికారులకు ఏబీసి సెంటర్ పూర్తి స్థాయి సామర్ధంతో పని చేసేలా సిబ్బందిని సిద్దం చేసుకోవాలని ఏజన్సీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. అలాగే ఏబీసి అనంతరం తగిన ఆహారం ఇస్తూ సంరక్షించాలన్నారు. సెంటర్ పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు, రెండో క్యాబిన్ సిద్దం చేయడం, ఖాళీ స్థలాన్ని సిసి ఫ్లాట్ ఫారం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, సెంటర్ చుట్టూ పక్కల స్థలాన్ని సర్వే చేసి, జిఎంసి స్థలానికి బౌండరీలు ఫిక్స్ చేయలని డిప్యూటీ సిటి ప్లానర్ ని ఆదేశించారు. కంపోస్ట్ యార్డ్ ని పరిశీలించి చెట్ల కొమ్మలను ముక్కలు చేసే ఉడ్ చిప్పర్, షెడ్డర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈఈని ఆదేశించారు. మరో విండ్రో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతంలో వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం పట్టాభిపురం మెయిన్ రోడ్ జ్యూట్ మిల్ ఎదురు జిఎంసి షాపింగ్ కాంప్లెక్స్ ని పరిశీలించి, సంబందిత రెవెన్యూ అధికారి పూర్తీ వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సదరు ప్రాంతంలోని ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని ఏసిపీని ఆదేశించారు.



పర్యటనలో ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, ఈఈలు విష్ణు, కళ్యాణరావు, డిఈఈలు వెంకటరమణ, శ్రీనివాస్, సతీష్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, ఎస్ఎస్ లు రాజేష్, సోమశేఖర్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అనిల్ కుమార్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు యూనియన్ అభివృద్ధికి విశేష సేవలందించిన చంద్రశేఖర్

### -జాతీయ నాయకులు జోసఫ్ సుధీర్ బాబు



**పెదనందిపాడు, మార్చి 26, (ప్రభాతవార్త)** విద్యార్థుల మనసు తెలుసుకొని వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన నిర్వహించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో చంద్రశేఖర్ మాస్టర్ కృషి ప్రశంసనీయమని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి 2. పోపూరి జాకబ్ అన్నారు. అన్నపర్రు జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కే చంద్రశేఖర్ ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో వారికి ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు ప్రముఖులు పాల్గొని చంద్రశేఖర సేవలను ప్రశంసించారు. ఎస్ టి యు జాతీయ నాయకులు జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ చంద్రశేఖర్ మాస్టర్ ఉద్యోగం చేరినప్పుడు నుండి 30 సంవత్సరాలు పైగా తమ యూనియన్లో ఉంటూ జిల్లా నాయకులుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటంలో ముందుండేవారిని. ఎస్ టి యు అభివృద్ధికి వారు చేసే కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హజరయ్యా అధ్యక్షత వహించారు. అనంతరం చంద్రశేఖర్ సునీత దంపతులను యూనియన్ నాయకులు పలు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే ఆంజనేయులు. పాణి రెడ్డి. దీప్తి టీచర్. శ్రీనివాసరావు. అరుణ్ కుమారి. సత్యం. రంగారావు. విశ్రాంత ఉపాధ్యాయుల సంఘ నాయకులు బి లక్ష్మణరాజు పాల్గొన్నారు.

## విఆర్యేల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్డీఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష

**సత్తెనపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి డివిజన్ అధ్యక్షులు సుబ్బారావు, కార్యదర్శి సంజీవరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక అయినా జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని వీఆర్ఏలు ఆశించారు. కానీ గత 22 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కరించలేదు. నిబంధనలకు విరుద్ధమైన డ్యూటీలు వేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్ డ్యూటీలు, అటెండర్ డ్యూటీలు వేశారన్నారు. ఇదే గాక రీ సర్వే పేరుతో మైళ్ళకొద్దీ ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేయాల్సి వస్తుందని తెలిపారు. అదనపు పని భారం పెంచినందుకు అవసరమైన టిఏ,డిఏల గురించి



పట్టించుకోలేదన్నారు. అదనపు పని భారానికి ఆర్థిక సమస్యలు కూడా తోడవడంతో వీఆర్ఏల కుటుంబాలు వస్తులతో గడపాల్సిన స్థితికి నెట్టబడ్డాయని వాపోయారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు గత 8 సంవత్సరాల నుండి జీతాలు పెరగలేదని, పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు మూడేళ్లుగా ఆ రాష్ట్ర ప్రభుత్వం పే స్కేలు ఇచ్చి ఆదుకుంటుందన్నారు. మన రాష్ట్రంలో కూడా పే స్కేలు జీతాలు ఇవ్వాలని మంత్రులు అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వ మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుందని, దళిత, గిరిజన మైనార్టీ,బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అక్రమ డ్యూటీలను రద్దు చేసి, వాచ్మెన్లు, అటెండర్లు ఎక్కడైతే అవసరమో అక్కడ సీనియారిటీ ఉన్న విఆర్ఏలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరుతున్నామని, గ్రామ రెవెన్యూ సహాయకుల పట్ల సానుభూతితో వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సత్తెనపల్లి మండల అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి మునాఫ్, క్రోసూరు మండల అధ్యక్షులు దేవిడ్, పెదకూరపాడు మండలం నాయకులు కొండలు, అశోక్ ,రామకృష్ణ, రొంపిచర్ల మండల నాయకులు బి. నాగేశ్వరరావు, నరసరావుపేట మండల అధ్యక్షులు రోశయ్య, చిలకలూరిపేట మండల నాయకులు నాగేశ్వరరావు ,వివిధ మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## విజ్ఞాన కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు

**గరికపాడు (రాజుపాలెం), మార్చి 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మరియు గుంటూరు జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సంయుక్త ఆధ్వర్యంలో రాజుపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల కోసం గరికపాడులోని కృషి విజ్ఞాన కేంద్రంలో క్షేత్రస్థాయి పరిశీలన యాత్రతో పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ సంస్థ ఆర్థిక సహకారం అందించింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎం. రవి కిషోర్ గారు రైతులకు స్వాగతం పలికి, కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, బాధ్యతలు మరియు రైతుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సాంకేతిక సేవల గురించి వివరించారు. అనంతరం సస్యరక్షణ విభాగ నిపుణులు డాక్టర్ ఎన్. రాజశేఖర్ ప్రస్తుత సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వివరించారు. ముఖ్యంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు, పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యం, అలాగే అధిక దిగుబడుల కోసం పత్తి సాగులో దగ్గరగా మొక్కలు నాటే విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ ఐ. వెంకటరెడ్డి కేంద్రంలోని వివిధ ప్రదర్శన క్షేత్రాలను రైతులకు చూపించి, వాటి ప్రాధాన్యతను వివరించారు. అదేవిధంగా మిరప పంటను ప్రభావితం చేసే తామర పురుగు నివారణ చర్యలను ప్రత్యక్షంగా వివరించారు. ముక్త్యాలలో నిర్వహిస్తున్న పెద్ద తెల్ల యార్క్‌షైర్ జాతి పందుల పెంపకం గురించి పశువైద్య నిపుణురాలు డాక్టర్ లక్ష్మీ ప్రసన్న వివరించారు. పంది మాంసానికి హోటల్ రంగంలో అధిక డిమాండ్ ఉందని, ఒక్క పంది పిల్ల బరువు సాధారణంగా 8–10 కిలోల వరకు ఉంటుందని, ఫారంలో 2 మగ పందులతో క్రాసింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల వ్యవసాయ అధికారి పి. వెంకట నరసయ్య గారు, వ్యవసాయ సహాయకులు ఉమా మహేశ్వర రెడ్డి, హేమంత్ పాల్గొన్నారు. రాజుపాలెం మండలము నుండి విచ్చేసిన రైతులు ఈ శిక్షణలో పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

## డ్రగ్స్ మాఫియా చేస్తున్న ఆర్‌ఎంపీ డాక్టర్ల పై వేటు

**కారంపూడి, మార్చి 26 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా కారంపూడి కేంద్రంలో గతంలో ఆర్ఎంపీ డాక్టర్ మెడికల్ షాప్ నిర్వహిస్తూ డ్రగ్స్ మాఫియా చేస్తున్నట్లు తెలంగాణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవలి కాలంలో పల్నాడు జిల్లా నుంచి తెలంగాణ, వివిధ రాష్ట్రాలకు డ్రగ్స్‌ను తరలిస్తున్న ముఠాను కోర్టు కఠినంగా శిక్షించింది. పది సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2023లో హైదరాబాదులో బయల్దేరిన హనుమకొండ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితుడు వీరుని అదుపులోకి తీసుకున్నారు. ఇంకా కొంతమంది ఆర్ఎంపీలపై అనుమానాలు ఉన్నతాధికారులు వ్యక్తం చేస్తున్నారు. వీళ్లే చేస్తున్నారా లేదా వీరి వెనుక ఎవరైనా ఉన్నారా అనే విషయాలు కోర్టు నిర్ధారించి ముగ్గురిపై నిఘా ఉంచారు. గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్, పేరేచర్లకు చెందిన మరొక ఆర్ఎంపీ, కారంపూడి మండలానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ముగ్గురూ కలిసి విక్రయిస్తుండగా, పట్టుకుని కోర్టుకు హాజరుపరిచారు. ఈ నెల 23న కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తూ వీరికి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించారు.

## రేపూడి తండాలో తాగునీటి సమస్య పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**ఎ కొండూరు, మార్చి 26, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం రేపూడి తండా గ్రామంలో ప్రజలు గిరిజనుల నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రతిపదికన చర్యలు తీసుకున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ సిహెచ్ సాయిలక్ష్మి గురువారం తెలిపారు. గురువారం ఎఈ సాయిలక్ష్మి ఆ తండా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పైప్‌లైన్ ద్వారా కుళాయిలకు తాగునీరు సరఫరా జరగడం లేదని మండల జనరల్ బాడీ మీటింగ్‌లో ప్రజా ప్రతినిధులు ప్రస్థావించిన సమస్యపై ఎంపిపి కాలసాని నాగలక్ష్మి ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడివో సుందర్‌లాల్



వెంటనే స్పందించి సంబంధిత ఎఈ దృష్టికి తీసుకొనివెళ్లగా ఎఈ సాయిలక్ష్మి గ్రామాల్లో సందర్శించి గ్రామ పంచాయతీ సెక్రటరీ కోటిరెడ్డితో కలిసి గ్రామంలో మూడు ప్రాంతాలను గుర్తించి తాగునీరు సక్రమంగా సరఫరా జరిగే విధంగా పైప్‌లైన్‌కు అవసరమైన వాల్వ్‌ను తక్షణమే ఏర్పాటు చేసి సాంకేతిక సమస్యను గుర్తించి నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నట్లు ఎఈ సాయిలక్ష్మి తెలిపారు. సెక్రటరీలు ఈ వేసవి ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎఈ సాయిలక్ష్మి ఆదేశించారు. గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడు బి.గోపిరాజు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పిజన్ ఎలక్ట్రిక్ మురుకుల మేకరు విడుదల

**విజయవాడ, మార్చి 26, ప్రభాతవార్త :** పిజన్ ఎలక్ట్రిక్ మురుకుల మేకర్ను మార్కెట్లో విడుదల చేసినట్లు కిచెన్ ఉపకరణాల తయారీ సంస్థ స్టోవ్‌క్రాఫ్ట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర గాంధీ ప్రకటించారు. ఈ బహుముఖ విద్యుత్ పరికరం మురుకులు, శవిగె, చక్లీ, సేమియా మరియు నూడుల్స్, స్పగెట్టి పాస్తా వంటి భారతీయ ప్రసిద్ధ స్నాక్ వంటకాలను సులభంగా తయారు చేయడానికి సహాయ పడుతుందన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గితే చర్యలు

**కొల్లిపర, మార్చి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే పథకం ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారిణి ఝాన్సీలత హెచ్చరించారు. గురువారం మండలంలోని కొల్లిపర,మున్నంగి,తూములూరు ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని చెప్పారు. విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించాలని ప్రధానోపాధ్యాయులకు ఆమె సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.



27-03pg10fBV 12 VJA_27-03pg10fBV.qxd 26/Mar/26 11:54 PM Page 1



# ఐపీఎల్ ట్రోఫీ ఎత్తేదెవరు?

## అపుడు కలిసికట్టుగా ఇపుడు విడివిడిగా

ఆట

**కాసులు క్రికెట్ ఐపీఎల్ జాతరకు మరో 36 గంటల్లో తెరలేవనుంది. పది జట్లు పోటీపడుతున్న ఐపీఎల్ 2026 క్రికెట్ అభిమానులకు పండగే.ఆటగాళ్లు క్రికెట్ ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించడానికి సిద్ధమయ్యారు. ఈ వేసవంతా సిక్స్‌లు, ఫోర్ల వర్షంలో తడిసి ముద్దవనున్నారు.ఈ ఐపీఎల్‌ను వేదికగా చేసుకుని ఎవరికి వారు టీమిండియాలోకి దూసుకురావాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన వీరులు ఇక్క చెప్పక్కర్లేదు. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో మెరుపులతో క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించిన టీమిండియా వీరులు... ఈ ఐపీఎల్‌లో మరోమారు కనువిందు చేసేందుకు రెడీ అయ్యారు. అయితే ఒక్క జట్టుగా ఉన్న ఆటగాళ్లు... ఈ ఐపీఎల్‌లో తలా ఓ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఏ జట్టుకు ఎడ్జ్ ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది.**

(వార్త క్రీడా విభాగం)

టీమిండియాను ప్రపంచ విజేతగా నిలిపిన 15 మంది ఆటగాళ్లు ఐపీఎల్‌లోనూ అదే జోరు కొనసాగించడానికి రెడీయ్యారు. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి భారత్‌ను మరోసారి విశ్వవిజేతగా నిలిపారు. ఆ విజయోత్సాహం ఇంకా తగ్గకముందే, సరిగ్గా మూడు వారాల వ్యవధిలోనే ఐపీఎల్ సందడి మొదలుకాబోతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య పోరుతో ఐపీఎల్ 2026కు తెరలేవనుంది.

### ముంబై జట్టులో నలుగురు

భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన మన ప్రపంచ విజేతలు ఈసారి ఐపీఎల్‌లో ఏ జట్టు తరపున ఆడుతున్నారన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. భారత ఆటగాళ్లలో దాదాపు అందరూ తమ పాత జట్లకే పరిమితమయ్యారు. ముంబై ఇండియన్స్ తరపున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా తమ సత్తా చాటనున్నారు. టీమిండియాకు కెప్టెన్‌గా గ్రాండ్ విక్టరీ అందించిన సూర్యకుమార్ యాదవ్ ఈసారి ప్లేయర్‌గా, అందునా హార్దిక్ పాండ్యా కెప్టెనీలో బరిలోకి దిగుతున్నాడు. ఈ విధంగా తుది జట్టులోని 11 మందిలో నలుగురు ముంబై ఇండియన్స్‌లోనే ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో మెరుపులు మెరిపించిన తిలక్ వర్మ, సూపర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, యార్కర్ల కింగ్ జస్ప్రీత్ బుమ్రా ముంబై ఇండియన్స్ జట్టులో కీలక ఆటగాళ్లు. టీమిండియా తరహాలో ముంబై ఇండియన్స్‌కు ఆరో ఐపీఎల్ ట్రోఫీ అందించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

### సీఎస్‌కేలో సంజూ ప్లస్

మరో హాట్ ఫేవరేట్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో సంజూ శాంసన్‌తో పాటు శివం దూబే ఉన్నారు. నాకౌట్ మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా దుమ్ము రేపిన సంజూ శామ్సన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అతని నుంచి మెరుపు ఆరంభాలను సీఎస్‌కే అభిమానులు ఆశిస్తున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్‌ను కట్టడి చేయడానికి అన్ని జట్లు ఇప్పటికే ప్లాన్స్‌లో తలమునకలయ్యాయి. ఇక మ్యాచ్ ఫినిషర్ శివందూబె అదే జోరు ఐపీఎల్‌లో కొనసాగిస్తే చెన్నైకు తిరుగుండదు. డెత్ ఓవర్లలో ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలే.

### అభిషేక్, ఇషాన్ రైజింగ్

ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే టీమిండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ ఆజట్టుకు ప్రధాన బలంగా మారనున్నారు. ఫైనల్ మ్యాచ్‌తో అభిషేక్ శర్మ టచ్‌లోకి రావడం సన్ రైజర్స్‌కు బూస్టింగ్. తొలి బంతి నుంచే బ్యాట్ ఝుళిపించ గలిగే అభిషేక్ క్రీజ్‌లో ఉన్నంతసేపు పరుగుల తుఫానే. ఇక ఇషాన్ కూడా సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఇద్దరితో సన్ రైజర్స్ టాప్ ఆర్డర్ మిగతా జట్లకంటే చాలా పటిష్టంగా ఉంది. సన్ రైజర్స్ టాప్ లేపితేనే మిగతా జట్లకు అవకాశం అనేలాగా ఉంది.

### కేకేఆర్, గుజరాత్‌లో ఇద్దరు

కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగుతున్నారు. కేకేఆర్‌కు వైస్ కెప్టెన్‌గానూ ఉన్న రింకూ సింగ్ స్లాగ్ ఓవర్లలో వేగంగా పరుగులు సాధించగల దిట్ట. టాప్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయగలుగుతారు. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టులో వాషింగ్టన్ సుందర్, మొహమ్మద్ సిరాజ్ ఉన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తమ స్పిన్ మ్యాజిక్ చూపించనుండగా, పంజాబ్ కింగ్స్ జట్టులో అర్షదీప్ సింగ్ ఏకైక వరల్డ్ కప్ విజేతగా నిలిచారు.

### టీమ్ మారిన ఒకే ఒక్కడు

టీమిండియాలోని 15 మంది ఆటగాళ్లలో 14 మంది పాత జట్లలోనే కొనసాగుతుండగా... సంజూ సంజూ శాంసన్ మాత్రమే జట్టును మార్చాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన సంజూ ఈసారి చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడం ఈ సీజన్ లోనే పెద్ద సెన్సేషన్. ఆయన స్థానంలో రవీంద్ర జడేజా, సామ్ కరన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి వచ్చారు.

### కెప్టెన్లుగా ముగ్గురు

ఇక టీమిండియాను విజేతగా నిలిపిన జట్టులోని ముగ్గురు వివిధ ఐపీఎల్ జట్లను ముందుండి నడపనున్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, ఇషాన్ కిషన్ ఈసారి ఐపీఎల్‌లో కెప్టెన్లుగా కనిపించనున్నారు. హార్దిక్ పాండ్యా ముంబైఇండియన్స్‌ను నడిపిస్తుండగా, అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇక ఇషాన్ కిషన్ విషయానికొస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా తొలి కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడంతో, తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ముగ్గురు ప్రపంచ విజేతలు సారథులుగా వ్యవహరించడం ఈ సీజన్ కు మరింత వన్నె తెచ్చింది.

ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్‌లోనే ఇద్దరు వరల్డ్ కప్ హీరోలు తలపడబోతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మైదానంలోకి దిగనున్నారు. మరో వైపు ఆర్సీబీ తరపున విరాట్ కోహ్లీ కూడా మైదానంలో ఉండటంతో తొలి రోజే ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఖాయం. ప్రపంచ ఛాంపియన్ల మధ్య జరిగే ఈ లీగ్ పోరుపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## పూర్తి షెడ్యూల్ ఆగయా

ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఇంతకుముందు తొలి దశలో కేవలం 20 మ్యాచులకు మాత్రమే వేదికలు, తేదీలను ఖరారు చేయగా... ఇప్పుడు రెండో దశలో 50 మ్యాచులకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో మొత్తం 70 లీగ్ మ్యాచులకూ షెడ్యూల్ ప్రకటించినట్లైంది. అయితే, ప్లే ఆఫ్స్ వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. మార్చి 28 నుంచి మే 24 వరకూ జరగనున్న లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల వివరాలను ప్రకటించింది. బెంగళూరు వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌తో 19వ ఎడిషన్ ప్రారంభం కానుంది. లీగ్ స్టేజ్ కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌తో ముగియనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్ షెడ్యూల్‌ను రెండు దశల్లో విడుదల చేశారు. కాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో విడత ప్రకటించిన షెడ్యూల్‌లో 10 మ్యాచ్‌లు ఆడనుంది. తొలి విడత నాలుగు మ్యాచ్‌లతో కలుపుకొని సన్‌రైజర్స్ ఈ సీజన్ లీగ్ దశ మొత్తంలో 14 మ్యాచ్‌లు ఆడుతుంది.

క్యాచుల విషయంపై ఇప్పటికే పది జట్ల సారథులకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. క్లాజ్ 33.3 ప్రకారం బంతిపై ఫీల్డర్‌కు పూర్తి నియంత్రణ వచ్చినట్లు అంపైర్లు భావిస్తేనే ఔట్ ఇవ్వడం జరుగుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకోసం గత టీ20 ప్రపంచ కప్‌లో కాస్త చర్చకు దారితీసిన క్యాచుల వీడియోలను ప్రదర్శించింది.



## టీమిండియా హోం షెడ్యూల్ ఖరారు

**ముంబై:** 202627 సీజన్‌కు సంబంధించి టీమిండియా హోం షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఈ సీజన్‌లో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఆస్ట్రేలియా జట్లు భారత్‌లో పర్యటించనున్నాయి. 17వేదికల్లో మొత్తం 9 వన్డేలు, 8టీ20లు, 5టెస్టులు జరుగుతాయి. ఈ సీజన్ సెప్టెంబర్ 27న వెస్టిండీస్ పర్యటనతో మొదలవుతుంది. మూడు వన్డేలు త్రివేండ్రం, గౌహతి, న్యూ చండీగఢ్‌లో...5 టీ20లు లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో జరుగుతాయి. డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటలో మూడు వన్డేలు ఢిల్లీ, బెంగళూరు, అహ్మదాబాద్‌లో జరుగనుండగా.. మూడు టీ20లు రాజ్‌కోట్, కటక్, పూణేలో షెడ్యూల్ అయ్యాయి. వచ్చే ఏడాది (2027) జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు ఉంటాయి. ఇవి కోల్‌కతా, హైదరాబాద్, ముంబైలో జరగుతాయి. ఈ హోం సీజన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన భాగం ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ. ఐదు టెస్టుల ఈ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ 21వ తేదీ నుంచి నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. తరువాతి మ్యాచ్‌లు చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లో జరుగుతాయి.

నెలరోజులకు పైగా టీ20 నప్రపంచకప్ క్రికెట్ అభిమానులను అలరించగా, ఇపుడు రెండు నెలలకు పైగా ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ నెలకొంది. ఆతర్వాత హోం సీజన్‌తో టీమిండియా బిజీగా ఉండనుంది.

## భారత్ షూటింగ్‌జట్టులో కైనన్ చెనాయ్

**టాంజియర్ :** మొరాకోలోని టాంజియర్‌లో ప్రారంభమైన షాట్‌గన్ ప్రపంచకప్‌లలో నేడు. స్కీట్ ఈవెంట్‌లో పోటీలు ఆరంభమవుతాయి. భారత్ నుంచి 12 మంది షూటర్లు బరిలోకి దిగుతున్నారు. ఈ టోర్నీతో అంతర్జాతీయ షూటింగ్ సీజన్ ప్రారంభమైనట్లయింది. హైదరాబాద్ షూటర్, రియో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన కైనన్ చెనాయ్, అతని భార్య రాజేశ్వరి కుమారి వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కలిసి బరిలోకి దిగుతున్నారు. ఈ షూటింగ్ జోడీకి ఇటీవలే వివాహమైంది. 35 ఏళ్ల కైనన్ 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచాడు. 34 ఏళ్ల రాజేశ్వరి 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో టీమ్ ట్రాప్ ఈవెంట్‌లో రజత పతకం సాధించింది.

**భారత షూటింగ్ జట్టు:** పృథ్వీరాజ్ తొండైమన్, కైనన్ చెనాయ్, భౌనీశ్ మెందిరత్తా, కీర్తి గుప్తా, రాజేశ్వరి, అహ్లోవత్ (ట్రాప్). మాన్ సింగ్, జ్యోతిరాదిత్య సింగ్, పరంపాల్ సింగ్, యశస్వి రాథోడ్, దర్శన రాథోడ్, మహేశ్వరి(స్కీట్). కైనన్ చెనాయ్-రాజేశ్వరి కుమారి, పృథ్వీరాజ్ తొండైమన్-కీర్తి గుప్తా (మిక్స్‌డ్ టీమ్).

## బాస్మతి ఎగుమతులకు వార్ ఎఫెక్ట్



**న్యూఢిల్లీ, మార్చి 26:** పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భారత్ బాస్మతీ రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏటా దేశానికి భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ఈ పరిశ్రమ, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాకు వెళ్లే సముద్ర మార్గాలు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఎగుమతులు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో సుమారు 10 లక్షల టన్నుల బాస్మతీ బియ్యం భారత ఓడరేవుల్లోనే పేరుకుపోయింది. దీనికి తోడు, షిప్పింగ్ కంపెనీలు వార్‌రిస్క్ సర్ ఛార్జ్ పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు రెట్టింపయ్యాయి. ఇది ఎగుమతిదారులపై పెను భారంగా మారింది. మరోవైపు, ఇప్పటికే ఎగుమతి చేసిన సరుకులకు సంబంధించి చెల్లింపులు కూడా ఆగిపోయాయి.ఇరాన్ వంటి దేశాల నుంచి రూ.2 కోట్ల నుంచి రూ.25వేల కోట్ల వరకు బకాయిలు నిలిచిపోయినట్లు అంచనా. అక్కడి బ్యాంకింగ్ వ్యవస్థలు సరిగ్గా పనిచేయకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో బాస్మతీ ధర క్వింటాల్‌కు రూ.800 వరకు పడిపోయింది.ఇది పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. భారత్ నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీలో 70-75 శాతం సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ వంటి దేశాలకే వెళ్తుంది.ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగితే, భారత మార్కెట్‌ను పాకిస్థాన్ వంటి పోటీ దేశాలు కైవసం చేసుకునే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆప్టిమమ్ హెల్త్‌కేర్‌పై ఇన్ఫోసిస్ ఫోకస్




**ముంబయి, మార్చి 26:** హెల్ట్‌కేర్ ఐటి, డిజిటల్ వ్యవస్థల్లో కీలకంగా ఉన్న ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి సంస్థను కొనుగోలుకు ఇన్ఫోసిస్ ఒపనపందం చేసుకుంది. మొత్తం 465 మిలియన్ డాలర్లుగా ఈ కొనుగోలు విలువ ఉంది.అంటే భారత కరెన్సీలో రూ.4376కోట్లకు ఈకంపెనీని ఇన్ఫోసిస్ కొనుగోలుచేయనున్నది.వచ్చే సంవత్సరం తొలిత్రైమాసికంలోనే ఈ డీల్‌ను ముగించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వపరంగా అనుమతులకోసం దరఖాస్తులుచేసింది. ఆసుపత్రులు, హెల్త్‌కేర్ వ్యవస్థల్లో ఐటి డిజిటల్‌విభాగాలపై ఇన్ఫోసిస్ ఫోకస్ పెంచిందనడానికి ఈ డీల్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటి ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, సలహాలు,అమలు విభాగాల్లో కీలకంగా టెక్నాలజీని వినియోగిస్తుంది. ఇన్ఫోసిస్‌పరంగాప్రస్తుతం క్లౌడ్, ఎఐ, మౌలికవనరుల సాయంతో క్షేత్రస్థాయిలో హెల్త్‌కేర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని చూస్తోంది. ఇందుకోసం ఇపుడు ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటిని తమ పరంచేసుకుంటే ఆసుపత్రులు, హెల్త్‌కేర్ ఐటి వ్యవస్థల్లో మరింతగా పటిష్టం కావచ్చని ఇన్ఫోసిస్ అంచనా. ప్రత్యేకించి అమెరికా వంటి గ్లోబల్ మార్కెట్లపై ఫోకస్ పెంచే వీలుంటుంది. ఐటి సేవలరంగాల్లో ఇపుడు హేల్త్‌కేర్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యత లభిస్తోంది. వృద్ధజనాభా పెరుగుతుండటం, ప్రభుత్వపరంగా వస్తున్న మార్పులతో డిజిటల్ హెల్త్‌రికార్డుల సృష్టివైపు కార్పొరేట్ ఆసుపత్రుల విభాగాలు దృష్టిసారించాయి.

## భారత్ ఆర్థికవృద్ధి 7.6%

### ఒఇసిడి అంచనా

**ముంబయి, మార్చి 26:** ఆర్థికసహకారం అభివృద్ధిసంస్థ (ఒఇసిడి) భారత్ జిడిపి వృద్ధిరేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.6శాతంగా అంచనా వేసింది. 2026-27 సంవత్సరంలో 6.1శాతంగా ఉంటుందని తెలిపింది. సంస్థ తన తాత్కాలిక ఆర్థిక ముఖచిత్ర నివేదికలో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, మానవాళి, ఆర్థిక వ్యయాలు ఈ దేశాలపై విపరీతభారం చూపించాయని అంచనావేసింది. అంతేకాకుండా ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులను కూడా మార్చివేసిందన్నారు. హార్ముజ్ జలసంధి నిలిపివేయడంతో షిప్‌మెంట్స్ అన్నీ ఆగిపోవడంతో చమురు ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నది.

చమురుధరలు చుక్కలనంటే విధంగా పెరిగిపోయాయి. దీనివల్ల ఇంధనం, ఇతర కీలక ఉత్పత్తులు వస్తువులు అంటే ఎరువులు, రసాయనాలపై భారీ విఘాతం కలిగింది. ఇక అమెరికా సుంకాలు తగ్గింపుతో భారత్ వృద్ధికి కొంత మద్దతు లభించింది. అయితే గ్యాస్ క్రమబద్ధీకరణ లేక తకక్కువ సరఫరా కారణంగా కొంత ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతిని ఆర్థిక మద్దతు కొంత మందగించిందని ఒఇసిడి అంచనా వేసింది. 2025-26లో 7.6శాతంనుంచి 2026-27లో 6.1శాతం, 2027-28లో 6.4శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఆహార, ఇంధన ధరల వల్లనే కొన్ని షాకులు వచ్చాయని అంచనావేసిన ఒయిసిడి అంతర్జాతీయ ముడిచమురు ధరలు కీలక ప్రభావం చూపించాయని వెల్లడించింది. దీనితో ద్రవ్యోల్బణం రెండుశాతం పెరిగి 5.1శాతం, 2026-27లో 4.1 శాతం, 2027-28లో కూడా 4.1శాతంగా ఉంటుందని ఒఇసిడి అంచనావేసింది. ద్రవ్యోల్బణ నియంత్రణకు సెంట్రల్ బ్యాంకు ఎంపిసి విధాన సమీక్ష మార్పులుంటాయని వెల్లడించింది. ఇక ప్రపంచ జిడిపి వృద్ధి 2.9శాతంగా ఉంటుందని 2027 నాటికి 3శాతానికి చేరుకోవచ్చని అంచనావేసింది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14